PDF Compressor Pro


**జూన్ 2015**

**సంపుటి 8**

**సంచిక 2**





**ఎడిటర్ & పబ్లిషర్**

**సందిరెడ్డి కొండలరావు**

**కాకానిపాలెం, అద్దంకి.**



Edited & Published and owned by

**S. Kondala Rao**

**Akhil Publications**

Kakanipalem, ADDANKI

Ph : 08593-223862

Cell : 98485 59566

e-mail : gundlakamma@yahoo.com

gundlakammas@gmail.com

and Printed at

**Saswitha Graphics**

Addanki

Layout & Design

**Real image**

Ongole

Mobile : 86886 42444


# గుండ్లకమ్మ

సామాజిక రాజకీయ మాస పత్రిక

## విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | రైతుల పెన్నిధి మన ప్రత్తిపాటి | 2 |
| 2. | చివరి రైతు వరకు ఋణమాఫీ ఫలం | 5 |
| 3. | క్షేత్రం నుంచే ప్రణాళిక | 6 |
| 4. | పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఉభయసీమల వరప్రధాయిని | 7 |
| 5. | సవాళ్ళను అధికమిస్తూ కదం త్రొక్కుతున్న కార్యదక్షులు | 9 |
| 6. | ప్రత్యేక హోదా, నిధులతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి | 12 |
| 7. | కమ్మవిద్యార్థిణుల కల్పవల్లి కమ్మ జనసేవాసమితి | 14 |
| 8. | బకింగ్‌హామ్ కెనాల్‌కు పూర్వవైభవం | 20 |
| 9. | అజరామరం అమరావతి | 27 |
| 10. | గోదావరి పుష్కరాలు | 32 |
| 11. | చట్టానికి సవాలు విసిరిన జయలలిత | 37 |
| 12. | ఏరువాకను మరువకురో రన్నోచిన్నన్న | 39 |
| 13. | గృహవాస్తు ముఖ్య విషయాలు | 41 |
| 14. | హాస్యనట చక్రవర్తికి నీరాజనం | 44 |




గుండ్లకమ్మ పాఠకులకు,
ప్రకటన కర్తలకు,
ఏజంట్లకు
ఏరువాక పర్వదిన
శుభాకాంక్షలు....

ఎడిటర్ & పబ్లిషర్


Owner, Published and edited by S. Kondala Rao published from Kakanipalem, Addanki - 523 201
and Printed at Saswitha Graphics, Opp. Rama Takies Street, Addanki. Editor S. Kondala Rao

PDF Compressor Pro

# రైతుల పెన్నిధి మన ప్రత్తిపాటి

....ఊదర

**రైతు బిడ్డ, నిగర్వి, నిరాడంబరుడు, శ్రమవాది, ప్రేమతత్పరుడు, చక్కటి సామాజిక స్పృహకల్గిన నాయకుడు మాన్యశ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు, వ్యవసాయ శాఖామాత్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి సమావేశం రైతులు-శాస్త్రవేత్తలు చర్చా గోష్ఠితో 27.06.2014 న ప్రకాశం జిల్లా, ఒంగోలులోని ఆచార్య యన్.జి. రంగా భవన్‌లో మొదలెట్టిన ఆయన ఏడాది ప్రయాణం సాగిన తీరు, ఆయన సంకల్పాలు చిత్తశుద్ధితో చేపట్టిన కార్యనిర్వహణ రైతుల ఆధరాభిమానాలను, ప్రభుత్వ అధికారుల మన్నలను, ప్రజాభిమానాలను చూరగొన్న కొన్ని మచ్చు తునకలను ఆయన పుట్టిన రోజు సందర్భముగా మీ అందరితో పంచుకోవాలన్పించింది. శభాష్ అని మెచ్చుకొని, రైతు శ్రేయస్సు కొరకు అకుంటిత దీక్షతో మరింతగా ముందుకు రైతుభాంధవుడైనటువంటి మన ప్రత్తిపాటి సాగిపోవాలని ఆశిస్తూ శుభాకాంక్షలతో....**



రైతు సంక్షేమం కోసం రేయనక, పగలనక, వాననక, ఎండనక, సెలవనక మరియు పండగలు కూడా పట్టించుకోకుండా అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగుతున్నారు మన వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు. పొలం పిలుస్తుంది, చంద్రన్న రైతు క్షేత్రం, నీరు-చెట్టు అనే కార్యక్రమంలలో కూడా విరివిగా పాల్గొంటూ రైతులకు ఆత్మస్థైర్యాన్ని కల్పిస్తూ మీ వాడిగా మీ చెంతనే నేనున్నానని భావన కల్గిస్తూ, వ్యవసాయ మరియు వ్యవసాయ అనుభంద శాఖాధికారులను మరియు శాస్రవేత్తలను కూడా పరుగులు పెట్టిస్తూ రైతు సేవే ధ్యేయంగా, మన ప్రాధమిక రంగమైన వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే ధృడ సంకల్పంతో, కృత నిశ్చయంతో త్వరితగతిన రైతులకు ఊరట కల్పించాలనే తపనలో నిరంతరం శ్రమిస్తూ, ఎన్నోప్రకృతి వైపరిత్యాలు కన్నెర్ర చేస్తున్నప్పటికి మొక్కవోని ధైర్యంతో రైతులకు నేనున్నానని భరోసా కల్పిస్తూ, కొండంత ధైర్యాన్ని అందిస్తూ రైతుల స్థితిగతులు పూర్తిగా తెలిసిన నాయకుడు మన ప్రత్తిపాటి అన్పించుకున్నారు.

హుద్..హుద్ తుఫాన్‌కు అతలాకుతలమైన రైతులకు మీ వాడిగా నేనున్నానని 15 రోజులపాటు క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు అధికారులతో సేవలందిస్తూ ఉత్తర కోస్తా జిల్లాలలో రైతులకు మనోధైర్యాన్ని కల్పించడమే కాకుండా త్వరితగతిన ఆర్థికంగా చక్కదిద్ధి ఆదుకున్న మానవతవాది మన ప్రత్తిపాటి.

కనీస మద్దతు ధర కంటే మార్కెట్ ధర తక్కువగా ఉండి 3 సంవత్సరాల పాటు గిడ్డంగులలో నిల్వచేసిన శనగలను ఏమిచేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వం తరుపునే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి, రైతులకు పెట్టుబడుల ఇబ్బంది లేకుండా సీజన్ ప్రారంభంలోనే మద్దతు దరపై శనగలను కొనుగోలు చేయించిన ఘనత, భాద్యతాపరుడై నిరంతరం రైతుల పెన్నిదిగా నిలిచే మన ప్రత్తిపాటిదేనని రైతులు వెలిబుచ్చటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

మొక్కజొన్న మరియు జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పరచి మద్దతు ధరపై కొనిపించడంలో తీసుకున్న చొరవకు రైతుల మన్నలను పొందడం జరిగింది. అలాగే, సకాలంలో యూరియాను రైతులకు అందేవిధంగా చర్యలు తీసుకోవడంపై ప్రశంసల జల్లు కురిపించింది రాష్ట్ర రైతాంగం.

PDF Compressor Pro

రైతుల అవసరాన్ని బట్టి వ్యవసాయ పనిముట్లను అందజేయు కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే చర్యను చేపట్టడం జరిగింది. అంతే కాకుండా ఎన్.ఎఫ్.ఎస్.యం. క్రింద లేకపోయినప్పటికి, గుంటూరు, కృష్ణా, ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాలలో రైతులకు వరి విత్తన సబ్సిడిని యిచ్చే విధంగా నిర్ణయం తీసుకోవడం అతని రైతుసేవలో ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది.

సూక్ష్మదాతు పోషకాలపై (జింకు, ఐరన్, మెగ్నీషియం, బోరాన్ మరియు జిప్సం) 50 శాతం సబ్సిడి మీద సకాలంలో రైతులకు అందే విధంగా కార్యచరణ రూపొందించటంతో పాటు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులో తీసుకురావటానికి పొలంపిలుస్తుంది మరియు చంద్రన్న రైతు క్షేత్రమును నిర్వహించి రైతుల అభిమానాన్ని పొందడం జరిగింది.



రైతు సాధికారక సంస్థ స్థాపించి వ్యవసాయ మరియు అనుబంధ సంస్థలతో సాధికారత సాధించి తద్వార రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టి రైతులకు ఋణ విమోచన గావించటంతో పాటు అత్యాధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో భూసార పరిక్ష చేయించి జి.పి.ఎస్. ద్వారా అనుసందానం గావించి సమతుల్యంగా ఎరువులు వాడే దానికి చర్యలు చేపట్టడం రైతుల మన్నలను చూరగొంది.



ప్రతి 2500 ఎకరాలకు ఒక ఎమ్.పి.ఇ.ఒ.ను నియమించడంతో పాటు నాణ్యమైన పంట విత్తనాలకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసే విధానం ద్వారా పారదర్శకతతో విత్తనాలను అందించు కొరకు చర్యలు చేపట్టి వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలను కూడా బలోపేతం చేయటం ద్వారా రైతులకు మరింత చేరువయ్యారు.

గత 4 సంవత్సరాలుగా సబ్సిడిపై ఇవ్వలేని సిలిఫాన్ పట్టాలను తన చొరవ వలన 50 శాతం సబ్సిడితో వేల సంఖ్యలో రైతులకు అందజేయటంతో పాటు ఢైవాన్ స్ప్రేయర్‌లను కూడా సబ్సిడిపై ఏర్పాటు చేయటం ద్వారా ప్రత్యేక ప్రశంసలు పొందారు.

ఉద్యానవన పంటలకు సంబందించి గతంలో ఉన్న బడ్జెట్‌ను ప్రస్తుత సంవత్సరం 4 రెట్లు పెంచటం, పాలిహౌస్ మరియు షేడ్‌నెట్ హస్‌లో సంవత్సరం పొడవున కూరగాయలు మరియు వివిధ పంటల నర్సరీలు ఉత్పత్తి చేయటంతో పాటు పంట కోతల అనంతరం కలిగే నష్టాలను నివారించే విధంగా చర్యలు చేపట్టడం ఉద్యానవన రైతుల మెప్పు పొందినది.

PDF Compressor Pro



సమగ్ర పోషక విధానంలో భాగంగా దాదాపు వెయ్యి టన్నుల జీవన ఎరువులను ఉత్పత్తి చేసేవిధంగా తిరుపతి, కడప, అనంతపురం, అనకాపల్లి, వెంకటరామన్నగూడెంలలో కొత్తగా జీవన ఎరువుల ల్యాబులను ఏర్పాటు చేయడం, వ్యవసాయంలో రసాయనిక ఎరువుల మోతాదును తగ్గించి పంట నాణ్యతను మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలుగా ఖర్చు తగ్గించుకొనే విధంగా రైతులను ఆదుకోవడంలో చూపిన చక్కటి అవగాహనతో కూడిన కార్యాచరణ రైతుల అభిమానాన్ని చూరగొంది. వ్యవసాయ యాంత్రీకరణ విషయంలో రైతుకు నచ్చిన కంపెనీ దగ్గర సరసమైన ధరకు కొనుగోలు చేసుకునే విధంగా చర్యలు చేపట్టడం, మునుపెన్నడు లేని విధంగా రైతులు యంత్రాల కొనుగోలు తమ ఇష్ట ప్రకారం చేసుకొన్నప్పటికి 50 శాతం సబ్సిడిని రైతుల ఖాతాలోనే జమచేయటానికి నిర్ణయం తీసుకోవటంపై రైతులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రపంచంలో ఏ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవటంలోగాని, యాంత్రీకరణను అవలంభించటంలోగాని, అత్యధిక దిగుబడినిచ్చే వంగడాలను అందించటంలోగాని, అది ప్రైవేటా లేదా ప్రభుత్వరంగ సంస్థ నుండి వచ్చినదా అనే భేదం లేకుండా మన రైతాంగానికి ఉపయోగపడుతుందా లేదా అనేది తన ద్యేయంగా, తక్షణ కర్తవ్యముగా భావిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేసి, యువకులను వ్యవసాయం వైపు మళ్లించే విధముగా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని, మౌళిక సదుపాయాలను అందించే వరకు మరియు రైతుల ఆర్ధిక స్థితిగతులను మెరుగు పరిచే వరకు ఈ రైతు బిడ్డ అంకుఠిత దీక్షతో నిరంతరం శ్రమిస్తూ ప్రభుత్వ పధకాలను ముఖ్యముగా బిందు, తుంపర సేద్యం, సూక్ష్మధాతులోప నివారణ, భూ ఆధారిత కార్డులు, విత్తన సబ్సిడి, చంద్రన్న రైతు క్షేత్ర ప్రదర్శన, యాంత్రీకరణ సబ్సిడి, నీరు-చెట్టు, పొలంపిలుస్తుంది తదితర కార్యక్రమాలు విస్తృత స్థాయిలో రైతులకు అందే వరకు నిద్రపోనని రైతు బిడ్డగా రైతాంగానికి నా ఋణం తీర్చుకుంటానని రైతాభివృద్ధితో గ్రామాభివృద్ధి చెందుతుందని, గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని తరచుగా వివరించే కార్య సాధకుడు, నిఘర్వి, మృదు స్వభావి, రైతు పక్షపాతి, చక్కటి సానుకూలత దృక్పధముతో అన్నింటిని మించి మంచి మనసున్న మనిషి మన ప్రత్తిపాటి అని రైతులు కొనియాడటం చూస్తుంటే, రైతుల పెన్నిది మన ప్రత్తిపాటి అనుటలో సందేహం లేదు.



PDF Compressor Pro

# చివరి రైతు వరకూ రుణమాఫీ ఫలం



వరదలతో అల్లాడుతున్న ప్రాంతం నుండి బీడైపోతున్న ప్రాంతాలకు నీటిని తరలించి అటు ప్రజలకు ముంపు బాధ తప్పించి ఇటు కరువు పీడిత ప్రజల కడగండ్లు తీర్చడం మహాయజ్ఞం వంటి ప్రయత్నం. పోలవరం నిర్మాణం పూర్తిచేయడానికి కనీసం నాలుగేళ్ళు పడుతుంది. కాబట్టి ఏడాదిలోపే పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని శీఘ్రగతిన పూర్తిచేసి దాని ద్వారా 80 టిఎంసిల గోదావరి వరద నీటిని పోలవరం కుడికాలవ ద్వారా తరలించి త్రాగు, సాగు, పారిశ్రామిక ఇతర అవసరాలకు నీరు వినియోగించుకోవాలన్నది చంద్రబాబు ఆలోచన.

రైతు, డ్వాక్రా రుణాలు కలిపి రూ.35 వేల కోట్లు మాఫీ గ్రామగ్రామాన రుణమాఫీ బోర్డుల ఏర్పాటు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వెల్లడి రుణమాఫీ ఫలం అర్హులైన చివరి రైతుకు అందించేవరకూ విశ్రమించ బోమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఆయన 13జిల్లాలకు చెందిన తెదెపా ఎమ్మెల్యేలతో సమావేశమై మాఫీ అమలులో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. సచివాలయంలో ప్రణాళికా మండలి ఉపాధ్యక్షుడు కుటుంబరావుతో కలసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 'మాఫీ భారాన్ని తగ్గించుకోవడానికి నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ప్రతిపక్షాల ప్రచారం పచ్చి అబద్దం. వ్యవసాయ రుణాలు, డ్వాక్రా రుణాలు కలిపి మొత్తం రూ.35 వేల కోట్లు రూపాయలను మాఫీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. చంద్రబాబు సమర్థతను క్షేత్రస్థాయిలో తెలియజేసేందుకు వచ్చే నెల మొదటివారంలో చంద్రన్న రైతు యాత్ర చేపడతాం' అని తెలిపారు. సీపీఐ పత్తికొనుగోళ్లలో తన బంధువుల ప్రమేయం ఉందని తేలితే ఏ చర్యకైనా సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు. సాక్షి పత్రిక అసలు నిందితులైన వైకాపానేతల పేర్లు రాయకుండా ఏమాత్రం సంబంధంలేని తన ప్రతిష్టను దెబ్బతీసే రాతలు రాస్తోందని దుయ్యబట్టారు. రుణమాఫీపై ఆయన చెప్పిన వివరాలివి.

★ఇప్పటికే 51.45 లక్షల ఖాతాల్లో రూ.7 వేల కోట్లు జమచేశాం. సహకార బ్యాంకుల్లో 90% సమస్యలు పరిష్కార మయ్యాయి. జాతీయ బ్యాంకులు.. ముఖ్యంగా ఎస్‌బీఐ కొంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ సరైన సమాధానం చెప్పకపోవడం వల్లే రైతుల్లో అసంతృప్తి నెలకొంది.

★ఆధార్ ఏ రాష్ట్రంలో ఉన్నా ఓటరు కార్డు ఆంధ్రాలో ఉంటే మాఫీ వర్తింపజేస్తున్నాం.

★మృతికేసులు 18 వేల దాకా ఉన్నాయి. మృతిచెందినవారి చట్టబద్ధ వారసులు జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ దగ్గర వారసత్వ ధ్రువపత్రం తీసుకొని సమర్పిస్తే రుణమాఫీ వర్తింపజేయాలని నిర్ణయించాం. చనిపోయిన వారి ఖాతాలో డబ్బుకట్టినా తిరిగి చెల్లిస్తాం.

★డేటా ఎంట్రీ సమయంలో భూ విస్తీర్ణం తప్పుగా నమోదు చేసి ఉంటే సరిదిద్ది పూర్తిస్థాయి మాఫీ వర్తింపజేస్తాం.

★మూడో విడతలో వస్తున్న ఫిర్యాదుల్లో 75% రేషన్‌కార్డు ఇన్‌వ్యాలీడ్‌కు సంబంధించి నవే. వాటన్నింటినీ పరిష్కరిస్తాం. నకలు కాపీలు పెట్టి స్వీయ ధ్రువకరణ (సెల్ఫ్‌డిక్లరేషన్) కింద రుణాలు తీసుకున్నవారికి మాఫీ వర్తించును.

★రైతుమిత్ర, జేఎల్‌జీ, కేసీసీ, ఎల్ఈసీ గ్రూప్‌లకు త్వరలో రూ.570 కోట్లు జమచేస్తాం. ఏ గ్రామంలో ఎంతమందికి ఎంత రుణం మాఫీ అయింది బోర్డులు ఏర్పాటుచేస్తాం.

★కుటుంబరావు మాట్లాడుతూ ఫిర్యాదుల స్వీకరణ ముగిసిన తర్వాత నమోదు ప్రక్రియను వేగవంతం చేసి జూన్ మొదటివారానికల్లా డబ్బు జమచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఎవరైన సరైన దస్తావేజు సమర్పించకపోతే డేటా ఎంట్రీ సమయంలోనే ఆటోమేటిక్‌గా రైతులకు ఎస్ఎంఎస్ వెళ్ళేలా ఏర్పాట్లు చేశామన్నారు. రుణమాఫీ పేరుతో ప్రభుత్వం పంగనామాలు పెడుతోందని జగన్‌చేసిన విమర్శలపై కుటుంబరావు ఘాటుగా స్పందించారు. ప్రభుత్వానికి పంగనామాలు పెట్టినందుకే ఆయన సెక్షన్ 409 కింద అభియోగాలు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. మరో ఇంటికి (జైలుకి) వెళ్ళబోతూ.. మధ్యలో అసహనంతో ఇలా మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్షనేత ఆధారాలతో ఎవరికి మాఫీకాలేదో చూపితే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

★ స్వీయ ధ్రువీకరణ (సెల్ఫ్ డిక్లరేషన్) కింద బంగారం తాకట్టుపెట్టి వ్యవసాయ రుణాలు తీసుకున్న వారికి మరే ఇతర వ్యవసాయ ఋణాలు లేకపోతే రుణమాఫీకి పరిగణలోకి తీసుకొనే అంశాన్ని పరిశీలిస్తామన్నారు.

PDF Compressor Pro

# క్షేత్రం నుంచే ప్రణాళిక

## ఉత్పాదకత పెంపునకు గ్రామస్థాయి వ్యూహం ఖరీఫ్ నకు సన్నద్ధమవుతున్న వ్యవసాయశాఖ



పంటల ఉత్పాదకతను పెంచేందుకు వ్యవసాయశాఖ గ్రామస్థాయి ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించేందుకు కసరత్తు సాగిస్తోంది. ఖరీఫ్ కాలం ప్రారంభమయ్యే జూన్ నెలకన్నా ముందుగానే వీటిని సిద్ధం చేయాలని భావిస్తోంది. వ్యవసాయ విస్తరణ సిబ్బంది సాయంతో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో ఉన్న ప్రతి రెవిన్యూ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ ప్రణాళిక ముందే సిద్ధం చేయాలనేది ఆలోచన ఏ గ్రామంలో ఏ రకం పంటలు సాగుచేయవచ్చు? నేల స్వభావం, నేలలో పోషకాల లోపాలు ఏమిటి? ఉత్పాదకత విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి? వ్యవసాయశాఖ పరంగా ఎలాంటి మద్ధతు అవసరం అన్న అంశాలను ముందే సిద్ధం చేస్తున్నారు.

నాటికీ నేటికీ తేడా ... గతంలోనూ గ్రామస్థాయి ప్రణాళికలు పేరుతో కార్యక్రమం చేపట్టినా అప్పటికీ ఇప్పటికీ తేడాలు ఉన్నాయి.

- ఇంతకముందు గ్రామస్థాయిలో ఇంత విస్తృతంగా సమాచారం రూపొందించలేదు. గ్రామ ప్రణాళిక అని చెప్పినా దాదాపు మండలంమంతటినీ దృష్టిలో ఉంచుకునే వివరాలు అందించేవారు. ప్రస్తుతం ప్రతి గ్రామం వారీగా సమాచారం సిద్ధం చేశారు.
- గతంలో వనరులు ఏ మేరకు అందుబాటులో ఉన్నాయనే కోణంలోనే పరిశీలన సాగింది. ప్రస్తుతం ఉత్పాదకత పెంపుదలపై దృష్టి పెట్టారు.
- లోగడ ప్రణాళిక సిద్ధమయ్యే నాటికే ఖరీఫ్ పనులు ప్రారంభమయ్యేవి. ఇప్పుడు ముందుగానే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నారు.
- ఇప్పటికే క్షేత్రస్థాయి సిబ్బంది ఈ కార్యక్రమం పూర్తిచేసి నివేదికలను హైదరాబాద్‌కు పంపుతున్నారు.

ప్రధానంగా ఏం చేయనున్నారు ?

ఉత్పాదకతలో నేల స్వభావం ముఖ్యం. భూసార పరీక్షల ఆధారంగా ఎక్కడ ఏయే లోపాలు ఉన్నాయనేది ముందుగా గుర్తిస్తారు. ఇందులో స్థూల లోపాలు, సూక్ష్మలోపాలు, రెండింటినీ పరిశీలిస్తారు. గతంలో ప్రధానంగా నత్రజని, భాస్వరం, పొటాషియం లోపాలనే గుర్తించేవారు. ఇప్పుడు మొత్తం 16 రకాల సూక్ష్మధాతు లోపాలపై దృష్టిసారిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా 40 నుంచి 49 శాతం నేలలు జింకు లోపంతోను, 12 శాతం ఇనుము, 5 శాతం మాంగనీస్, 3 శాతం రాగి 33 శాతం బోరాన్, 11 శాతం మాలిబ్డినం వంటి పోషకాల లోపంతో ఉన్నట్లు గతంలోనే మట్టి నమూనాల విశ్లేషణలో తేలింది.

20 నుంచి 24 శాతం నేలలు గంధకం లోపంతో ఉన్నాయి. ఈ లోపాలను సవరిస్తే పంట ఉత్పాదకతను పెంచవచ్చు. 2014-15 రబీలో 30 శాతం పంటల విస్తీర్ణానికి వర్తింపజేస్తూ 13 జిల్లాల్లో సూక్ష్మధాతు లోపాల సవరణకు కార్యక్రమం చేపట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇందుకోసం రూ. 90.30 కోట్లు కేటాయించి సబ్సిడీపై జింకు, జిప్సం వంటివి సరఫరా చేయనున్నారు.

PDF Compressor Pro

# పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఉభయసీమల వరప్రదాయిని

పట్టిసీమ ఎత్తిపోతల పథకం మీద విమర్శలు ఆకాశం మీద ఉమ్మేయడంలాంటిదే అన్నాడు తొరం వెంకటయ్య. వెంకటయ్య పట్టిసీమ ప్రతిపాదిత గ్రామానికి చెందిన ఓ రైతు. అది ఒకొనొక రైతు వ్యక్తిగతమైన ఒంటరి గొంతుక కాదు. పశ్చిమ గోదావరి జిల్లా, పోలవరం మండలంలో పట్టిసం – పట్టిసంనిధి – పట్టిసీమ అని కూడా పిలవబడే ఒక చిన్ని గ్రామం మాత్రమే కాదు, పట్టిసీమ ఎత్తిపోతల పథకంతో బాగుపడనున్న రెండు ప్రాంతాల మూకుమ్మడి స్వరం. అటు కోస్తా, ఇటు రాయలసీమల్లో వ్యవసాయం, పారిశ్రామికోత్పత్తుల పెరుగుదలకు, తాగునీటి అవసరాలు తీర్చడానికి ఉపయోగపడే ఈ పథకాన్ని తప్పుబట్టడం రంధ్రాన్వేషణ తప్ప మరొకటి కాదని ఇక్కడి రైతాంగం, ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



**పట్టిసీమ ఎందుకు అవసరం ?**

ప్రకృతి ఆగ్రహం, అనుగ్రహాల మధ్య నిరంతరం నలిగిపోతూ తరచూ కష్టనష్టాల్ని ఎదుర్కొనే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఉప్పెనలు, తుఫానులు, వరదలతో కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు ఒక పక్క నష్టపోతుంటే, రాయలసీమ ప్రాంతం, ప్రకాశం జిల్లాలోని మెట్ట ప్రాంతాలు చుక్కనీరు లేక కరువులతో కునారిల్లుతుంటాయి. ఈ నేపథ్యంలో వరదలతో అల్లాడుతున్న ప్రాంతం నుండి బీడైపోతున్న ప్రాంతానికి నీటిని



తరలించి అటు ప్రజలకి ముంపు బాధలు తప్పించి, ఇటు కరవు పీడిత ప్రజల కడగండ్లు తీర్చడం మహాయజ్ఞం వంటి ప్రయత్నం, అటువంటి మహా ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. పోలవరం నిర్మాణం పూర్తి చేయడానికి కనీసం నాలుగేళ్ళు పడుతుంది కాబట్టి, ఏడాది లోపే పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని శీఘ్రగతిన పూర్తిచేసి, దాని ద్వారా 80 టీఎంసీల గోదావరి వరద నీటిని పోలవరం కుడి కాలువ ద్వారా తరలించి తాగు, సాగు, పారిశ్రామిక, ఇతర అవసరాలకు వినియోగించుకోవాలన్నది ఆయన ఆలోచన. శ్రీశైలం, నాగార్జునసాగర్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే వివాదాలు సృష్టిస్తోంది. ఆ వివాదాల వల్ల వాటి నుంచి నీరు సరిగా రాకపోయినా కృష్ణాడెల్టా దెబ్బతినకూడదనే అభిప్రాయంతోను, కృష్ణాడెల్టాకు వచ్చే నీటిని రాయలసీమకి మళ్ళించి కరువుతో అల్లాడుతున్న రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్న మహాసంకల్పంతోనూ పట్టిసీమ పథకానికి రూ.1300 కోట్లు మంజూరు చేశారు చంద్రబాబు. కృష్ణా ఉభయగోదావరి జిల్లాల్లో 1.20 లక్షల ఎకరాలకు నీటిపారదల సామర్థ్యం పెంచేందుకు తాగునీటి సరఫరా చేయాల్సి ఉంది. అట్లాగే పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల్లో గృహావసరాలకు, పారిశ్రామిక అవసరాలకు 10 టీఎంసీల నీరు సరఫరా చేయాల్సి ఉంది. కృష్ణా డెల్టాలో ముందుగా నారుమళ్ళు వేసేందుకు, కృష్ణా డెల్టా ఆయకట్టు స్థిరీకరణకు పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఎంతోదోహదపడనుంది.

గోదావరి జలాలను కృష్ణా ఆయకట్టులో ఎంత పరిమాణంలో ఉపయోగిస్తే అంత మొత్తం కృష్ణా జలాలను శ్రీశైలం రిజర్వాయర్‌లో నిల్వ చేసి, నిల్వ చేసిన జలాలను వరద జలాలపై ఆధారపడి నిర్మించిన రాయలసీమ ప్రాజెక్టులకు వినియోగించుకునే అవకాశం ఉంది. హంద్రినీవా సుజల స్రవంతికి, గాలేరు–నగరి సుజల స్రవంతికి తెలుగు గంగ ప్రాజెక్టులకు కృష్ణా జలాలను సమర్థంగా వినియోగించుకునే వీలు కలుగుతుంది. రాయలసీమ జిల్లాల సాగునీరు,

PDF Compressor Pro



త్రాగునీరు, పారిశ్రామిక నీటి అవసరాలను తీర్చొచ్చు. రాష్ట్ర విభజనతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్ కొట్టుమిట్టాడుతు న్నప్పటికీ, ఈ పథకానికి రూ.1300 కోట్ల నిధులను కేటాయించడం బట్టి ఈ ప్రాజెక్టు ప్రాముఖ్యం అర్థం చేసుకోవచ్చు. గోదావరి నదీ జలాల సద్వినియోగం అంశాన్ని సంకుచిత రాజకీయాలకు అతీతంగా చూడకుండా విపక్షాల విమర్శలు చేయడాన్ని ప్రజలు సహించలేకపోతున్నారు. కందెన వేయని బండికి కావలసినంత సంగీతమని వెంకటయ్య వంటి రైతులు ఆ రగడ చేస్తున్న వారిని ఎత్తిపొడుస్తున్నారు.

**ప్రతిపాదనలు ఇవి :**

పట్టిసీమ గ్రామం సమీపంలో 8500 క్యూసెక్‌ల నీటిని లిఫ్ట్ చేసి 2 కి.మీ. దూరంలో ఉన్న పోలవరం కుడి ప్రధాన కాల్వకు విడుదల చేయాలి. ఐ.యస్.ఆర్.సి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను వినియోగించి 80 టీఎంసీల నీటిని కృష్ణా నదికి మళ్ళించవచ్చు.

**పథకంలో ముఖ్యాంశాలు :**

-మొత్తం వాటర్ డిశ్చార్జి : 8500 క్యూసెక్కులు

-పంపుల రకం : వర్టికల్ టర్బైన్ పంపులు

-పంపుల సంఖ్య : 30

-ఒక్కోపంపు డిశ్చార్జి : 280 క్యూసెక్కులు

-ప్రెషర్ మెయిన్ : 3.0 కి.మీ. వ్యాసంతో 15 వరుసలు

-ప్రెషర్ మెయిన్ పొడవు : 3.925 కి.మీ.

-ఒక్కో పంపు సామర్థ్యం : 4.611 హెచ్.పి.

-ఒక్కో మోటారు సామర్థ్యం : 4.10 మె.వా

-కావాల్సిన మొత్తం విద్యుత్ : 123 మె.వా.

ఆరోపణల మీద అధికారులేమంటారు?

-టెండర్ల ఆమోదంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవం. అత్యంత పారదర్శకంగా టెండర్ల ప్రక్రియ నిర్వహించాం.

- అంచనా వ్యయం కన్నా మెగా ఇంజనీరింగ్ కంపెనీ 21.9991 శాతం అధికంగా కోట్‌చేసింది. ఎల్. & టి కంపెనీ 28.9463 శాతం అధికంగా కోట్ చేసింది. ఎల్1 గా నిలిచిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వడం జరిగింది.

- దయాఫ్రం వాల్ పద్ధతిలో ఈ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించడానికి మెగా ఇంజనీరింగ్ కంపెనీ ముందుకు వచ్చింది. ఈ విధానంలో పనులు తొందరగా పూర్తవుతాయి.

- మరో సీజన్ వృధా కాకుండా రైతులకు ఈ



సీజన్‌లోనే సాగునీరు అందించి పంట దిగుబడులు సాధించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు ఖర్చు ఎక్కువైనా తొందరగా పూర్తి చేయాలన్న ఉద్దేశ్యంతో దయాఫ్రం వాల్ పద్ధతిలో నిర్మిస్తున్నారు.

-30 వర్టికల్ టర్బైన్ పంపులు మొబైల్ పంపులు. వీటిని భవిష్యత్‌లో ఎక్కడైనా ఉపయోగించుకోవచ్చు. పంపులకు పెట్టే ఖర్చు ఏమాత్రం వృధా వ్యయం కాదు. వీటి గురించి సరైన పరిజ్ఞానం లేకుండా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.

-నిర్మాణ కాలంలో 5 శాతం టెండర్ ఎక్సెస్ మాత్రమే ఏజెన్సీకి చెల్లించడం జరుగుతుంది. నిర్మాణం పూర్తయ్యాక మాత్రమే మిగిలిన 17 శాతం చెల్లింపు జరుగుతుంది.

-ప్రస్తుతం వున్న నియమాలు, నిబంధనల ప్రకారం 7.5 శాతం బిల్లులను నిలిపివేసి ఫైనల్ పేమెంట్‌తో మాత్రమే చెల్లింపు జరుగుతుంది. ఈ 7.5 శాతంతో పాటు మరో 17 శాతం తుది చెల్లింపు వరకు నిలిపివేస్తారు. సకాలంలో నిర్మాణం పూర్తిచేసేందుకు ఈ షరతులు పెట్టడం జరిగింది.

-అగ్రిమెంట్ పీరియడ్‌లో ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి కాకపోతే పైన పేర్కొన్న 5 శాతం మరియు తరువాత చెప్పిన 17 శాతం చెల్లింపులను ఏజెన్సీకి ఇవ్వరు.

-గోదావరి డెల్టా వ్యవస్థతో సహా ప్రస్తుతం అమలులో ఉన్న నీటి వినియోగానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా నీటి మళ్లింపు జరుగుతుంది.

-పట్టిసీమ లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ 2 అంశాలతో ముడిపడి ఉంది.

-పంపు హౌస్ నిర్మాణం, పోలవరం కుడికాల్వను పైపులతో అనుసంధానించడం.

-కుడి కాల్వ పనులు పూర్తి చేయడం

-ఒకవైపు ఎత్తిపోతల పూర్తి చేయడంతో పాటు మరోవైపు కుడి ప్రధాన కాల్వ నిర్మాణం

-పట్టిసీమ ఎత్తిపోతలకు అవసరమైన పంపులను కొలతల ప్రకారం ప్రత్యేకంగా తయారు చేయాల్సి ఉంటుంది.



PDF Compressor Pro

# సవాళ్ళను అధిగమిస్తూ కదం తొక్కుతున్న కార్యదక్షుడు

**ఇలపావులూరి**
**మురళీమోహనరావు,**
హైదరాబాద్,
9059939307.



294 అసెంబ్లీ నియోజకవర్గాలతో 42 పార్లమెంటు పార్లమెంటు స్థానాలతో 10 కోట్ల మంది తెలుగువారితో దక్షిణ భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రంగా విరాజిల్లుతున్న సమైక్య ఆంధ్రప్రదేశ్‌ను కొంతమంది స్వార్ధపరుల రాజకీయ వికృత రాజకీయ క్రీడలకు తలవంచి అధికారాంతమందు అత్యంత పైశాచికంగా రెండు ముక్కలు చేసి నవ్వుకుంది భ్రష్ట చరిత్ర యుపిఎ-ప్రభుత్వం.

కానీ ప్రజల ముందు మాత్రం తాము సమైక్యం కోసం ఖడ్గతిక్కన మాదిరిగా వీరపోరాటం చేస్తున్నామని, ప్రాణం పోయినా రాష్ట్రాన్ని సమైక్యంగా ఉంచుతామని, ఎన్ని త్యాగాలైనా చేస్తామని ప్రగల్భాలు పలికి అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించారు.

ఏమైతేనేమి తెలుగురాష్ట్రం రెండు ముక్కలైంది. ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు ఎలా ఉంటాయో కూడా అవగాహనలేని అజ్ఞానులు జయరాం రమేష్, చిదంబరం, ఆంటోని కలసి విభజన బిల్లును తయారు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలను ప్రసన్నులను చేసుకోవడానికి బిల్లులో అనేక తాయిలాలు చేర్చారు వారిద్దరు. అందులో ప్రధానంగా పేర్కొనదగినవి అవశేష ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించడం, ప్రత్యేక రాయితీలివ్వడం, పరిశ్రమలు కనీసం పదేళ్ళపాటు టాక్స్ హాలీడే ప్రకటించడం, పార్లమెంటులో అనేకరోజుల పాటు చర్చ జరిగిన తరువాత అవశేష ఆంధ్రాకు అయిదేళ్ళపాటు ప్రత్యేక హోదాను కల్పించడానికి యుపిఎ ప్రభుత్వం అంగీకరించింది. 1956లో తెలంగాణాతో కలుపుకొని సమైక్యంగా వెలసిన ఆంధ్రప్రదేశ్‌ను కళ్ళారా చూసినవారు నేడు రాష్ట్రం రెండు ముక్కలైపోవడం చూసి బోరున విలపించారు. ఏ కాంగ్రెస్ అయితే విశాలాంధ్రను ఏర్పాటు చేసి తెలుగువారిని ఐక్యం చేసిందో అదే కాంగ్రెస్ మళ్ళీ తెలుగుజాతిని రెండుగా విడదీయడం ప్రజలను క్షుభితులను చేసింది. కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలని నిర్ణయించుకుంది.

**పగ తీర్చుకున్న ఓటర్లు :**

ఎన్నికలు రానేవచ్చాయి. ప్రజల ముందు రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. 2004-09 మధ్య ఐదేళ్ళపాటు రాష్ట్రాన్ని జనరంజికంగా పరిపాలించి విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్‌మెహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీతో విభేదించి స్వంత పార్టీని

PDF Compressor Pro



ఏర్పాటు చేసుకొని ఇంతకుముందు జరిగిన ఉప ఎన్నికలలో విజయభేరి మోగించారు. కానీ అతని మీద అనేక అవినీతికి సంబంధించిన కేసులున్నాయి. ఆ కేసులు నిజమైనవా? లేక కావాలని పెట్టినవా? అనే చర్చలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఆ కేసులలో భాగంగా 16 మాసాలు జైలులో గడపవలసి వచ్చింది. తండ్రికి ఉన్న ఘనకీర్తి వారసత్వంగా వచ్చింది తప్ప జగన్‌కంటూ స్వంత ప్రతిష్ట లేదు. కనీసం మంత్రిగా కూడా పనిచేసిన అనుభవం లేదు. అతని మీద సానుభూతి ఉన్నది. మరో వంక 10 సంవత్సరాల నుండి అధికారానికి దూరంగా ఉన్న తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అప్పటికే 2000 కి.మీ. పైగా పాదయాత్రలు చేసి 65 ఏళ్ళ వయసులో కూడా యువకుడిలా ప్రజలమధ్య తిరుగుతున్నాడు. 35 సం॥ల రాజకీయ జీవితం, శాసనసభ్యునిగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, పాలనాదక్షునిగా దశాబ్దం పాటు అధికారానికి దూరమైనా రాష్ట్రంలోని అన్నీ జిల్లాలలో పార్టీని పటిష్టంగా ఉంచిన నేర్పు ఉంది. గతంలో ముఖ్యమంత్రిగా చేసినప్పుడు రాష్ట్రాన్ని ఎంతోకొంత అభివృద్ధి చేసిన అనుభవం ఉంది. కేంద్రంతో సర్దుకొని పోగల చాతుర్యం ఉంది. విడిపోయిన 13 జిల్లాలో ఆంధ్రప్రదేశ్ అనాదశిశువులా రోదిస్తుంది. ఈ శిశువునకు బలమైన పోషకాహారం అందించి, పెంచి పెద్దచేయడానికి ఎంతో శ్రమించాలి. రాజకీయాలలో ఎలాంటి పాలనా అనుభవం లేని జగన్ కన్నా, పూర్వానుభవం కలిగిన చంద్రబాబు మేలని ప్రజలు భావించారు. పైగా పొరుగురాష్ట్రంలో ఎంతో అనుభవం కలిగిన చంద్రశేఖర్ అధికారంలోకి రాబోతున్నాడు. ఉమ్మడి రాజధానిగా తెలంగాణాలోని హైదరాబాద్ పదేళ్ళపాటు ఉంటుంది. చంద్రశేఖర్‌రావుతో ఢీకొనాలంటే చంద్రబాబే తగినవాడని ప్రజలు విశ్వసించారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపోయింది. బిజెపితో చంద్రబాబుకు పొత్తు ఉంది. బిజెపి అగ్రనాయకులతో బాబుకు సత్సంబంధాలు ఉన్నాయి. దాంతో యువకుని కంటే అనుభవం కలిగిన వృద్ధుడు మేలనుకున్నారు. ఫలితంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారు.

అధికారంలోకి వచ్చినప్పటికీ సుఖభోగాలు అనుభవించడానికి వీలులేని దుస్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉన్నది. తెలంగాణా ముఖ్యమంత్రికి తెలంగాణా రాష్ట్రం వడ్డించిన విస్తరి. కావలసినంత ధనం, వనరులు, వసతులు అందుబాటులో ఉన్నాయి. వందలాది పరిశ్రమలు, ఖాళీస్థలాలు, అంతర్జాతీయ విమానాశ్రయం, బొగ్గుగనులు, సచివాలయం, హైకోర్టు, రాజభవనం అన్నీ సిద్ధాన్నంలా ఉన్నాయి. అందువలన ఆయన గుండెల మీద చేతులు వేసుకొని ఆడుతూ పాడుతూ పాలన చేసుకోవచ్చు. కానీ ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అలా కాదు. ఇంట్లో దినుసులు, గ్యాస్‌స్టవ్ ఉంటే వంట చేసుకోవచ్చు. కానీ ఇక్కడ దినుసులు కూడా తయారు చేసుకోవలసిందే. పైసా ధనం లేదు. కేంద్రం ఏమీ ఇవ్వలేదు. ప్రత్యేక హోదా ఇస్తామని అదికూడా ఎగ్గొట్టింది. అన్నింటికంటే అతి ముఖ్యమైంది రాజధాని నగరం. 1956 నుండి ఎంతోమంది ముఖ్యమంత్రులు హైదరాబాద్‌ని శక్తిమేర అభివృద్ధి చేశారు. చంద్రబాబు నాయుడుతో సహా ప్రతి ముఖ్యమంత్రి భాగ్యనగరం అభివృద్ధికి ఎంతో పాటుపడ్డారు. అదే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పాలిట శాపంలా పరిణమించింది. నాటి పాలకులు తమిళనాడు తరహాలో రాష్ట్రం మొత్తం మీద నాలుగు లేక ఐదు నగరాలను సమానంగా అభివృద్ధి చేసినట్లయితే ఈవేళ ఆంధ్ర ప్రజలకు ఇన్ని కష్టాలు ఉండేవికావు. విశాఖ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు పట్టణాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందలేదు. కనీసం 1000 కార్మికులు పనిచేసే పరిశ్రమ ఒక్కటి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగంలో నెలకొల్పబడలేదు. విశాఖ పెద్దదే అయినా రాయలసీమవాసులకు దాదాపు 700 కి.మీ. దూరంలో ఉన్నది. విజయవాడ ఇప్పటికే చాలా ఇరుకుగా తయారైంది. గుంటూరు పరిస్థితి కూడా

PDF Compressor Pro

అంతే. ఇప్పుడున్న పట్టణాలలో రాజధాని ఏర్పాటు చేయాలంటే కష్టసాధ్యం. అందువలనరాజధాని కోసం కొత్త ప్రాంతాన్ని ఎంపిక చేయడం అనివార్యం.

కేంద్ర ప్రభుత్వం నియమించిన శివరామకృష్ణన్ కమిటి రాష్ట్రంలో పర్యటించి దొనకొండ ప్రాంతం రాజధాని నిర్మాణానికి అనువైనదిగా నివేదిక ఇచ్చింది. అరణ్యం వంటి దొనకొండ ప్రాంతంలో రాజధాని నిర్మాణం అత్యంత దుర్లభమని భావించిన చంద్రబాబు ప్రభుత్వం నివేదికను తిరస్కరించి గుంటూరు జిల్లాలోని తుళ్లూరు పరిసర ప్రాంతాన్ని రాజధానికి అనువైనదిగా భావించింది. కృష్ణానది తీరాన ఉండడం, రెండు వైపులా అభివృద్ధి చెందిన గుంటూరు, విజయవాడ పట్టణాలు ఉండడం, గన్నవరం విమానాశ్రయానికి సమీపంలో ఉండడం కారణం కావచ్చు. అయితే మహారాజధాని నిర్మాణం జరగాలంటే భూలభ్యత ఎంతో ముఖ్యం. హైకోర్టు, అసెంబ్లీ, రాజభవన్, సచివాలయం, దాదాపు 30 శాఖలకు కావలసిన కార్యాలయ భవనాలు, ఉద్యోగులు నివాసం ఉండటానికి గృహాలు, విశాలమైన రోడ్డు, విద్యుత్ కేంద్రాలు, ఇతర పరిశ్రమలు, వాటి వలన ఉపాధి పొందే వారికి కావలసిన వసతి... ఇదంతా ఒక మహాయజ్ఞం. ఈ పెను సవాలును చంద్రబాబు ఎంతో ధైర్యంతో స్వీకరించాడు. రాజధాని నిర్మాణానికి 30 వేల ఎకరాలు భూమి అవసరమని లెక్కవేశారు. వెంటనే చంద్రబాబు ఆయన మంత్రివర్గంలోని ప్రత్తిపాటి పుల్లారావు, నారాయణలను రంగంలోకి దింపారు. రైతులను ఒప్పించారు. వారికి ఊహించిన పరిహారాన్ని ప్రకటించారు. తమ ప్రాంతంలో రాజధానిని ఏర్పాటు చేయబోతున్నారన్న ఆనందం రైతుల్లో వెల్లివిరిసింది. రైతులు సంతోషంగా ప్రభుత్వానికి భూములు అప్పజెప్పారు. ఇతర పార్టీలకు చెందిన కొందరు రైతులు వ్యతిరేకించి కోర్టును ఆశ్రయించారు. పక్షం రోజుల క్రితం ఈ వ్యాసకర్త మంగళగిరి, గుంటూరులో పర్యటించినప్పుడు ఈ భూముల విషయమై కొంతమంది రైతులను ప్రశ్నించడం జరిగింది. ఒకరిద్దరు మినహా అందరూ రాజధాని గురించి, ప్రభుత్వ పరిహారం గురించి పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను అభిమానించే కొందరు రైతులు పైకి వ్యతిరేకిస్తున్నట్లు కనిపించినా, లోలోపల వారికి కూడా ఇష్టంగానే అనిపిస్తుంది. మా పొలాలు కౌలుకి ఇస్తే ఎకరానికి 25 వేలు కూడా రావడం లేదు. ఇప్పుడు ప్రభుత్వం ఎకరానికి కోటి రూపాయల వరకు ఇస్తామంటున్నది. మేము ఒకరు, ఇద్దరం వ్యతిరేకించినంత మాత్రాన రాజధాని నిర్మాణం ఆగదు. సాటి రైతులు కోట్ల రూపాయలు పొందుతుంటే మేము రాజకీయ కారణాలతో వ్యతిరేకిస్తే అన్నీ విధాల నష్టం మాకే అని ఒక రైతు కుండబద్దలు కొట్టినట్లు చెప్పాడు. వారి అభిప్రాయాలు విన్న తరువాత రాజధాని నిర్మాణం సునాయాసంగా జరుగుతుందని తోస్తున్నది. అన్నీ అడ్డంకులను అధిగమించి జూన్ నెల 6వ తేదీన నవరాజధాని నిర్మాణానికి భూమిపూజ చేస్తుండడం తొలి ఏడాదిలో చంద్రబాబు సాధించిన అతి గొప్ప విజయమని చెప్పకతప్పదు.

**నామకరణంలోనే తొలి విజయం :**

స్వర్గలోక రాజధాని పేరు 'అమరావతి'. అమరులు, అనగా దేవతలు నివసించే ఆవాసం కాబట్టి దానికి అమరావతి అనే నామం వచ్చింది. నూతన ఆంధ్రప్రదేశ్ రాజధాని కూడా స్వర్గసీమలా వెలసిల్లాలనే మహత్తర ఆకాంక్షతో చంద్రబాబు నూతన రాజధాని పేరును అమరావతిగా నిర్ణయించారు. ఈ పేరు వినగానే ఆంధ్రుల తనువు, మనసు పులకరిస్తుంది. ఈ సమోన్నత కార్యాన్ని నిర్వహించేందుకు సింగపూర్ ప్రభుత్వంతో చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అంచనా వ్యయం షుమారు లక్ష కోట్లకు పైమాటే. అవినీతికి ఆమడ దూరంలో నిలిచే సింగపూర్ ప్రభుత్వానికి ఈ నిర్మాణ కార్యక్రమాన్ని అప్పగించడంలోనే చంద్రబాబు దూరదృష్టి గోచరమవుతుంది. ప్రపంచ ప్రమాణాలతో నిర్మించబోయే అమరావతి నగరం చరిత్రలో ఒక అపూర్వ ఘట్టంగా నిలిచిపోతుంది. మన దేశంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రికి రాని అవకాశం చంద్రబాబుకు దక్కింది. ఒక రాజధాని నిర్మాతగా చంద్రబాబు కీర్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. రాజధాని నిర్మించగానే సరిపోదు. ఆ రాజధానికి అనేక పరిశ్రమలకు విద్యాలయాలకు, ఉపాధి అవకాశాలకు ఆలవాలం కావాలి. ఆ దిశగా చంద్రబాబు రాత్రిపగలు కష్టపడతారనే విశ్వాసం ప్రజలకు ఉంది. ఈ వయసులో కూడా రోజుకు 16 గంటలు శ్రమిస్తారు. ఆ సహనం, శక్తి ఆయనకు దేవుడిచ్చిన వరాలు.

**ఈ ఏడాదిలో ఏమి సాధించలేదా:**

ఎంతో అనుభవం కలిగిన చంద్రబాబు ఏడాది పరిపాలనా కాలంలో ఏమి సాధించలేకపోయారని కొంతమంది పెదవి విరుస్తున్నారు. ఒక విషయం గమనించాలి. ఒక మహిళ గర్భం దాల్చింది అని డాక్టరు చెప్పిన మరునాడే ప్రసవం కాదు. 280 రోజులు వేచియుండాలి. ఒక విద్యార్థిలో ఒకటో తరగతిలో చేరగానే పండితుడు కాలేదు. అందుకు ఇరవై ఏళ్ళు పడుతుంది. సున్నా స్థాయి నుంచి అత్యున్నతస్థాయికి వెళ్ళాలంటే అనేక దశలు దాటాలి. ఇది కూడా అంతే. ఇప్పటికే చంద్రబాబు సర్కారు రుణమాఫీ అమలును దిగ్విజయంగా అమలు చేస్తున్నది. 50 వేలు రుణం ఉన్నవారికి మొత్తం మాఫీ అయ్యింది. లక్షాయాభై వేలు ఉన్నవారికి విడతలవారీగా అమలు జరుగుచున్నది. రేషన్ షాపులు అక్రమాలకు తెరపడింది. ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్.టి.సి. ఉద్యోగులకు వరిస్థితులు అనుకూలించకపోయినా 43% ఫిట్‌మెంట్ ఇచ్చారు. గతంలో ఇంత పెంపుదల ఎప్పుడూ లేదు. ఉద్యోగులకు రెండేళ్ళు సర్వీసు పెంచారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, రైల్వే జోన్, కడప, బయ్యారంలో ఉక్కు కర్మాగారాలు, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు, ప్రతి జిల్లాకు ఒక విమానాశ్రయం మొదలైనవి సాధించడానికి చంద్రబాబు విశ్వప్రయత్నం చేస్తున్నారు. సింగపూర్, జపాన్, చైనా దేశాలలో పర్యటించి ఆ దేశాల వారితో పరిశ్రమలు పెట్టించడానికి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. ఏ ప్రయత్నాలైనా ఫలితాలివ్వడానికి సమయం పడుతుంది. పార్టీలకు అతీతంగా అందరు నాయకులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడితే రాష్ట్రం విడిపోయిందన్న మానసిక వేదననుంచి ప్రజలు కోలుకుంటారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వానికి నాయకులకు, ప్రజలకు శుభాభినందలు.

PDF Compressor Pro

# ప్రత్యేక హోదా, నిధులతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి



దామోదర ప్రసాద్ పతకమూరి, 9440990381.

ప్రత్యేక హోదా గురించి మాట్లాడటం ఇప్పుడు ఎపీలో అందరికీ ఫ్యాషనైపోయింది. అప్పటి యుపిఏ కి న్యాయకత్వం వహించిన కాంగ్రెస్ కూటమితో ప్రధాన ప్రతిపక్షం బిజెపి కుమ్మక్కై కేవలం 18 నిమిషాల్లో తలుపులు వేసి లోక్‌సభలో దుర్మార్గపు రాజకీయ విభజన బిల్లును ఆమోదించడం ఆంధ్రులందరికీ తీరని మనస్తాపాన్ని, ఆవేదనను కలిగించింది. రాజ్యసభలో మాత్రం ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి ఎం. వెంకయ్యనాయుడు, ఆర్థిక మంత్రి అరుణజైట్లీ ప్రభృతులు పట్టుపట్టి కొన్ని సవరణలు ప్రతిపాదించి శేషాంధ్రకు కొంత న్యాయం చేయడానికి ప్రయత్నించి సాధించడం కొంత ఊరట కలిగించింది. చర్చలో జోక్యం చేసుకున్న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ శేషాంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించి, పన్ను రాయితీలిచ్చి పరిశ్రమలు, విద్యాసంస్థల అభివృద్ధికి తప్పక తోడ్పడుతుందని హామీ ఇచ్చారు. ప్రత్యేక హోదా పదేళ్ళయినా ఇవ్వాలని వెంకయ్యనాయుడు ప్రభృతులు పట్టుపట్టారు. లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ ప్రధాన ప్రతిపక్షం బిజెపి సహకరించకపోతే రాజకీయంగా కాంగ్రెస్‌కు తీవ్ర నష్టం వాటిల్లుతుందని భీతిల్లిన కాంగ్రెస్ పార్టీ అప్పటి కేంద్రమంత్రి జైరాం రమేష్‌ను వెంకయ్య ఇంటికి పంపి సమాలోచనలు జరిపి రాజ్యసభలో ఎపి విభజన బిల్లును ఆమోదింపచేసుకున్నారు. తదనంతరం ఉత్తరాదిలో వచ్చిన మోది ప్రభంజనంలో కాంగ్రెస్ కేవలం 44 స్థానాలకే పరిమితమైంది. శేషాంధ్రలో కాంగ్రెస్ నిశ్శేషంకాగా తెలంగాణాలో టిఆరెస్ ధాటాకుకాంగ్రెస్... స్థానాలకే పరిమితమై చతికిలబడింది. మోదీ ప్రభుత్వం కేంద్రంలో కొలువుదీరడం, తెలంగాణాలో కెసిఆర్, ఎపిలో చంద్రబాబు పాలనా పగ్గాలు చేపట్టడం తెలిసిందే. అనుకున్నట్లే నీటి పంపిణీ, విద్యుత్ పంపిణీ 2 రాష్ట్రాల మధ్య వాదోపవాదాలు, అనేకాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది విభజనకై నిత్యం జగడాలే. ఈ పూర్వరంగంలో 14వ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సుల కారణంగా ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇచ్చే ప్రసక్తే లేదని మోదీ ప్రభుత్వం స్పష్టం చేయడం వల్ల ఆంధ్రాలో అసంతృప్తి, ఆగ్రహం రగులుతున్నాయి. అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు వంటి రాయలసీమ జిల్లాలు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం వంటి ఉత్తరాంధ్ర వెనుకబడిన జిల్లాల సమగ్రాభివృద్ధికి బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటిస్తామని పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా పరిగణించి, నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం కేంద్రమే భరిస్తుందని యుపిఎ ప్రభుత్వం విభజన బిల్లులో హామీ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌కు తొలి ఏడాది ఏర్పడే 16 వేల కోట్లు లోటునూ భర్తీ చేస్తామనీ వాగ్దానం చేసింది. అయితే ఇవేవీ అమలుకాలేదు. 2014-15 ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31 లోగా 10 వేల కోట్లు నిధులు ఎపి ఖాతాలో జమఅవుతాయనీ కేంద్రమంత్రి వై.సుజనా చౌదరి హామీ ఇచ్చారు. అవేవీ అమలు కాలేదు. 2 రాష్ట్రాలలో ఎలాంటి ఉద్యోగ నియామకాలు జరగక యువత అసంతృప్తితో రగులుతోంది. ఇంజనీరింగ్ తదితర వృత్తి కళాశాలల్లో పట్టాలు తీసుకొన్న వారిలో 90 శాతం మంది ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలతో లేవని పరిశీలనలో తేలింది. నిజానికి ప్రత్యేక హోదా హామీ ఇచ్చింది కాంగ్రెస్ కాగా, పదేళ్ళు కావాలన్నది కమలనాథులే. ఈ పూర్వరంగంలో మేధావుల సంగతి అలా వుంచితే సామాన్య ప్రజలు హామీలపై ఆశలు పెట్టుకోకుండా ఎలా ఉంటారు. మన రాష్ట్రానికే చెందిన 14వ ఆర్థిక సంఘం ఛైర్మన్ వై.వి.రెడ్డిని శేషాంధ్ర దుస్థితిని గుర్తించి ప్రత్యేక సాయం ఆధారంగా సిఫార్సుచేయాలని చంద్రబాబు ప్రభుత్వం కోరినా ఫలితం లేకుండా పోయింది. 16 వేల కోట్లలోటు, ఆపై రైతులకు డ్వాక్రా సంఘాలకు రుణమాఫీ వంటి అలవిగాని హామీలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేయడానికి నానా తంటాలు పడడం, ఆ పై ప్రభుత్వం సిబ్బందికి 43 శాతం వేతనాల పెంపు ఇలా అన్నీ తడిసి మోపై శేషాంధ్రకు పెనుభారమై 'రుణాల ఊబి' లో కూరుకుపోయే దుస్థితి దాపురించింది. ఈ పూర్వరంగంలోనే వివిధ పార్టీలు నిరసనలు, ధర్నాలు చేపట్టాయి.

ప్రధాని నరేంద్రమోదీ ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు, సినీనటుడు పవన్‌కళ్యాణ్ ప్రభృతులు లోక్‌సభ ఎన్నికలకు ముందు సుడిగాలి పర్యటనలు జరిపి ఎన్నో హామీలిచ్చారు. ఢిల్లీ కంటే దివ్యమైన భవ్యమైన సుందర రాజధానిని శేషాంధ్రకు నిర్మాస్తామని, కట్టుబట్టలతో వున్న ఆంధ్రులకు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉదారంగా ఆర్థికసాయం అందిస్తామని ప్రధానిమోడీ ఇచ్చిన హామీలు అమలుకాలేదు. అలజడి రేగినప్పుడల్లా కొంతసాయం ప్రకటిస్తున్న కేంద్రం, శేషాంధ్ర అభివృద్ధికి సమగ్ర పథకాలను ఆదాయం, ఎక్సైజ్ వంటి పన్ను రాయితీలను

PDF Compressor Pro

ప్రకటించకుండా జాప్యం చేస్తోంది. ఫలితంగా పరిశ్రమల స్థాపనకు ఆసక్తితో ఉన్న వారు చొరవ చూపలేకపోతున్నారు.

ప్రత్యేక హోదా ఇస్తారా, ప్రత్యేక ప్యాకేజీలు, పన్ను రాయితీలిస్తారా అనేది కాదు. పేరేదైనా సమగ్ర విధానాన్ని కేంద్రం ప్రకటించాలి. అసలు ఇది అడగటమే తప్పున్నట్లు భావించడం సరికాదు. నిబంధనలు ఎవరి కోసం సరిహద్దు రాష్ట్రాలు ప్రాంతాలకు సహాయం విధివిధానాలు రాజకీయ రంగంలోనే ఉన్నాయి. బలవంతంగా విడగొట్టిన శేషాంధ్ర పరిస్థితి సంక్లిష్టం. ఆర్థిక సంక్షోభంలో కూరుకుంది. పార్టీలు తమ ఓటు బ్యాంకు రాజకీయాలు, సంకుచిత ప్రయోజనాల కోసం మౌనం వహించినపుడు సామాన్యులే సమర రంగంలో దూకుతారు. పవన్ కళ్యాణ్ నోరెత్తరు గనుక శివాజీ వంటి నటులు ఆమరణ దీక్షలు చేపట్టి కొంత కదలిచ్చారు. మరికొందరు మరోరకం నిరసనలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే కొందరు మేధావుల బృందం ఢిల్లీ వెళ్ళి మన ఎంపీలు, కేంద్రమంత్రులు, వివిధ జాతీయ పార్టీ నేతలను కలసి 'శేషాంధ్ర' కు న్యాయం చేయాల్సిందిగా 'మొర' పెట్టుకోవలసివచ్చింది. ఉద్యోగాలు లేక ఆగ్రహంతో వున్న విద్యార్థులు వెంకయ్య ఇంటి ముందు ధర్నాకు దిగారు. మేధావుల బృందం వెంకయ్యను కలుసుకొని ఎపి కి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేయగా తన వంతు కృషి చేస్తూనే పదేళ్ళు అధికారం నెరిపిన కాంగ్రెస్ ప్రత్యేక హోదా, ఇతర రాయితీలను బిల్లులో చేర్చకుండా మోసం చేసిందనే, మోదీ ప్రభుత్వాలు ఆంధ్రులకు న్యాయం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మంటే తానొకదే కాదనీ, మంత్రి మండలి నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. ఆ గుంపులో ఎవరో వెంకయ్యపై కోడిగుడ్లు, మన్ను విసరాలన్నా అందరూ క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. వెంకయ్య నాయుడు తన ఇంటి ముందు ధర్నా జరిగిందనే ఆవేదన ఉన్నా ఓపికగా అందరికీ పరిస్థితిని వివరించారు. ఢిల్లీ ఆంధ్రాభవన్‌లో జరిగిన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశంలోకి సైతం మేధావులు, జెఏసి ప్రతినిధులను సాదరంగా ఆహ్వానించి వారు చెప్పినవి విన్నారు. బాపట్ల ఎంపి, ప్రతినిధులలో ఒకరు వాగ్వాదానికి దిగి ఆరోపణలు చేసుకోవడంలో కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి శ్రీ అశోకగజపతిరాజు కొంత అసహనానికి గురయ్యారు. తాము ఎంతచేసినా మెప్పింకుండా పోలేరని ఆగ్రహించారు. 10 వేల కోట్ల రూపాయలు తెస్తామనే వాగ్దానం అమలు చేయించలేదని కేంద్రమంత్రిపై సుజనాచౌదరిని నిగ్గదీసినా ఆయన ప్రశాంతంగా విని సాదరంగా తాము చేస్తున్న కృషిని వివరించి ఆకట్టుకున్నారు. జె.సి. దివాకర్ రెడ్డి, మురళీమోహన్ ప్రభృతులు ఎంపీలు ప్రతినిధుల పట్ల ఎంతో అభిమానం వ్యక్తం చేసి, అభిప్రాయాలు చెప్పారని ప్రోత్సహించారు. సిపిఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి, సి.పి.ఎం. ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, జనతాదళ్ (యు) అధ్యక్షుడు శరద్‌యాదవ్‌లను కలుసుకొని ఎపి పరిస్థితిని వివరించగా కేంద్రం నుండి మెరుగైన సాయం వచ్చేలా తమ పార్టీల తరుపున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మేధావులు, జెఏసి బృందాలకే ఆత్మీయ చర్చలు జరిపారు. నిధులివ్వకుండా ప్రత్యేక హోదాల వల్ల వచ్చే ప్రయోజనం లేదని సీతారాం ఏచూరి అన్నారు. కేంద్ర పెట్రోలియం మంత్రి ధర్మేంధ్ర ప్రధాన్ అడిగిన దానికంటే ఎక్కువే సాయం చేస్తామన్నారు.

ఢిల్లీలో రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులు శ్రీ కంభంపాటి రామోహన్‌రావు, కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు కెవిపిరామచంద్రరావు, వైసిపి ఎంపి వై.విసుబ్బారెడ్డి ప్రభృతులు పార్లమెంటు స్ట్రీట్ పోలీసు స్టేషన్ లో నిర్బంధంలో వున్న ప్రతినిధి బృందం సభ్యులను కలిసి సంఘీభావం ప్రకటించి, కేంద్రం నుండి సాయం రాబట్టడానికి గట్టి ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రతినిధి బృందాలు పార్లమెంటుకు వెళ్ళినప్పుడు మన తెలంగాణా ఎంపీలు ప్రత్యేక హైకోర్టు కోసం లోక్‌సభలో గట్టి ఆందోళన చేసి ప్రభుత్వం నుండి సమాధానం రాబట్టడం కనిపించింది. ఎంపి నిమ్మల కృష్ణప్పకు వివరించబోతే ఆయన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. పోలవరం ప్రాజెక్టుకు ఏటా 4 వేల కోట్లు కేటాయించి నాలుగేళ్ళలో పూర్తి చేయాలని శ్రీ వెంకయ్యనాయుడు కోరగా, గత ఏడాది ఇచ్చిన డబ్బే ఖర్చు చేయలేదని చెప్పడం గమనార్హం. ఎపి ప్రభుత్వం ఎంత ఖర్చు చేస్తే అంత కేంద్రం వాపస్ ఇస్తుందని వెంకయ్య హామీ ఇచ్చారు. అయితే రాష్ట్రం వద్ద నిధులు లేవు. ఈ విషయమై చంద్రబాబు ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాల్సి ఉంది. రాజకీయ పార్టీలు కార్పోరేటీకరణ అయి, కుటుంబపాలన సాగిస్తూ, ధనవంతులు, బలవంతులు రాజ్యమేలుతున్న వేళ సామాన్యులు ఏదో రూపంలో తమ నిరసన వ్యక్తం చేస్తారు. అప్పుడు శివాజీ వంటి సత్యకాయలు, విద్యార్థి జెఏసి లు రగిలించే చిన్న ఆందోళన జ్వాల మహోగ్రరూపం ధరించి, మహా ధృవమై ప్రభుత్వాలనే తారుమారు చేయగలవు. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరమ్మ వంటి సామాన్యులే నిజాం నిరంకుశ దోపిడీ, రజాకార్ల అత్యాచారాలు, కొరలు దేశముఖాల వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పోరాడి అంత నిజాంను లొంగదీశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీ సంస్థలకు పాక్షిక వ్యాపార, రాజకీయ ప్రయోజనాలు, సోదాలు ఉండవచ్చు. సామాన్యులు, మేధావులు సమస్యలపై స్పందిస్తారు. రాజకీయ పాలనా వ్యవస్థపై పౌర సమాజం నిరంతర నిఘా వుంచితేనే ప్రజాస్వామ్యానికి మనుగడ. ఈ పోరాటంలో గడ్డిపరకలుగా భావించే సామాన్యునిపై బ్రహ్మాస్త్రమై అంతు తేలుస్తారని గుర్తించాలి.

కేంద్రం చిత్తశుద్ధితో కృషిచేస్తే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా 5 లక్షల కోట్లు ఎ.పి.కి కేటాయించే వీలుంది. మచిలీపట్నంలో లక్షకోట్లతో పెట్రో క్యాకర్ కర్మాగారం నెలకొల్పితే వేలాది మందికి ఉపాధి లభిస్తుంది. అనంతపురం జిల్లాలోని లేపాక్షి నాలెడ్జి హబ్‌లో 9000 ఎకరాల భూమి పరిశ్రమల స్థాపనకు సిద్ధంగా ఉంది. బెంగుళూరులో అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 70 కి.మీ. దూరంలో ఉన్న లేపాక్షి హబ్‌లో ప్రభుత్వ రంగ సంస్థలు స్థాపించాలి. ఎ.పి.కి వాగ్దానం చేసిన విద్యాసంస్థలన్నింటిని 2015-16లో ప్రారంభించాలి. కొత్తరాజధాని అమరావతి చుట్టూ 20 వేల కోట్ల రూపాయలతో రింగురోడ్డు నిర్మాణానికి, రాజధాని నగరానికి అనంతపురం, కర్నూలు నుండి నూతన రహదార్ల నిర్మాణం చేపట్టాలి. కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలి. వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు వెంటనే అమలుపరచాలి.

PDF Compressor Pro

# కమ్మ విద్యార్థినుల కల్పవల్లి కమ్మ జనసేవా సమితి

....సందిరెడ్డి శ్రీవిద్య

## కులమతాలకు అతీతంగా ప్రతిభగల గ్రామీణ పేద విద్యార్థినులకు ఉన్నత విద్య, ఆర్థిక చేయూత

**కాలం వేగంగా మారింది. అంత కంటే వేగంగా సామాజిక పరిస్థితులు, స్థితిగతులు మారాయి. స్త్రీ విద్య అవసరం గుర్తించబడింది. గ్రామీణ ప్రాంత పేద రైతులు, రైతు కూలీలు సైతం తమ ఆడ పిల్లలను చదివించుకోవాలనే తపన పెరిగింది. కానీ ఆర్థిక స్థోమత, ఆడ పిల్లలను చదువులకోసం పట్టణాలకు పంపగల ధైర్యాన్ని కలుగజేసే సామాజిక పరిస్థితులు గానీ నేటికి కూడా లేవనే చెప్పాలి. అది గమనించిన కొందరు పెద్దలు కమ్మ పేదవారింట జన్మించిన ఏ ఒక్క ఆడపడుచు వసతి గృహం లేమి కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదనే సదుద్దేశ్యంతో కమ్మజన సేవాసమితిని స్థాపించారు. దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రాజధానిగా వెలుగొందుతున్న గుంటూరు మహా నగరం నడిబొడ్డున బృందావన్ గార్డెన్ నందు ఒక ఎకరం విస్తీర్ణంలో సౌకర్యవంతమైన భవనాలు, ఆహ్లాదకరమైన వాతావరణంలో కమ్మ విద్యార్థినుల వసతి గృహం నిర్వహించబడుతున్నది. ఈ సమితి ఇప్పటి వరకూ కొన్ని వేల మంది విద్యార్థినులకు వసతి సౌకర్యాలు కల్పించింది. ఇక్కడ చదివి ప్రయోజకులైన వారు ఈ సంస్థ అభివృద్ధికి తమ వంతు సాయం అందిస్తున్నారు.**



గుంటూరు పట్టణంలో బాలుర వసతి గృహం 1919 నుండి పెద్దలు, దాతల సహకారంతో పనిచేయుచున్నది. ప్రస్తుతం అరండల్‌పేటలో వున్న ఈ హాస్టల్‌లో చదువుకొని ఎంతో మంది ఉన్నత స్థితికి చేరుకున్నారు.

ఇదే ప్రేరణతో స్త్రీ విద్య ప్రాముఖ్యతను గుర్తించి జిల్లా మారుమూల గ్రామాల నుండి వచ్చిన విద్యార్థినులకు వసతి గృహం అవసరమని గమనించి 23-04-1978 వ తేదీన కీ.శే. వాసిరెడ్డి వెంకయ్య చౌదరి గారి అధ్యక్షతన ఆనాడు హాజరైన 215 మంది సభ్యులు విద్యార్థినులను వసతి గృహం నిర్మాణమునకు తీర్మానం చేశారు. 12.05. 1975 న మన సమితి మొదటి అధ్యక్షులుగా వలివేటి నరసింహరావు రిజిష్టర్ చేశారు. తదుపరి ప్రస్తుతం వున్న ఎకరం స్థలసేకరణ చేసి లారీ యజమానుల సహకారంతో మెరక తోలారు. కీ.శే. డా॥ ముద్దన హనుమంతరావు, వాసిరెడ్డి రామారావు, కీ.శే. గురజాల సాంబశివరావు, కొత్తపల్లి రమేష్ కృష్ణచంద్ర, కీ.శే. కొర్రపాటి వెంకటనారాయణ, మోటూరి సత్యనారాయణ, పి.ఎల్. నారాయణ, అప్పటి పంచాయతీరాజ్ ఇ.ఇ. కుటుంబరావు, గత పాలకవర్గాలు సహాయ సహకారాలు అందించారు. సుమారు 5 సం॥లు అధ్యక్షునిగా పనిచేసిన నాగళ్ళ చలపతిరావు స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడారు. కారణాంతరాల వలన ఆశించిన అభివృద్ధి జరగలేదు. 1990 తరువాత స్థలమునకు ఇవ్వవలసిన

PDF Compressor Pro







దిగుబాటు పైకం చెల్లించి స్వంతం చేసుకున్నారు.

2003 వ సం॥లో పార్లమెంటు సభ్యులు వై.వి.రావు మరియు వారి మిత్రమండలి సభ్యులైన ఘంటా పున్నయ్య, పారుపల్లి నాగేశ్వరరావు, మైనేని రాంప్రసాద్, గోరంట్ల పున్నయ్య చౌదరి, వంకాయలపాటి బలరామకృష్ణయ్య, సామినేని కోటేశ్వరరావు, వడ్లమూడి నాగేంద్రం వంటి ఎంతోమంది ప్రముఖుల సహకారంతో వసతిగృహం అభివృద్ధికి నాంది పలికింది.

అప్పటి పరిస్థితుల్లో ముందుగా ఒక లైబ్రరీ రీడింగ్ రూమ్ గంటా పున్నారావు ఇచ్చిన రెండు లక్షల యాభైవేల రూపాయల విరాళంతో పాటువివిధ రంగముల నుండి సభ్యత్వ నిమిత్తం వసూలు చేసిన మొత్తంతో ప్రహరీ గోడ, ప్రస్తుతం వున్న జూనియర్ హాస్టల్ విభాగం క్రింద అంతస్తు నిర్మాణం సుమారు 9 సం॥లు అధ్యక్షులుగా పనిచేసిన డా॥ కె. బసవ పున్నయ్య, కార్యదర్శి ఎ.సి.హెచ్. సుబ్బారావు, కోశాధికారి కీ.శే. ఘంటా పున్నయ్య చౌదరిల సహకారంతో జరిగింది. తరువాత కీ.శే. ఘంటా పున్నయ్య చౌదరి అధ్యక్షులుగా, ఎ.సి.హెచ్. సుబ్బారావు కార్యదర్శిగా, వి. బలరామకృష్ణయ్య ఉపాధ్యక్షులుగా కార్యవర్గం ఏర్పాటు జరిగిన తదుపరి సమితి వేగవంతం అయ్యాయి.

2008వ సం॥ నుండి వంకాయల పాటి బలరామకృష్ణయ్య అధ్యక్షులుగా, అంబటి చినసుబ్బారావు కార్యదర్శిగా, సామినేని కోటేశ్వరరావు సంయుక్త కార్యదర్శిగా, గోరంట్ల పున్నయ్య చౌదరి కోశాధికారిగా మరియు పాలకవర్గ సభ్యుల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. డా॥ వినిత్‌చౌదరి కళావేదికను మార్పులు, చేర్పులతో క్రింది అంతస్తు సమావేశ మందిరం మరియు విద్యార్థినులు చదువుకొనుటకు ఒకటవ అంతస్తుపై 17 గదులు, రెండవ అంతస్తుపై 17 గదులు, 3వ అంతస్తుపై 17 గదులు, నాల్గవ అంతస్తుపై 4 గదులు, క్రింది అంతస్తు సమావేశ మందిరములో ఒక గదితో కలిపి మొత్తం 56 గదుల నిర్మాణం చుక్కపల్లి రమేష్ పర్యవేక్షణలో జరిగింది. షుమారు 425 మంది విద్యార్థినులకు అదనపు వసతి సౌకర్యం కల్పించబడింది. ఈ భవనమునకు సుమారు రెండు కోట్లు యాభైలక్షల రూపాయల ఖర్చు అయ్యింది. అంతేకాకుండా కిచెన్‌లో స్టీమ్ ఆధారిత నూతన పరికరాలను ఏర్పాటు చేయడం, పాత డైనింగ్ హాలు స్థానంలో నూతన డైనింగ్ హాలు 300 మంది ఒకేసారి కూర్చొని భోజనాలు చేసేందుకు వీలుగా ఏర్పాటుచేయడం, కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఖాళీస్థలంలో పార్కింగ్ టైల్స్ ఏర్పాటు

PDF Compressor Pro



చేయడమైనది.

2012వ సం॥లో ఏర్పాటైన నూతన పాలకవర్గంలో వంకాయలపాటి బలరామ కృష్ణయ్య అధ్యక్షులుగా, సామినేని కోటేశ్వరరావు కార్యదర్శిగా, గోరంట్ల పున్నయ్య చౌదరి కోశాధికారిగా మరియు పాలకవర్గ సభ్యుల సహకారంతో ఎన్నో అభివృద్ధిపనులు, విరాళాలను చేపట్టడం జరిగింది. (సుమారు రూ. 10 కోట్ల విలువ)

వడ్లమూడి నాగేంద్రం పర్యవేక్షణలో టెక్నికల్ బ్లాక్‌పై 9 గదుల నిర్మాణం కందిమళ్ళ శ్రీనివాసరావు భవనంపై 4వ అంతస్తులో 12 గదుల నిర్మాణాలు జరిగాయి.

○ రావి రామకృష్ణయ్య భవనంపై 4వ అంతస్తులో 13 గదుల నిర్మాణం జరిగింది.

○ ఉపకార వేతనాలు మూలనిధి 2 కోట్ల 15 లక్షల రూపాయలు సేకరించారు.

○ పది లక్షల రూపాయల వ్యయంతో పాత డైనింగ్ హాలు స్థానంలో నూతన డైనింగ్ హాలు నిర్మాణం చేశారు.

○ 15 లక్షల రూపాయల వ్యయంతో డిజిటల్ గ్రంధాలయంను ఏర్పాటుచేశారు.

○ దానశీలి కొమ్మాలపాటి శ్రీధర్ గారి నుండి రూ. 5 కోట్ల విలువ గల రెండు ఎకరముల భూమిని రిజిస్టర్ చేయించుకొనుట.

○ విద్యార్థినులకు 24 గంటలు విద్యుత్ అందుబాటులో వుంచేందుకు 125 కె.వి. జనరేటర్‌ను ఏర్పాటు చేశారు. విద్యుత్ కనెక్షన్‌ను హెచ్.టి. సర్వీసుగా మార్పు చేశారు.

○ కంప్యూటర్ ల్యాబ్‌కు అదనంగా 25 కంప్యూటర్లను సమకూర్చారు.

○ విద్యార్థినుల అవసరాల దృష్ట్యా క్యాంపస్‌లోనే జిరాక్స్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు.

○ ఆడిటోరియంలో సినిమాలు, సెమినార్స్ నిర్వహించుకొనుటకు వీలుగా అత్యాధునిక ప్రొజెక్టర్‌ను ఏర్పాటు చేశారు.

○ వసతి గృహం సముదాయంలోనే శ్రీ సరస్వతిదేవి, శ్రీ వినాయక మందిరాలను నిర్మాణం చేశారు.

భవిష్యత్తు కార్యక్రమాలు :

○ పార్లమెంటు సభ్యులు రాయపాటి సాంబశివరావు సహకారంతో పది లక్షల రూపాయల వ్యయంతో కంప్యూటర్ ల్యాబ్ విస్తరణ

○ దానశీల కొమ్మాలపాటి శ్రీధర్ గారిచ్చిన రెండు ఎకరముల భూమికి కాంపౌండు వాలు, గేటు, గ్రీనరీ, బోర్‌వెల్, ఇండోర్ ఆడిటోరియం లను దాతల సహకారంతో ఏర్పాటు చేయుట.

○ సమితి పెద్దలతో చర్చించి ఈ రెండు ఎకరముల భూమిలో బహుళార్ధ ప్రయోజన సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు విరాళములను సేకరించుట.

○ సోలార్ విద్యుదుత్పాదనకు విరాళాలు సేకరించుట.

### *సామాజిక సేవా కార్యక్రమాలు :*

కమ్మ జనసేవాసమితి కేవలం కమ్మ విద్యార్థినుల సంక్షేమమే కాకుండా కుల, మత రహితంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తూ పలువురి ప్రశంసలను పొందుతున్నారు.

○ డా॥ బి.యన్.రావు చౌదరి బృందంతో ఉచిత హోమియో క్లినిక్ ఏర్పాటు చేశారు.

○ విశాఖ హుద్ హుద్ తుఫాన్ సహాయార్థం 7 క్వింటాళ్ళ పులిహోర మరియు బట్టల పంపిణీ చేయడమైనది.

○ బృందావన్ గార్డెన్‌లోని వికలాంగుల వసతి గృహంలోని విద్యార్థులకు, బ్రాడీపేటలో షిరిడీ సాయి వికలాంగుల వసతి గృహంలోని విద్యార్థులకు కలిపి 220 రగ్గులను పంపిణీ చేశారు.

○ ఆంధ్ర మొదటి అంతర్ జిల్లాల వికలాంగుల

PDF Compressor Pro

టోర్నమెంట్ నిర్వహణకు 3 రోజుల పాటు ఉచిత భోజనాలు అందజేశారు.

ం కుల, మతాలకు అతీతంగా ప్రతిభ గల విద్యార్థినులకు రూ.5 వేల చొప్పున ఉపకారవేతనాలను అందజేస్తున్నారు.

### *భవన వివరాలు :*

గుంటూరు నగరం నడిబొడ్డున బృందావన్ గార్డెన్ నందు ఒక ఎకరం స్థలంలో నడపబడుతున్న కమ్మ జన సేవా సమితి విద్యార్థినుల వసతి గృహములో 4 బహుళ అంతస్థుల భవనాలు ఉన్నాయి. వీటికి వారి వారి ఆర్థిక, హార్థిక సహకారాన్ని బట్టి పేర్లును నామకరణం చేశారు.

*మండవ రమాదేవి, వెంకటరామయ్య (జూనియర్స్)*

1978లో తీర్మానం చేసిన గ్రామీణ విద్యార్థినుల వసతి గృహము కొరకు ఇంతకుముందే గ్రంథాలయ నిమిత్తం నిర్మించిన గంటా పున్నారావు గారి భవనమునకు మార్పులు చేసి ఉపయోగించుకొనుటకు నిర్ణయించడమైనది.

*రావి రామకృష్ణయ్య మెమోరియల్ (సీనియర్స్)*

రాష్ట్రంలో ప్రముఖ పారిశ్రామికవేత్త రేపల్లె తాలుకా, మంత్రివారిపాలెం గ్రామమునకు చెందిన క్రెబ్స్ బయోకెమికల్స్ సంస్థ అధిపతి ఒకప్పటి కమ్మ హాస్టల్ విద్యార్థి డా॥ ఆర్.టి. రవి తమ తండ్రి గారైన కీ.శే. రావి రామకృష్ణయ్య జ్ఞాపకార్థం ఇచ్చిన 20 లక్షల రూపాయల భూరి విరాళంతో (సీనియర్) బాలికల వసతి గృహం నిర్మాణం జరిగి 2004-05లో ప్రారంభించబడినది.

*కావూరి సంపూర్ణమ్మ వెంకటనారాయణ (టెక్నికల్)*

ముఖ్యదాతగా అప్పటికే ఒక గది నిర్మాణం నిమిత్తం లక్ష రూపాయలు విరాళము ఇచ్చిన కావూరి ప్రసాదరావు గారి కుటుంబ సభ్యులు ఇచ్చిన 10 లక్షల రూపాయల విరాళములతో నూతన వసతి గృహమునకు వారి తల్లిదండ్రుల పేరు పెట్టడం జరిగింది.

*కీ.శే. కనకమ్మ గారి కుమారుడు కందిమళ్ళ శ్రీనివాసరావు (టెక్నికల్)*

రాష్ట్ర టెక్స్‌టైల్స్ పరిశ్రమలో ఒకరైన అమరావతి టెక్స్‌టైల్స్ అధినేత కందిమళ్ళ





శ్రీనివాసరావు వారి తల్లి కీ.శే. కనకమ్మ గారి జ్ఞాపకార్థం ఈ భవన నిర్మాణ నిమిత్తం 20 లక్షల రూపాయలు యిచ్చినారు.

### *వసతి గృహ ప్రవేశ పద్ధతి :*

గుంటూరు నగరంలోని పరిసర కళాశాలలో ప్రవేశం పొందిన గ్రామీణ ప్రాంత కమ్మ విద్యార్థినులు మాత్రమే ప్రవేశమునకు అర్హులు. గుంటూరు నగరమునకు దగ్గరగా ఉన్న గ్రామాల నుండి వచ్చు విద్యార్థినులకు ప్రవేశం లేదు. అందుబాటులో ఉన్న 1400 సీట్లలో అన్ని కోర్సుల వారికి పేదరికం - ప్రతిభ ఆధారంగా ప్రవేశం కల్పించబడును. పూర్వవిద్యార్థినులకు 10 శాతం మార్కులు కలుపబడును. 2 లక్షల రూపాయల

PDF Compressor Pro



విరాళములు ఇచ్చిన దాతలు సిఫార్సు చేసిన విద్యార్థినికి 10 శాతం మార్కులు కలుపబడును. వారు ఫీజు మాత్రం అందరూ విద్యార్థినులు మాదిరిగానే చెల్లించవలెను.

*ఆర్థికసహాయం :*

ఆర్థిక స్థోమత లేక చదువు ఆగిపోతుందనుకునే పేద విద్యార్థినులు ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చును.

ఆవిధంగా వచ్చిన దరఖాస్తుల నుండి కమిటి వారు ప్రత్యేకంగా వారి తల్లిదండ్రులను విచారించి తగు ఆర్థిక సహకారం 5 వేల రూపాయల వరకూ చేసెదరు. తల్లి, తండ్రి ఇద్దరూ లేని ప్రతిభ గల నిరుపేద బాలికలకు హాస్టల్ ఫీజు మొత్తం చెల్లించేందుకు అనేకమంది దాతలు ఉన్నారు.

*ఆత్మీయ అతిథులు :*

వీలైనప్పుడు కొన్ని ప్రత్యేక సందర్భాలు, వార్షికోత్సవాల్లో రాష్ట్రంలోనే పేరెన్నికగన్న కమ్మ ప్రముఖులను ముఖ్య అతిథులుగా సమితికి ఆహ్వానించి వారిచే విద్యార్థినులకు సందేశాలు ఇప్పిస్తుంటారు. రాష్ట్రంలోని ఏ కమ్మ ప్రముఖులైనా కమ్మ జనసేవా సమితి మెట్లు ఎక్కని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఎంతో మంది ప్రవాసాంధ్రులు కూడా వసతి గృహం నిర్వహణ చూచి అబ్బురపడి తమ పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్నారు.

**డా॥ కొమ్మాలపాటి శ్రీధర్ :**



నిండుమనసుతో.. వదాన్య హృదయంతో జాతీయ రహదారిపై రూ.4కోట్ల విలువైన 2 ఎకరముల భూమిని కమ్మజన సేవా సమితి ఆధ్వర్యంలో బహుళార్థ ప్రయోజన సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు విరాళముగా ఇచ్చిన శుభతరుణంలో వారి హార్థిక సహృదయతకు అభినందనలు.

*ఫోన్ సౌకర్యం :*

వసతి గృహాల్లో ఫోను సదుపాయమును ఏర్పాటు చేయడమైనది. అయితే స్టడీ అవర్స్‌లో విద్యార్థినులకు అసౌకర్యం కలగకుండా ఉ ండుటకు గాను తల్లిదండ్రులకు నిర్ణీత సమయం నిర్ణయించడమైనది. మొత్తం 25 పే ఫోన్లను ఏర్పాటు చేశారు. అవి కూడా నిర్ణీత సమయంలోనే పనిచేసే విధంగా ఏర్పాటు చేశారు.

**శ్రీ చల్లా రాజేంద్రప్రసాద్ గారు**



కమ్మ హాస్టల్ మూలనిధి, భవన నిర్మాణం. ప్రతిభ గల నిరుపేద విద్యార్థినుల ఉపకార వేతనాల మంజూరుకు కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించిన తరుణంలో చల్లా రాజేంద్ర ప్రసాద్ - శాంతా ప్రసాద్ దంపతులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతాభినందనలు.

*మంచినీటి సౌకర్యం :*

హాస్టల్ విద్యార్థినులకు మంచినీటి సౌకర్యం కోసం సుమారు 50 వేల లీటర్ల సామర్థ్యం గల సంప్ నిర్మించడమైనది. అందుకోసం నీటిని సరఫరా చేసేందుకు వాటర్‌ట్యాంక్ కూడా వున్నది. స్వంతంగా మినరల్ వాటర్ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నారు.

*హోమియో క్లినిక్ :*

డాక్టర్ బి.యన్.రావు చౌదరి హోమియో డాక్టర్ గారి ఆధ్వర్యంలో వసతి గృహంలో ప్రతి బుధ, గురువారాల్లో సాయంత్రం 5 గంటల నుండి 9 గంటల వరకూ విద్యార్థినులకు, దాతలకు, సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు సమితి ద్వారా ఉచిత పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తున్నారు.

*క్రమశిక్షణ :*

వసతి గృహం ఆవరణలో విద్యార్థినులు సెల్‌ఫోన్‌ని కలిగియుండరాదు. అట్లు కలిగియున్నచో లేదా పట్టుబడినట్లయితే వారు కట్టిన ఫీజు రీఫండ్ చేయకుండా హాస్టల్ నుండి పంపించి వేయుదురు. హాస్టల్‌లోని తినుబండారాలు డైనింగ్ హాలు వరకే పరిమితం. బయటి నుండి ఎలాంటి ఆహార పదార్థాలను లోనికి అనుమతించరు. క్రమశిక్షణ విషయంలో ఎలాంటి రాజీ పడరు. హాస్టల్ నియమనిబంధనలను కఠినంగా అమలు పరుస్తారు. గత 10 సం॥ల అనుభవంతో వసతి గృహంలో విద్యార్థినులు నూటికి నూరు శాతం మంచి నడవడికతో కమ్మ జన సేవా సమితికి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకువస్తూ చక్కగా చదువుకుంటూ మంచి ఫలితాలను సాధిస్తున్నారు.

*ఫీజు వివరములు :* హాస్టల్‌లో ప్రవేశం

PDF Compressor Pro

పొందిన విద్యార్థినులు ఏడాదికి రూము మరియు ఎస్టాబ్లిష్మెంట్ ఛార్జీల క్రింద 20,000 రూపాయలు చెల్లించవలెను. జూన్ 1వ తేది నుండి మార్చి 31 వ తేది వరకూ విద్యా సంవత్సరంగా పరిగణించబడుతుంది. కౌన్సిలింగ్ ద్వారా వచ్చినవారు చేరిన నెల నుండి లెక్కించి ఏప్రియల్, మే నెలల్లో ఫీజు సర్దుబాటు చేస్తారు. కళాశాలలకు వెళ్ళేందుకు బస్సు సౌకర్యం కోసం ఎడాదికి వెయ్యి రూపాయలు, దోభి ఖర్చులకు 500 రూపాయలను చెల్లించవలెను.

*కోచింగ్ క్లాసులు :*

విద్యార్థినులు వివిధ రకాల కోర్సులు నేర్చుకునేందుకు ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు వెళ్ళకుండా హాస్టల్‌లోనే అన్ని రకాల కోచింగ్‌లు తీసుకొనేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. కంప్యూటర్, ఐ.సి.ఇ.టి. ఇంగ్లీషు లాంగ్వేజ్ తదితర కోర్సులను కోచింగ్ ఇప్పించడం ద్వారా విద్యార్థినులకు వ్యయం తగ్గడమే కాకుండా, సమయాన్ని ఆదా చేయవచ్చును.

నూతన వసతి గృహంలోని మొదటి అంతస్తులో కాట్రగడ్డ ఫౌండేషన్ వారి సహకారంతో కంప్యూటర్ సెంటర్‌ను నెలకొల్పారు. దీని ద్వారా విద్యార్థినులకు ఉచిత కంప్యూటర్ విద్య నేర్పబడును. హాస్టల్‌లో విద్యార్థినుల సౌకర్యార్థం ప్రత్యేక వ్యాయామ శాలను కూడా ఏర్పాటు చేశారు.

*దినచర్య మరియు భోజన వసతి :*

విద్యార్థినులందరూ ఉదయం 5 గంటలకే నిద్రలేవాలి. ఉదయం గం6-30 ని. నుండి 8 గంటల వరకూ అల్పాహారం. మధ్యాహ్నం గం.12-30 ని.ల నుండి 2 గంటల వరకూ భోజనం. సాయంత్రం గం.4-30 ని.ల నుండి 6 గంటల వరకూ అల్పాహారం. సాయంత్రం 6 గంటల నుండి 7.30 ని.ల వరకూ చదువుకొనుట. రాత్రి గం.7-30 ని. ల నుండి 8.30 ని.ల వరకూ భోజనం. రాత్రి గం.8-30 ని.ల నుండి 10 గంటల వరకూ చదువు కొనెదరు. పరిశుభ్రమైన పౌష్టికాహారం, పాలు, పెరుగు, గుడ్లు, నాన్‌వెజ్, తాజా కూరగాయలతో వండిన పుష్టికరమైన, సంపూర్ణమైన ఆహారం అందించబడును. వారంలో ఒక్కరోజు గుడ్లు, ఒకరోజు మాంసాహారం, రెండు పూటలా పెరుగు ఇవ్వబడుతుంది. ఇక్కడి భోజనం అమ్మచేతి వంటలా వుంటుంది.

## మానవ సేవ మాధవసేవ



**వంకాయలపాటి**
**బలరామకృష్ణయ్య** అధ్యక్షులు

మానవజన్మ మహోత్కృష్టమైనది. సామాజిక బాధ్యతను గుర్తెరిగి భగవంతుడు తమకిచ్చిన కాలంలోనూ, ధనంలోనూ కొంత భాగాన్ని తోటివారికి తోడ్పడం ద్వారా జన్మకు సార్థకత చేకూరుతుంది. 'మానవసేవ మాధవసేవ' గనుక సామాజిక సేవ ద్వారా భగవంతుని కూడా సేవించిన వారవుతారు. ఈ విషయాన్ని పెద్దలు ద్వారా పుణికిపుచ్చుకొన్నాను. ఇంట గెలిచి రచ్చగెలవాలని అందుకే ముందుగా నా కులస్తులైన పేద కమ్మ తల్లిదండ్రులకు నా మిత్రుల సహకారంతో కొంత చేయూత ఇవ్వదలిచాను. అందుకు వేదికగా కమ్మజనసేవా సమితి ఎన్నుకోవడం జరిగింది.

బాలికలు పెద్ద చదువులు చదివి తమ తల్లిదండ్రులకు చేయూతనిస్తూ ఆర్థికంగా మరొకరిపై ఆధారపడకుండా తమ కాళ్ళపై తాము నిలబడాలనే సంకల్పం పెరిగింది. అయితే కౌమార దశలోని పిల్లలను స్వేచ్ఛగా వదిలితే చెడు ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉంది. ఆ దశలో వారికి స్వేచ్ఛతో పాటు నిరంతర పర్యవేక్షణ అవసరం. అందుకే విద్యార్థినులను తల్లిలా లాలించి, తండ్రిలా దండించి, గురువులా బోధించే పర్యవేక్షకులున్న వసతిగృహం ఎంతో మేలు చేస్తుందని నా నమ్మకం.

కమ్మ బాలికలకు జరుగుతున్న సేవా కార్యక్రమాన్ని సామాజిక బాధ్యతగా భావించి మరింత మందికి సేవలు విస్తరింపచేయాలనే సత్సంకల్పంతో మా కార్యవర్గం వుందని తెలియజేస్తున్నాను.

## సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను



**సామినేని కోటేశ్వరరావు,** కార్యదర్శి

గుంటూరు పట్టణంలోని కమ్మ జనసేవా సమితికి కార్యదర్శిగా పనిచేసే అవకాశం లభించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. గతంలో కార్యవర్గ సభ్యునిగా 5 సంవత్సరాలు, సహాయ కార్యదర్శిగా 4 సంవత్సరాలు అభివృద్ధిలో భాగస్వామిని అయినందుకు ఆనందిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాల నుండి ఉన్నత విద్యను కొనసాగించడానికి వసతి గృహానికి వచ్చే కమ్మ వారి బాలికలకు సేవ చేయడం ఒక మహాధ్భాగ్యంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమం సఫలం కావడానికి కార్యవర్గ సభ్యుల సహకారం కీలకమైనది. ముఖ్యంగా వంకాయలపాటి బలరామకృష్ణయ్య అధ్యక్షులుగా తన పెద్దరికంతో పలు సమస్యలను సులభంగా పరిష్కరిస్తూ పట్టుదలతో అనుకొన్న లక్ష్యాలను సాధించగలుగుతున్నారు. అలాగే నాకు సహకరిస్తున్న ఇతర కార్యవర్గ సభ్యులందరికీ ధన్యవాదములు.

ఎవరి వ్యాపారాల్లో వారు తలమునకలుగా వుంటున్నప్పటికీ సాయంత్రానికి వసతి గృహ ప్రాంగణంలో అందరూ కలిసి అభివృద్ధి, దైనందిన కార్యకలాపాలను గురించి చర్చించుకొని బాధ్యతలు పంచుకోవడం, బాలికల పట్ల కుటుంబ పెద్దల వలె ప్రేమాభిమానాలను ప్రదర్శించడం ముదావహం. గత నాలుగైదు ఏళ్ళుగా ప్రవాసాంధ్రులు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి అత్యున్నతంగా ఎదిగి అమెరికాలో స్థిరపడినవారు ఇక్కడి విద్యార్థినులకు సహాయాన్ని విరాళాల రూపంలో ప్రకటించడం ప్రశంసనీయం.

PDF Compressor Pro

# బకింగ్ హామ్ కెనాల్‌కు పూర్వ వైభవం



.....సందిరెడ్డి కొండలరావు

కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొంతకాలంగా నదుల అనుసంధానంపై ప్రత్యేక దృష్టి సారించింది. అయితే అదే సమయంలో జల రవాణా అంశం తెరపైకి వచ్చింది. జలరవాణా అందుబాటులోకి వస్తే రవాణా వ్యయం నాల్గోవంతు తగ్గుతుందని నిపుణులు తేల్చారు. ఈ క్రమంలో దేశంలోని 101 నదులను అనుసంధానించి జలరవాణాకు ఉపయోగించుకునే బృహత్తర పథకానికి కేంద్రం రూపకల్పన చేసి పార్లమెంటు సమావేశాల్లో దీనికి సంబంధించిన బిల్లును కూడా సమర్పించింది.

జాతీయ జలమార్గాల అభివృద్ధిలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో వున్న బకింగ్ హామ్ కెనాల్‌ని ఆధునీకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రెండు శతాబ్దాల ఘనచరిత్ర గలిగిన బకింగ్ హామ్ కెనాల్‌కు మహర్దశ పట్టనున్నది.

PDF Compressor Pro



**బకింగ్ హామ్ కెనాల్ చరిత్ర :**

దేశ స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ వారి హయాంలో బంగళాఖాతానికి పడమర వైపున సమాంతరంగా జలరవాణా కొరకు బకింగ్ హామ్ కెనాల్‌ను నిర్మాణం చేపట్టడం జరిగింది. కెనాల్ నిర్మాణం పనులు 1806వ సం॥రంలో ప్రారంభం కాగా, మొదట్లో మద్రాసు నుండి ఎన్నూర్ వరకూ, ఆ తరువాత పులికాట్ సరస్సు వరకూ, అక్కడి నుండి దుగ్గిరాజు పట్నం, కృష్ణపట్నం, పెద్దగంజాం నుండి కాకినాడ వరకూ దశలవారీగా కాలువల నిర్మాణం చేపట్టి 1882వ సం॥లో పూర్తిచేశారు. అప్పటి మద్రాసు ప్రెసిడెన్షియల్ గవర్నర్ బకింగ్‌హామ్ ఈ కాలువను ప్రారంభించడంతో దానికి బకింగ్‌హామ్ కెనాల్ అని పేరు పెట్టారు.

కాకినాడ నుండి చెన్నై మీదుగా పాండిచ్చేరి వరకు మొత్తం 1095 కి.మీ. పొడవున కాలువ నిర్మాణం చేశారు. 32 మీటర్లు వెడల్పు 6 మీటర్లు లోతు, కాలువగట్లపై 5:1 నిష్పత్తితో ఏటవాలుగా వుండే విధంగా నిర్మాణం చేపట్టారు. రెండు రాష్ట్రాలలో గోదావరి, కృష్ణానదులపై బకింగ్ హామ్ కాలువ ప్రసిద్ధి పొందినప్పటికీ స్థానికంగా ఈ కాలువలను ఏలూరు కాలువ, కొమ్మమూరు కాలువ. బకింగ్‌హామ్ కాలువ వంటి అనేకపేర్లుతో పిలుస్తూ వచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పరిధిలో 895 కి.మీ, తమిళనాడు పరిధిలో 210 కి.మీ. పాండీచ్చేరి పరిధిలో 2 కి.మీ. దూరం కాలువ విస్తరించివుంది.

బకింగ్ హమ్ కెనాల్‌ను ఆనాటి ఇంజనీరింగ్ అధికారులు ఎంతో సాంకేతిక నైపుణ్యంతో జలరవాణా, పర్యావరణ, పర్యాటక రంగాన్ని వృద్ధి చేసేవిధంగా డిజైను చేసి నిర్మించారు. కాలువ మొత్తంలో 48 చోట్ల ప్రత్యేక లాకులను ఏర్పాటు చేశారు. రవాణా సరుకులు ఎత్తుకొని, దించుకొనేందుకు ప్రధానంగా 15 టెర్మినల్స్ నిర్మాణం చేశారు. అంతేకాకుండా సముద్రంలో నీరు ఆటు-పోటుల ద్వారా కాలువల్లోకి వచ్చి

| కాలువ పేరు | పొడవు కి.మీ. |
|---|---|
| కాకినాడ కెనాల్ | - 50 |
| ఏలూరు కెనాల్ | - 39 |
| కృష్ణానది పరివాహం | - 57 |
| గోదావరి నది సెక్షన్ | - 71 |
| కొమ్మమూరు కెనాల్ | - 113 |
| నార్త్ బకింగ్ హామ్‌కెనాల్ | - 316 |
| సౌత్ బకింగ్ హామ్ కెనాల్ | - 110 |
| పాండిచ్చేరి సెక్షన్ | - 22 |
| | 1095 కి.మీ. |

PDF Compressor Pro



ఎల్లప్పుడూ కాలువలో నీరు ప్రవహించే విధంగా రూపకల్పన చేశారు. వచ్చిన నీరు బయటకు వెళ్ళకుండా లాకుల విధానంతో ఎంతో పకడ్బందీగా నిర్మించారు. కాలువల్లో నీరు నియంత్రించేందుకు కాకినాడ కాలువపై 6 లాకులు, ఏలూరు కాలువపై ఒకటి, బకింగ్‌హామ్ కెనాల్‌పై 29 లాకులు, కృష్ణానదిపై ఒకటి, కృష్ణా ఏలూరు కాలువపై 4 లాకులు, కొమ్మమూరు కాలువపై 7 లాకులు మొత్తం 48 లాకులను ఏర్పాటు చేశారు.

**టెర్మినళ్ళు :**

కాకినాడ నుండి చెన్నై వరకూ పడవల ద్వారా రవాణా అయ్యే సరుకులను మార్గమధ్య ఎత్తుకొని, దించుకొనేందుకు ప్రధానంగా 15 టెర్మినల్స్‌ను ఏర్పాటు చేశారు. కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, కొత్తపట్నం, మైపాడు, దుగ్గరాజుపట్నం, ముక్త్యాల, ఎన్నోర్, ముత్తుకాడు, మరకనం, పుదుచ్చేరి, బద్రాచలం, వజీరాబాద్, విజయవాడ, తాడేపల్లిగూడెంలలో టర్మినల్స్ వున్నాయి. ఈ టెర్మినల్స్ పోర్టుకు అనుసంధానంగా వుంటాయి. టెర్మినల్స్ వద్ద సరుకులను నిల్వ చేసేందుకు గోదాములు, భోజనశాలలు, విశ్రాంతి గదులు వుండేవి.

అప్పట్లో కాకినాడ - చెన్నై మధ్య రోడ్డు రవాణా అంతగా లేకపోవడంతో సరుకుల రవాణాకు పూర్తిగా బకింగ్ హామ్ కెనాల్ ప్రధాన రవాణా సాధనంగా నిలిచింది. 1880 నుండి 1940వ సంవత్సరం వరకూ సరుకుల రవాణా వ్యవస్థ సమర్ధవంతంగా కొనసాగింది. ఈ కాలువలో పడవల ద్వారా ఏటా 11 మిలియన్ల టన్నుల సరుకులు రవాణా అయ్యేవి.

**వివిధ ప్రాంతాల నుండి సరుకుల రవాణా :**

కృష్ణానది (వజీరాబాద్ - విజయవాడ) కృష్ణానదీ సరిహద్దులో మాచర్ల ప్రాంతాల్లో విస్తారంగా సిమెంటు (ఎసిసి, ఆంధ్రా సిమెంటు, పార్థసారధి సిమెంట్స్, గౌతమి సిమెంట్) పరిశ్రమలు ఉన్నాయి. వీటికి కావాల్సిన ప్రధాన ముడిపదార్థం సున్నపురాయి. విశాఖపట్నం స్టీల్ ప్లాంటుకు కావలసిన ఐరన్‌ఓర్ రవాణా జరిగేది.

గోదావరి నది (భద్రాచలం-రాజమండ్రి) గోదావరి నదీ ప్రవాహం వెంబడి నిల్వ ఉన్న బొగ్గుగనులైన కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందుల నుండి బొగ్గు మరియు అటవీ ఉత్పత్తులు రవాణా జరుగుతాయి. అదేవిధంగా భద్రాచలం ప్రాంతంలో నెలకొన్న పేపరు మిల్లులకు కర్ర రవాణా (సుబాబుల్, జామాయిల్) మరియు గోదావరి జిల్లాల నుండి ప్రధానంగా ఎక్కువ సంఖ్యలో ధాన్యం, బియ్యం రవాణా జరిగేవి.

**కొమ్మమూరు-కాకినాడ కెనాల్ :**

కాకినాడ కాలువ నుండి ప్రధానంగా ఎరువులు, బొగ్గు, ఉప్పు, బియ్యం, సిమెంటు,

PDF Compressor Pro

ఫాస్పేట్ సరుకులు రవాణా జరుగుతాయి.

బకింగ్‌హామ్ కాలువ : బకింగ్‌హామ్ కాలువ ద్వారా ఉప్పు, బియ్యం, ఆహార వస్తువులు, ఎరువులు, మిరపకాయలు, పొగాకు, రొయ్యలు, చేపలు, గ్రానైట్, కూరగాయలు, కలప నిత్యం రవాణా అయ్యేవి.

**బకింగ్ హామ్ కెనాల్ వలన ప్రయోజనాలు – పర్యాటకం :**

కాలువలపై నిత్యం సరుకుల రవాణా జరుగుతున్నందు వలన కాలువ చుట్టుప్రక్కల గ్రామాల వారందరికీ నిత్యం సందడిగా ఉంటుంది. ఈ గ్రామాల్లో ప్రజల జీవన విధానం, సంస్కృతి భిన్నంగా ఉండేది. పెద్ద పడవులు, తెరచాపలు కట్టుకొని కాలువల ద్వారా ప్రయాణిస్తుంటాయి. కాలువలకు ఇరువైపులా పచ్చని పంట పోలాలు, కోనసీమ కొబ్బరిచెట్లు, గోదావరి పాపికొండలు, కాకినాడ మడ అడవులు చూసేందుకు ఎంతో ఆహ్లాదముగా పర్యాటకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అంతేకాకుండా వేలాది మందికి ఈ రవాణా ద్వారా ఉపాధి కలుగుతుంది.



**సునామీ, కరువు నుండి రక్షణ :**

డిసెంబరు 26న వచ్చిన సునామీ ఉపద్రవం నుండి ఆంధ్ర, తమిళనాడులోని వేలాది మంది ప్రజలు, మత్స్యకారులను బకింగ్‌హామ్ కాలువ రక్షించింది. పెద్దగంజాం నుండి చెన్నై వరకు సముద్రతీరంలో 310 కి.మీ. దూరం ఉన్న బకింగ్‌హామ్ కాలువ ఒక రక్షణ గోడగా నిలిచింది. సునామీ వలన వచ్చిన సముద్రపు నీరు కాలువలోకి వెళ్ళడం మరలా సునామీ వెళ్ళిన తరువాత కాలువల్లోని నీరు వెంటనే సముద్రంలోకి రావడం వలన గ్రామాలకు, పోర్టులకు, ప్రజలకు ఎలాంటి నష్టాలు జరగకుండా నివారించింది. అంతేకాకుండా 1867వ సంవత్సరంలో వచ్చిన విపరీత కరువు సమయంలో ఒరిస్సా నుండి కాకినాడ వరకూ 5 లక్షల బస్తాలు ఆహారపదార్థాలు, సరుకులను రవాణా చేసి త్వరితగతిని ప్రజలకు అందించడం వలన లక్షలాది మంది ప్రజలను కాపాడగలిగారు.

**రవాణా వ్యయం తక్కువ :**

ఎంతో తక్కువ ఖర్చుతో జలరవాణా ద్వారా సరుకులను రవాణా చేయవచ్చు. సరుకు రవాణాలో రైలుమార్గానికి 3 రూపాయలు, రోడ్డు మార్గం ద్వారా తరలిస్తే 4 రూపాయలు ఖర్చయ్యేచోట జలరవాణా కు కేవలం అర్ధరూపాయి మాత్రమే ఖర్చవుతుంది.

**కాలుష్యరహితం – ఇంధనం ఆదా :**

రైలు, రోడ్డు రవాణా మాదిరిగా జలరవాణా వలన ఎలాంటి కాలుష్యం వుండదు. నేడు పెరిగిపోతున్న పెట్రోల్, డీజిల్ ధరలు, మరో వైపు రోడ్డు నిర్మాణ వ్యయంలను నివారించవచ్చు. అంతేకాకుండా జలరవాణా



దెబ్బతిన్నాయి. జలరవాణా ద్వారా సరుకు రవాణాకు నెలల తరబడి సమయం పట్టడం, కాలువల్లో క్రమేపీ నీరు నిల్వ తగ్గడం, గాలి వీచడం తగ్గడం వంటి అనేక కారణాల వలన జలరవాణా తగ్గిపోయింది.

**ఆక్రమణ చెరలో బకింగ్ హామ్ కెనాల్**

కాకినాడ నుండి చెన్నై వరకు వున్న బకింగ్‌హామ్ కెనాల్‌లో నేడు జలరవాణా పూర్తిగా నిలిచిపోవడంతో నేడు ఎక్కువ భాగం ఆక్రమణలకు గురైంది. కొంతమంది కాలువను ఆక్రమించి రొయ్యల చెరువులు యధేచ్ఛగా సాగుచేస్తుంటే, మరికొన్ని ప్రాంతాల్లో ఉప్పుకొఠారులను సాగుచేసి లబ్ధి పొందుతున్నారు. కొంతమంది నేరుగా ఆవాసాలను ఏర్పాటు చేసుకొని నివాసమే వుంటున్నారు. కాలువగట్లే హద్దులుగా చేసుకొని సాగుచేస్తున్న రొయ్యల చెరువులు మురికినీరుకు నిలయమైంది. 300 అడుగుల వెడల్పు గల కాలువ నేడు కొన్ని చోట్ల కనీసం 50 అడుగులు కూడా లేకుండా పోయింది. రొయ్యల చెరువుల వల్లన పూర్తి కాలుష్యమేర్పడింది. 6 మీటర్లు వుండవలసిన కాలువ లోతు నేడు పూడిక ఏర్పడి కనీసం కొన్నిచోట్ల రెండు మీటర్ల లోతు కూడా లేకుండా పోయింది. కాలువ మొత్తం చిల్ల చెట్లతో కుంచించుకుపోయింది. కాలువలపై రాకపోకలకు అనేక చోట్ల తక్కువ ఎత్తుతో బ్రిడ్జిల నిర్మాణాలు జరిగాయి.

**చరిత్ర పునరావృతం – బకింగ్ హామ్‌కు పూర్వవైభవం :**

కేంద్ర ప్రభుత్వం జలరవాణా

PDF Compressor Pro

ప్రాధాన్యతలను గుర్తించి వాటిని అభివృద్ధి చేసేందుకు ముందుకు రావడంతో బకింగ్‌హామ్ కెనాల్‌కు పూర్వ వైభవం రానున్నది. గత యు.పి.ఎ. ప్రభుత్వ హయాంలోనే బకింగ్‌హామ్ కాలువను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. కానీ సర్వేలు, సమీక్షలతోనే కాలం చెల్లింది. కేంద్రంలో బి.జె.పి. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కాలువను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. కాకినాడ నుండి చెన్నై మీదుగా పాండిచ్చేరి వరకూ గల 1078 కి.మీ. మేర ఉన్న కాలువను తిరిగి జలరవాణాకు అనుకూలంగా మలిచే విధంగా కసరత్తు ప్రారంభించారు. ఈ కాలువ సముద్రతీరానికి, రైలు, రోడ్డు మార్గానికి సమాంతరంగా ఉన్నందువలన అన్ని పట్టణాల నుండి ఎగుమతులు దిగుమతులకు ఈ కాలువ అనుకూలంగా భావిస్తున్నారు. కాలువ పునర్‌నిర్మాణ పనులను కేంద్రప్రభుత్వం నేషనల్ వాటర్ వేస్ సంస్థకు అప్పజెప్పింది.

**నేషనల్ వాటర్ వే- 4 :**

ఆంధ్రా, తమిళనాడు, పాండిచ్చేరి పరిధిలో 1095 కి.మీ. గల బకింగ్‌హామ్ కెనాల్ జలమార్గాన్ని పునరుద్ధరించే బాధ్యతను ప్రభుత్వం 2008లో నేషనల్ వాటర్‌వే-4కు అప్పజెప్పింది. కాలువ పునర్‌నిర్మాణానికి 2002 సం॥రం అంచనాల ప్రకారం కి.మీ. 0.5 కోట్లుగా మొత్తం 542 కోట్లు రూపాయలు వ్యయం అవుతుందని అంచనా తయారుచేశారు. తరువాత 2008 సం॥లో సవరించిన అంచనాల ప్రకారం 1442 కోట్ల రూపాయల వ్యయం కాగలదని అధికారులు నిర్ధారించారు. ప్రస్తుత అంచనాల ప్రకారం 5 వేల కోట్లు అవసరమవుతాయి. తమిళనాడులో కాలువ పునరుద్ధరణ పనులు కూడా ప్రారంభమయ్యాయి.

ఆంధ్రప్రదేశ్‌లో కూడా త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. దీని ప్రకారం ముందుగా కాలువల సరిహద్దుల మొత్తాన్ని సర్వేచేసి, ఆక్రమణలను పూర్తిగా తొలగిస్తారు. కాలువ నిర్ణీత నమూనా ప్రకారం వెయ్యి టన్నుల సామర్థ్యం గల నౌకలు ప్రయాణించేందుకు వీలుగా 32 మీటర్ల వెడల్పు, 6 మీటర్ల లోతులో గట్లను గట్టిపరుస్తారు. మొదటి దశలో కాలువను కాకినాడ పోర్టు, కృష్ణపట్నం పోర్టు, చెన్నై పోర్టులకు అనుసంధానం చేయనున్నారు.

కాలువ పొడవునా వున్న మొత్తం 48 లాకులను పూర్తిగా పునఃనిర్మిస్తారు. నావిగేషన్ సిస్టం, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన అన్ని చోట్ల బ్రిడ్జిలు, రోడ్లు నిర్మాణం చేస్తారు. సరుకుల ఎగుమతి, దిగుమతి కేంద్రాలైన 15 టెర్మినల్స్‌ను పూర్తిగా ఆధునీకరిస్తారు. అందుకోసం తమిళనాడులో



PDF Compressor Pro

300 హెక్టారులో, ఆంధ్రప్రదేశ్‌లో 1382 హెక్టార్లు, పాండిచ్చేరిలో 27 హెక్టార్లు భూమిని సేకరించనున్నారు. భూ సేకరణ కోసం 391 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు.

భద్రాచలం, జగన్నాథపురం, ఏలూరు, విజయవాడ, యన్.హెచ్-5 ప్రకాశం రోడ్డు, మనాలి హై రోడ్డు, యస్.హెచ్ 104 రోడ్డు, బేసిన్ రైల్వే బ్రిడ్జి, పొన్నామలై హై రోడ్డు, ఈస్ట్‌కోస్ట్ రోడ్డు, కనగశెట్టిపులం వద్ద నూతనంగా బ్రిడ్జిలను నిర్మాణం చేయనున్నారు. బకింగ్ హామ్ కెనాల్ మొత్తాన్ని పూర్తిగా ఆధునికరించేందుకు 7 సం॥లు వ్యవధిగా నిర్ణయించారు. తద్వారా ఏడాదికి 11 మిలియన్ టన్నుల సరుకుల రవాణాకు అవకాశం ఏర్పడి బకింగ్ హామ్ కెనాల్‌కు పూర్వవైభవం ఏర్పడనున్నది.

**తెలంగాణా నుండి తమిళనాడు వరకూ వయా బకింగ్ హామ్ కెనాల్ :**

గోదావరి నదిని కూడా జలరవాణాకు ఉపయోగించుకోవాలని కేంద్రం భావిస్తుంది. బకింగ్ హామ్ కాలువను గోదావరి నదితో అనుసంధానించడం ద్వారా తెలంగాణా లోని బాసర నుండి తమిళనాడు రాజధాని చెన్నై వరకూ జలరవాణా మార్గాన్ని ఏర్పాటు చేసే బృహత్తర ప్రణాళిక రూపొందిస్తుంది. దీంతో ఆంధ్ర ప్రదేశ్‌లోని కాకినాడ, కృష్ణపట్నం, నిజాంపట్నం, దుగ్గరాజుపట్నం ఓడరేవులతో తెలంగాణా అనుసంధాన మవుతుంది. ఈ ప్రాజెక్టు సాకారమైతే ఇప్పటివరకూ రైలు, రోడ్డు మార్గాల ద్వారా రవాణా అవుతున్న బొగ్గు, సిమెంట్, ఉక్కుతో పాటు నిత్యావసర వస్తువులు ఈ నదీ మార్గం ద్వారా తక్కువ వ్యయంతో రవాణా చేయవచ్చు. గోదావరిపై ధవళేశ్వరం బ్యారేజి నుంచి కృష్ణా కెనాల్ ద్వారా కృష్ణా బ్యారేజిలోకి, అక్కడి నుండి కొమ్మమూరు కెనాల్ ద్వారా బకింగ్ హామ్ కెనాల్‌తో అనుసంధానిస్తారు.

**ప్రాజెక్టులకు నావిగేషన్ డిజైన్ :**

గోదావరిలో నౌకలు వెళ్ళాలంటే మధ్యలో ఎలాంటి అడ్డంకులు వుండకూడదు. భారీ ప్రాజెక్టులు, వంతెనలు నిర్మిస్తే నౌకలు వెళ్ళేందుకు మార్గం కోసం ప్రత్యేక ఏర్పాటు చేయవలసి ఉంటుంది.



PDF Compressor Pro

దీనిపై కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు ప్రత్యేక ఆదేశాల జారీ చేసింది. గోదావరిపై నిర్మించే ప్రాజెక్టులు, వంతెనలకు ఇలాంటి వెసులుబాటు కల్పించేలా డిజైన్లు మార్చుకోవాలని సూచించింది. ఫలితంగా ఇప్పటికే నమూనా సిద్ధమైన పోలవరం డిజైన్ మార్చవలసి ఉంది. ఇక తెలంగాణాలోను, దుమ్ముగూడెం, వెల్లంపల్లి, కంతనపల్లి, ప్రాజెక్టులకు కూడా ఆ తరహాలోనే డిజైన్లు మార్చవలసి ఉంది. భద్రాచలం వద్ద గోదావరి పై నిర్మించబోతున్న వంతెనను కూడా దీనికి తగ్గట్టుగా రూపొందిస్తున్నారు.

**నదిలో ప్రత్యేక కాలువ :**

రవాణా నౌకలు వెళ్ళాలంటే నిర్ధారిత పరిమాణంలో నదిలో నీరు ఉండాలి. ఎండాకాలంలో చాలా చోట్ల ఇసుక దిబ్బలు తేలి వుంటాయి. దీంతో గోదావరి నదిలో ఒక ప్రక్కన నిర్ధారిత పరిమాణంలో ప్రత్యేక కాలువను ఏర్పాటుచేస్తారు. దీనికి అక్కడక్కడా గేట్లు బిగిస్తారు. అందులో నిరంతరం నిర్ధారిత పరిమాణంలో నీటి నిల్వ ఉండేలా ఏర్పాటు చేస్తారు. నౌక వెళ్ళగానే గేట్లు మూసి నీటి నిల్వను నియంత్రిస్తారు.







PDF Compressor Pro

# అజరామరం ... అమరావతి

కృష్ణమ్మ పరవళ్లకు పులకరించిన నేల... అమరేశ్వరుని పుణ్యక్షేత్రంగా, శాతవాహనుల తొలి రాజధానిగా... గౌతమ బుద్ధుడు నడియాడిన పవిత్ర స్థలంగా మహాయాన బౌద్ధ సిద్ధాంతానికి నెలవుగా.. భారతీయ శిల్పకళాసంపద, సౌందర్య విలాసాలకు నెలవుగా, వీరోచిత యుద్ధవ్యూహాలకు కేంద్రంగా... ఒక్క మాటలో చెప్పాలంటే స్వర్గలోకాధిపతి దేవేంద్రుడు కొలువై ఉండే ఇంద్రలోకానికి ఏ మాత్రం తీసిపోని చందంగా సిరిసంపదలతో తులతూగిన నగరం అమరావతి. ఇంతటి ప్రాభవమున్న ప్రాంతం కాలగమనంలో రూపురేకలు కోల్పోయినా, పంచరామక్షేత్రంగా భక్తుల పూజలు అందుకుంటూ తరతరాల ఘనచరిత్రను గుర్తు చేస్తూనే ఉంది. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగ గుంటూరు జిల్లా తుళ్లూరు ప్రాంతానికి 'అమరావతి' గా ప్రభుత్వం నామకరణం చేసింది. దీంతో ఇది ఇక్కడి రాజకీయ, చరిత్ర, పురావస్తు శాస్త్ర, పర్యాటక, ఆధ్యాత్మిక వాదుల్లో చర్చనీయాంశమైంది. అమరావతి పూర్వవైభవం గురించి, బౌద్ధమత ప్రచారం, కాలచక్ర ఉత్సవాల గురించి, అమరావతిలో వెలసిన అమరేశ్వర ఆలయంను గురించి తెలుసుకుందాం.

అమరలింగేశ్వరస్వామి (శివుడు) పుణ్యక్షేత్రం కృష్ణానదీ తీరాన అమరావతి పట్టణంలో ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లోని పంచారామాలలో ఇది ఒకటి. వందల సం॥రాల నుండి ఎంతోమంది రాజులు తరతరాలుగా ఈ స్వామి వారిని దర్శించుకొని తరించారనడానికి అనేక ఆధారాలు ఉన్నాయి. కన్నడాంధ్రా ప్రభువులైన శ్రీకృష్ణదేవరాయలు అమరావతిని సందర్శించి ఇక్కడ అమరేశ్వరునికి నైవేద్య మహాపూజలు





PDF Compressor Pro

మసక చీకట్లను చీల్చుకుంటూ భానోదయ కిరణాలు పుడమితల్లిని తాకుతున్నాయి. ధాన్యకటక నగరం నాలుగో జాము ముగియక ముందే నిద్రలేచింది. వీధుల్లో పురజనసంచారం మొదలైంది. పక్కనే ఉన్న కృష్ణానది రేవులో అభిషేక జలం అందుకున్న పండితులు వేదమంత్రోచ్చారణలతో అమరలింగేశ్వర ఆలయ ప్రవేశం జరుపుతున్నారు. పంచారామ క్షేత్రంలో మంగళవాయిద్యాల భేరి ధ్వనుల నడుమ వేదపండితుల సుప్రభాత సేవలు ప్రారంభమయ్యాయి. తెల్లవారకముందే మంగళస్నానాలాచరించిన పుర పడతులు సంప్రదాయ బద్ధంగా ముస్తాబై గుంపులు గుంపులుగా దైవ దర్శనానికి వెళ్తున్నారు. పురవీధుల్లో ఇరువైపులా ఏర్పాటు చేసిన రకరకాల అంగళ్లలో వ్యాపారుల కోలాహలం మొదలైంది. రాశులుగా పోసిన రత్నాలు, మాణిక్యాలు, మరకత మణిభూషితాల ఆభరణాలు. మరో పక్క ఆహారధాన్యాలు, అలంకృత వస్తువులు, దుస్తులు... సుందరశోభిత నగరంగా వాసికెక్కిన ధాన్యకటకం వీధుల నిండి ప్రతిరోజూ పండుగ సందడే. వేల సంవత్సరాల క్రిందట అమరావతి నగర వైభవమిది.

నిర్వహించినట్లు, పెదమద్దూర్ గ్రామవంటభూములను ఆలయానికి దానమిచ్చినట్లుగా ఇక్కడున్న రాజశాసనమును బట్టి తెలుస్తుంది. కొండవీటి రెడ్డి రాజులపై విజయానంతరం 1517లో చారిత్రక ప్రాంతం కృష్ణాతీరమైన అమరావతిని దర్శించిన కృష్ణదేవరాయలు ఇక్కడ తులాభారం తూగారు. తన బరువుతో సమానమైన బంగారాన్ని పేదలకు పంచినట్లుగా శాసనంలో వుంది. అందుకు గుర్తుగా రాయలు నిర్మించిన తులామండపం, దాని ముందు వేయించిన శిలాశాసనం నేటికీ ఇక్కడ చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఆలయంలో దక్షిణ రెండో ప్రాకారంలో ఈ మండపం ఉంది. నేడు అమరావతి అమరేశ్వరునిగా కొలువందుకుంటున్న నాడు ధరణికోట అమరేశ్వరస్వామి గా వెలుగొందినాడని ఈ శాసనం ద్వారా తెలుస్తోంది. శ్రీకృష్ణదేవరాయలు తన భార్య చిన్నాదేవి చేత కృష్ణవేణి తీరాన రత్నధేనుమహాదానం తిరుమలదేవి చేత సప్తసాగర మహాదానం చేయించినట్లుగా ఇందులో రాసివుంది.

**స్థల పురాణం :** పురాణగాధల ప్రకారం పరమశివుని వరప్రభావంతో అమృత లింగాన్ని మెడలో ధరించిన సైన్యాధిపతిగా దేవతలు తారకాసురునిపై యుద్ధం చేసే క్రమంలో కుమారస్వామి విసిరిన ఆయుధం తగిలి తారకాసురుని కంఠంలోని అమృతలింగం 5 ముక్కలై భూమిపై నున్న 5 చోట్ల అవశేషలింగాలుగా పడ్డాయి. వీటిలో ప్రధానమైన ముక్కపడినచోట అమరలోకాధిపతి దేవేంద్రుడు శివలింగాన్ని ప్రతిష్ఠించడంతో ఇక్కడి ప్రాంతానికి అమరావతి అనే పేరు వచ్చింది. దేవతల గురువు బృహస్పతి ఆదేశం మేరకు అప్పట్లో ఈ శివలింగం చుట్టూ పరివార దేవతలను ప్రతిష్ఠించాడని, అమరుల నివాస ప్రాంతంగా మారినందున ఈ ప్రాంతానికి అమరావతి అని పేరు వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి.



గర్భాలయంలో 15 అడుగుల ఎత్తుతో పొడవుగా ఉన్న మహాశివలింగం దంతం రంగులో వుంటుంది. ఈ శివలింగం అంతకంతకూ పెరుగుతూ ఉండడంతో తలపై మేకు కొట్టినట్లు చెబుతారు. అందుకు సంబంధించిన ఆనవాళ్ళు కూడా కనిపిస్తూ ఉండడం విశేషం. ప్రతి ఏటా విజయదశమి రోజున మహాశివరాత్రి రోజున ఇక్కడ స్వామి వారికి, అమ్మవారికి అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం జరుగుతుంది. చాముండికా సమేతుడైన అమరేశ్వరుడు ఇక్కడ నిత్యం పూజలందుకుంటాడు. ఇక్కడ స్వామి వారు త్రిగుణాలకు అతీతుడు అనే భావాన్ని ఆవిష్కరించే విధంగా మూడు ప్రాకారాలతో ఆలయం కనువిందుచేస్తుంటుంది. మొదటి ప్రాకారంలో ప్రణలేశ్వరుడు, జ్వాలాముఖిదేవి కనిపిస్తారు. మధ్య ప్రాకారంలో వినాయకుడు,

PDF Compressor Pro



కాలభైరవుడు, కుమారస్వామి, ఆంజనేయస్వామి వుంటారు. ధ్వజస్తంభం దగ్గర సూర్యభగవానుడు ప్రతిష్ఠితమై ఉన్నాడు. 1980లో జరిగిన పుష్కరాల సమయంలో అమరావతిలో పెద్దఎత్తున ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టారు. ప్రస్తుతం మనం చూస్తున్న



విశాలమైన ఆలయ ద్వారం, ఎత్తైన గాలిగోపురం గతంలో చిన్నవిగా ఉండేవి. వాటిని మొత్తం విచ్ఛిన్నం చేసి కొత్త నిర్మాణాల కోసం లోతుగా పునాదులు తీయబడ్డాయి. ఈ త్రవ్వకాల్లో బౌద్ధ సంస్కృతికి చెందిన పాలరాతి శిల్పాలు అనేకం లభించాయి. ప్రస్తుతం మ్యూజియంలో కనిపిస్తున్న నంది ఈ త్రవ్వకాల్లో లభించిందే. అలాగే మరికొన్ని చిన్న శిల్పాలు కూడా లభించాయి.

**వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు :**

వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు అమరావతి సంస్థాన్ పాలకుడు. 1791 ఏప్రిల్ 20న జగ్గన్న, అచ్చమ్మ దంపతులకు జన్మించాడు. ఆయన పాలన కాలంలో చెంచులు గ్రామాల పైబడి దోచుకుంటూ ఉండేవారు. ఈ దోపిడీలను అరికట్టడానికి ఆయన 150 మంది చెంచు నాయకులను ఆహ్వానించి వారిని మట్టుపెట్టించారు. ఈ సంఘటనను 'అటు నుంచి కొట్టుకు రండి' అన్న అమరావతి కథలో చక్కగా వివరించబడింది. ఈ సంఘటన జరిగిన గ్రామం పేరు నరుకూళ్ళపాడుగా మారింది. దానితో ప్రజలకు దోపిడీల బెడద తగ్గినా, ఆయన అశాంతికి లోనై పాప పరిహారార్థం అనేక దేవాలయాలను కట్టించారు. అందులో భాగంగా అమరావతిలోని అమరలింగేశ్వరస్వామి గుడిని పునరుద్ధించారు. 1807-09 లో మంగళగిరి స్వామి దేవాలయానికి 11 అంతస్తుల గాలిగోపురం నిర్మింపజేశాడు. ఆయన తండ్రి జగ్గన్న పేరుమీదనే బేతవోలు అనే గ్రామం పేరును జగ్గయ్య పేటగా మార్చాడు. వేంకటాద్రినాయుడు 1817 ఆగష్టు 17న మరణించారు. సుప్రసిద్ధులైన శిల్పాచార్యులను రప్పించి అమరావతి గుడి చుట్టూ నూతన నగరాన్ని నిర్మించాడు. అన్ని వర్ణాల ప్రజలు సుఖంగా నివసించేందుకు వీలుగా వీధులు, బ్రాహ్మణులకు మట్టి మేడలు, ఏనుగులు, అశ్వాలకు ప్రత్యేక శాలలు నిర్మించారు. అమరేశ్వరు ఆలయాన్ని పునరుద్ధరించి సుందర ఆలయంగా నిర్మించారు. స్వామి వారి ఆలయానికి నలువైపులా కాళహస్తీశ్వర, మల్లికేశ్వరాది లింగ ప్రతిష్టలు జరిపించారు.

PDF Compressor Pro

మొత్తం552 గ్రామాలను తమ ఏటుబడిలోకి తెచ్చుకొన్న రాజావాసిరెడ్డి అమరావతికి ఎగువన కృష్ణాతీరంలో ఎన్నో వైష్ణవాలయాలను నిర్మించి వాసికెక్కారు.

**బౌద్ధుల పుణ్యక్షేత్రం :**

ప్రపంచవ్యాప్తంగా టిబెట్, భూటాన్, మలేషియా, శ్రీలంక, యూరప్ తదితర 80 దేశాల బౌద్ధులు అమరావతిని సొంత ప్రాంతంగా భావిస్తారు. గౌతమ బుద్ధుడు బోధివృక్షం క్రింద జ్ఞానోదయం అయిన నెలరోజుల్లోనే సుధర్మరాజు కోరిక మేరకు మొదటి కాలచక్ర మండపాన్ని అమరావతికి జంటనగరమైన ధరణికోటలోనే ఏర్పాటుచేసినట్లు చరిత్ర చెబుతుంది. బుద్ధుడి జీవితకాలం నుండి 14వ శతాబ్దం వరకూ ఈ ప్రాంతంలో బౌద్ధమతం వ్యాప్తి చెందిందని ప్రతీతి. ముఖ్యంగా శాతవాహన కాలంలో బౌద్ధమతానికి ఇక్కడ విశేష ఆదరణ లభించింది. ఆచార్య నాగార్జునుడు బౌద్ధానికి విశేష ప్రాచుర్యం కల్పించారు. అశోకుని కాలంలో బుద్ధుని ధాతువులు ఇక్కడే భద్రపరచి



మహాచైతన్యాన్ని నిర్మించారని, కొంతమంది బౌద్ధులు ఇక్కడికి వచ్చి ధర్మ ప్రచారం చేశారని చరిత్రకారులు చెప్తుంటారు. దీని వలనే 2006లో కాలచక్ర మహాసభలు ఇక్కడ జరిగాయి. బౌద్ధులు తమ జీవిత కాలంలో ఒక్కసారైనా ఈ ప్రాంతానికి రావాలని, ఇక్కడి స్థూపాలను, చారిత్రక ఆనవాళ్ళను



PDF Compressor Pro



దర్శించుకోవాలని భావిస్తారు.

2006వ సం॥లో అమరావతి కాలచక్ర ఉత్సవాలు మరోసారి ఇక్కడి ప్రాంతానికి విశేషమైన గుర్తింపు తెచ్చాయి. బౌద్ధ ధర్మ ప్రచారకులు, అంతర్జాతీయ బుద్ధిజం ప్రాజెక్టు గురువు దలైలామా నేతృత్వంలో అమరావతి కేంద్రంగా 6 రోజులపాటు కాలచక్ర ఉత్సవాలు జరిగాయి. అప్పట్లో 12 దేశాలకు చెందిన సుమారు 4 వేల మంది బౌద్ధ బిక్షువులు అమరావతి చేరుకొని తాంత్రిక పూజల్లో పాల్గొన్నారు.

**ధ్యానబుద్ధ ప్రాజెక్టు :**

కాలచక్ర మహోత్సవాలు సందర్భంగా అమరావతిలో 125 అడుగుల ఎత్తులో భారీ బుద్ధుని విగ్రహాన్ని నిర్మిస్తున్నారు. అమరావతి మహాస్థూపాన్ని పోలి వుండే ఈ ధ్యానబుద్ధ విగ్రహ నిర్మాణం 90 శాతం పూర్తయ్యింది. నిత్యం వందలాది మంది దీనిని సందర్శిస్తున్నారు. ప్రఖ్యాత చరిత్రకారుడు శిల్పి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ రూ.3 కోట్లు ఖర్చయ్యాయి. లైబ్రరీ, క్యాంటీన్, మరుగుదొడ్ల నిర్మాణాలు జరగవలసి ఉంది. పెయింటింగ్ పనులు పూర్తి చేయాలి. రాత్రి వేళ సందర్శకుల కోసం ప్రత్యేక లైటింగ్ వేయించాలి.

**అపురూప శిల్ప సంపద :**

అమరావతి, నాగార్జున కొండలో కనిపించే శిల్పకళాసంపద మరెక్కడా కనిపించదు. ఇక్కడ కనిపించేవన్నీ రిలీఫ్ శిల్పాలే. అంటే రాతిఫలకం మీద ఉబ్బెత్తుగా చెక్కిన శిల్పాలు. గ్రీకు, రోమన్ శైలిలో కాకుండా భారతీయ శైలిలోనే కాకుండా భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా శిల్పాలు సజీవంగా ఉన్నట్లు కన్పిస్తాయి. ఇక్కడున్న శిల్ప సంపద మొత్తం కోల్‌కతా, లండన్, చెన్నై మ్యూజియంలకు చేరిపోయింది. కేవలం 4 శాతం శిల్పాలే ఇక్కడ భద్రంగా ఉన్నాయి. వీటిని సేకరించిన పురావస్తుశాఖ ప్రత్యేక మ్యూజియంలో వీటికి భద్రత కల్పించారు.

**పూర్ణకుంభ చిహ్నం ఇక్కడిదే :**

క్రీ.శ. తొలినాళ్ళలో అమరావతి స్థూపానికి 'విధుకుడు' అనే చర్మకారుడు పూర్ణఘట శిలాఫలకాన్ని తయారు చేసి అందజేశాడు. దీనిని ప్రభుత్వం రాష్ట్ర చిహ్నంగా గుర్తించింది.

**కేంద్ర వారసత్వ నగరం :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమరావతిని వారసత్వ నగరంగా ఎంపిక చేసింది. దీని అభివృద్ధికోసం రు.25 కోట్లు నిధులను కేటాయించింది. పట్టణంలో మౌళిక వసతులు కల్పించడంతో పాటు వారసత్వ సంపదలుగా ఉన్న చిహ్నాలకు, చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేయడంతో పాటు కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టనున్నది.

**చేరుకునే మార్గం :**

ఆధ్యాత్మిక, పర్యాటక రంగంగా వెలుగొందుతున్న అమరావతి పట్టణానికి చేరుకొనేందుకు విజయవాడ నుండి రోడ్డు మార్గం ద్వారా 45 కి.మీ. దూరం, గుంటూరు నుండి 32 కి.మీ. దూరం బస్సుల ద్వారా చేరుకోవచ్చు. లేదా విజయవాడ నుండి బోటు ద్వారా కృష్ణానదిలోని జలమార్గం ద్వారా కూడా అమరావతిని చేరుకొనవచ్చు.

PDF Compressor Pro




**రేవాతీరే తపఃకుర్యాన్మరణం జాహ్నవీతటే**
**దానం దద్యా త్కురుక్షేత్రే గౌతమ్యాంత్రితయంపరం**

నర్మదానదీ తీరాన తపస్సు చేస్తే, గంగాతీరన తనువు చాలిస్తే, కురుక్షేత్రంలో దానం చేస్తే మోక్షం కలుగుతుంది. గోదావరి నదిలో స్నానం చేస్తే ఆ మూడు పుణ్యాలు ఇట్టే లభ్యమవుతాయి.

అంతటి పునీతమైన గోదావరి నదికి మన్మథనామ సంవత్సరంలో పుష్కరాలు జరుగుతాయి. గౌతమమహర్షి తపోఫలితంగా బ్రహ్మగిరులపై ఉద్భవించి... త్రయంబకేశ్వరుణ్ని అభిషేకించి.. సరస్వతీ క్షేత్రంలో జ్ఞానతీర్థమై... కాళేశ్వరుణ్ణి అర్చించి.. భద్రాద్రిలో రామయ్య పాదాలు కడిగి... వేదమంత్రాల ప్రతిధ్వనుల నడుమ రాజమహేంద్రి నుంచి ముందుకుసాగి, కోటిలింగేశ్వరుణ్ణి ఆరాధించి... సప్తగౌతమిగా సముద్రుడిలో సంగమించే దివ్యనది గోదావరి. మరాఠానేలపై ఉద్భవించినా... తెలుగింటి ఆడపడుచుగా పూజలందుకుంటున్న పుణ్యనదీమతల్లి గోదావరి. అటువంటి గోదావరమ్మకు పుష్కరాలతో స్వాగతం పలుకుతోంది మన్మథనామ సంవత్సరం.

PDF Compressor Pro



ప్రాణకోటి సమస్తం మనుగడకు ఆధారం జలం. జలం పుట్టిన తరువాతే జీవకోటి ఉద్భవించింది. జలాధారాల వెంటనే తొలుత నాగరీకత విస్తరించింది. అలాంటి జలాన్ని దేవత రూపాలనిచ్చి తల్లిగా ఆరాధించడం హిందూ సంప్రదాయం. అలానే నదీ స్నానాలు, కోనేటి స్నానాలు, సముద్ర స్నానాలు, మాగ స్నానాలు (బలవంత మాగస్నానాలు), మంగళస్నానాలు అని హిందూ సాంప్రదాయం నీటితో ముడిపడి ఉంది. అలాగే తీర్థయాత్రలు అని పుణ్యక్షేత్రాల దర్శనం కూడా నీటితో ముడిపడి ఉంది. శ్రాద్ధకర్మలు, పిండప్రదానాలు, తర్పణాలు కూడా జలంతో ముడిపడినవే. నదీతీరంలో పితృకర్మలాచరించడం మోక్షదాయకమని పెద్దలు చెప్తారు. పితరులను ఉద్ధరించడానికి భగీరథుడు గంగానదిని భూమికి తీసుకు వచ్చాడని పురాణాలు చెప్తున్నాయి. తిలోదకాలు ఇచ్చామంటే స్వస్తి వాచకం చెప్పడమని లోకోక్తి. నదీ స్నానాలలో పుష్కరస్నానం పుణ్యప్రధమని హిందువుల విశ్వాసం. తైత్తరీయ ఉపనిషత్తు బ్రహ్మ నుండి ఆకాశం, ఆకాశం నుండి వాయువు, వాయువు నుండి జలం, జలం నుండి భూమి, భూమి నుండి ఔషధులు, ఔషధుల నుండి అన్నం, అన్నం నుండి జీవుడు పుట్టాయని వివరిస్తుంది. ఇలా జీవరాశులకు ప్రధానమైన జలం స్నానం ప్రాముఖ్యతను గుర్తుచేసేవే పుష్కరాలు.

పుష్కరం అంటే పన్నెండు సంవత్సరాలు, ఒక భారత కాలమానము. ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి భారత దేశములోని 12 ముఖ్యమైన నదులన్నింటికి 'పుష్కరాలు' వస్తాయి. పుష్కర సమయంలో ఆయా నదులలో స్నానము చేస్తే ప్రత్యేక పుణ్యఫలం ప్రాప్తిస్తుందని హిందువులు భావిస్తారు.

| నది | రాశి |
|---|---|
| గంగానది | మేషరాశి |
| రేవా నది | వృషభరాశి |
| సరస్వతీనది | మిధునరాశి |
| యమునానది | కర్కాటకరాశి |
| గోదావరి | సింహరాశి |
| కృష్ణానది | కన్యారాశి |
| కావేరీనది | తులారాశి |
| భీమానది | వృశ్చికరాశి |
| పుష్కరవాహిని | ధనుర్‌రాశి |
| తుంగభద్ర నది | మకరరాశి |
| సింధునది | కుంభరాశి |
| ప్రాణహిత నది | మీనరాశి |

బృహస్పతి ఆయా రాశులలో ప్రవేశించినప్పుడు ఆయా నదికి పుష్కరాలు వస్తాయి. బృహస్పతి ఆ రాశిలో ఉన్నంతకాలము ఆ నది పుష్కరములో ఉన్నట్టే. పుష్కరకాలము సాధారణముగా ఒక సంవత్సరము పాటు ఉంటుంది. పుష్కరకాలములోని మొదటి పన్నెండు రోజులను ఆది పుష్కరము అని, చివరి పన్నెండు రోజులను అంత్యపుష్కరము అని వ్యవహరిస్తారు. ఈ మొదటి మరియు చివరి పన్నెండు రోజులు మరింత ప్రత్యేకమైనది.

**పుష్కర నిర్ణయం :**

మన్మథ నామ సంవత్సరంలో... 2015 జూలై 14న అంటే అధిక ఆషాఢమాసం బహుళ త్రయోదశి మంగళవారం రోజున ఉదయం 6 గంటల 26 నిమిషాలకు దేవగురు బృహస్పతి సింహరాశిలో మఖనక్షత్రం ఒకటో పాదంలోకి ప్రవేశించడంతో గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. 2015 జూలై 25న అంటే నిజ ఆషాఢమాసం శుద్ధ నవమి శనివారం రోజున ముగుస్తాయి. మొత్తం 12 రోజులపాటు గోదావరి నదికి పుష్కరాలు. పుష్కరాల సమయంలో పుష్కర సహితుడైన బృహస్పతి, ముక్కోటి దేవతలు, పితృదేవతలు గోదావరి నదిలోనే ఉంటారని పురాణవచనం. అందుకే పుష్కరాల సమయంలో పుణ్యస్నానం కోటి జన్మల పుణ్యఫలం అని ప్రతీతి. ఈ పన్నెండు రోజుల కాలంలో గోదావరి తీరంలో పవిత్రస్నానాలు, దైవదర్శనాలు, దానాలు, పితృదేవతలకు తర్పణాలు, పిండప్రదానాలు చేయడం సకలశుభకరం.

**పుష్కరుని చరిత్ర :**

పూర్వం తుందిలుడనే ధర్మాత్ముడు ధర్మబద్ధమైన జీవితం గడుపుతూ ఈశ్వరుని గురించి తపమాచరించి ఈశ్వరుని ప్రత్యక్షం చేసుకున్నాడు. ఈశ్వరుడు తుందిలునితో ఏమి వరం కావాలో కోరుకోమని అడిగాడు. తుందిలుడు ఈశ్వరునితో తనకు శాశ్వతంగా ఈశ్వరునిలో స్థానం కావాలని కోరుకున్నాడు. ఈశ్వరుడు సంతోషించి తన అష్టమూర్తులలో ఒకటైన జలమూర్తిలో అతనికి శాశ్వతంగా స్థానం ఇచ్చాడు. అందువలన అతడు మూడున్నర కోట్ల పుణ్యతీర్థాలకు అధికారి అయ్యాడు. ఇలా సకల జీవరాశిని పోషించగలిగే శక్తి అతనికి లభించింది. పోషించే శక్తిని సంస్కృతంలో పుష్కరం అంటారు. అలా తుందిలుడు పుష్కరుడయ్యాడు. బ్రహ్మదేవునికి సృష్టి చేయవలసిన అవసరం ఏర్పడినప్పుడు జలంతో అవసరమేర్పడి జలంకోసం ఈశ్వరుని గురించి తపమాచరించి ఈశ్వరుని ప్రత్యక్షం చేసుకొని జల సామ్రాజ్యానికి చక్రవర్తి అయిన పుష్కరుని

PDF Compressor Pro

తనకు ఇవ్వవలసినదని కోరుకున్నాడు. ఈశ్వరుడు అందుకు అంగీకారం తెలుపగానే పుష్కరుడు బ్రహ్మదేవుని కమండలంలోకి ప్రవేశించాడు. బ్రహ్మకార్యం పూర్తి అయిన తరువాత ప్రాణులను బ్రతికించే ధర్మము నెరవేర్చడానికి బృహస్పతి ప్రాణులకు జీవాధారమైన జలం కావాలని బ్రహ్మదేవుని ప్రార్థించాడు. ఆ కోరికను బ్రహ్మదేవుడు మన్నించాడు కానీ పుష్కరుడు తాను బ్రహ్మదేవుని వదలి వెళ్ళలేనని చెప్పాడు. అప్పుడు బృహస్పతి, బ్రహ్మ, పుష్కరులు కలసి ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం గ్రహరూపంలో ఉన్న బృహస్పతి మేషం మొదలు పన్నెండు రాశులలో ప్రవేశించేటప్పుడు పన్నెండు రోజులు మిగిలిన కాలం సంవత్సరమంతా మధ్యాహ్న సమయంలో రెండు ముహూర్తాల సమయం పుష్కరుడు బృహస్పతితో ఉండాలని నిర్ణయించారు. ఆ సమయంలో సమస్త దేవతలు బృహస్పతి అధిపతిగా ఉన్న నదికి పుష్కరునితో వస్తారు కనుక పుష్కరకాలంలో నదీ స్నానం పుణ్యప్రథమని పురాణాలు చెప్తున్నాయి.

**పుష్కర సమయంలో పిండ ప్రదానం :**

సాధారణంగా నదీ స్నానాలలో తర్పణం, పిండ ప్రదానం మరియు శ్రాద్ధ కర్మలు చేసి పితరులను తృప్తి పరచి వారి ఆశీస్సులు అందుకోవడం శుభప్రదమని విశ్వసిస్తారు. మొదటి రోజున హిరణ్య శ్రాద్ధం, తొమ్మిదవ రోజున అన్న శ్రాద్ధం, పన్నెండవ రోజున ఆమ శ్రాద్ధం చేయడం మంచిదని ఋషులు చెప్పారని పురాణాలు చెప్తున్నాయి. శ్రాద్ధకర్మలు ఉపనయనం, వివాహం అయిన పురుషులు తండ్రి మరణానంతరం మాత్రమే చేయాలి.

**పుష్కరకాల స్నానం :**

నీటిలో రెండు శక్తులున్నాయని వేదం చెప్తుంది. దాహార్తిని తీర్చడం, శుభ్రపరచడం అనే రెండు బాహ్య శక్తులైతే అంతరంగికంగా మేధ్యం, యజ్ఞనం అనే శక్తులున్నాయని వేదం వివరిస్తుంది. మేధ్యం అంటే నదిలో స్నానం చేసి మూడుసార్లు మునకవేస్తే తెలిసి తెలియక చేసే పాపాలు పోతాయని అలాగే యాజ్ఞనం అంటే నీటిని చల్లుకోవడం అంటే సంప్రోక్షణ



చేయడం దీని వలన ద్రవ్యశుద్ధి జరుగుతుందని పురాణాల వర్ణన నీరు నారాయణ స్వరూపం కనుక ఆయన స్పర్శచే పాపాలు స్నానం ద్వారా పటాపంచలు అవుతాయని విశ్వసిస్తారు. తీర్థస్నానం ఉత్తమం దాని కంటే నదీ స్నానం ఉత్తమం దాని కంటే పుష్కరసమయ నదీస్నానం ఉత్తమోత్తమం. ఆ సమయంలో దేవతలంతా పుష్కరునితో నదిలో ప్రవేశిస్తారని హిందువుల విశ్వాసం. త్రికరణాలతో చేసే పాపాలు పోతాయని, పుష్కరస్నానం ఒకసారి చేస్తే పన్నెండు సంవత్సరాల కాలం పన్నెండు పుణ్యనదులలో స్నానం చేసిన పుణ్యం లభిస్తుందని, అశ్వమేధ యాగం చేసినంత పుణ్యం లభిస్తుందని ఋషి వాక్కు. మోక్షప్రాప్తి కలుగుతుందని బ్రహ్మాండ పురాణం వర్ణిస్తుంది. నదీ జలాలను సేవిస్తే పాప ప్రక్షాళన జరుగుతుందని నదీ జలాలలో స్నానమాచరిస్తే మాంద్యం, అలసత్వం మొదలైన శారీర ఋగ్మతలు నశిస్తాయని తైత్తరీయ ఉపనిషత్తు వివరిస్తుంది.

**గోదావరి పుష్కర స్నాన విధి :**

గోదావరి పుష్కరాల సమయంలో... పుణ్యస్నానం ఆచరించడానికి నదిలో దిగినప్పుడు గోదావరిదేవిని, వినాయకుణ్ణి, సూర్యభగవానుణ్ణి, బ్రహ్మసరస్వతులను, లక్ష్మీనారాయణులను, పార్వతీపరమేశ్వరులను, పుష్కరుడిని, బృహస్పతిని, ఇంద్రుడిని, సప్తరుషులను, పంచభూతాలను, మీరు స్నానం చేస్తున్న క్షేత్రదైవాన్ని, మీ ఇంటి ఇలవేల్పును, మీ ఇష్టదైవాన్ని తప్పనిసరిగా స్మరించి... అర్ఘ్యాన్ని సమర్పించి, గోదావరికి పసుపుకుంకుమలు అర్పించాలి. దీపనీరాజనాలు సమర్పించాలి. పుణ్యస్నానం ఆచరించాలి. గోదారి పుష్కరాల సమయంలో పుణ్యస్నానం ఆచరించడం అంటే... భక్తిశ్రద్ధలతో సకలపాపాలు తొలగిపోవాలని ప్రార్థిస్తూ మూడు మునకలు వేయడం. భార్యాభర్తలైతే వేణీస్నానం చేయాలి. అంటే భార్య కొంగును భర్త కండువాకు కట్టుకొని ఇద్దరూ ఒకేసారి మునకలు వేయాలి. భార్యభర్తలు ఒకేసారి పుష్కరస్నానాలకు వెళ్ళలేకపోయిన పక్షంలో స్త్రీలు మంగళసూత్రంపై, పురుషులు హృదయంపై చేయి పెట్టుకొని స్నానం చేయాలి. అప్పుడు భార్యభర్తలు ఒకేసారి పుణ్యస్నానం చేసిన ఫలితం లభిస్తుంది. సూతకం ఉన్నవారు సైతం పుష్కరస్నానం చేయవచ్చు. పుష్కరస్నానం తర్వాత... గోదావరి దేవిని అష్టోత్తర శతనామాలతో అర్చించాలి. వీలైతే బ్రాహ్మణుడి చేత పూజాక్రతువు నిర్వహించుకోవచ్చు. మీ శక్త్యానుసారం దానాదికాలు చేయాలి. పితృదేవతలకు పిండప్రదానం చేసినట్లైతే

PDF Compressor Pro

పునఃస్నానం చేయాలి. నదీ తీరాన ఉన్న క్షేత్రదర్శనం చేసుకోవాలి. పుష్కరాలకు రాలేకపోయిన బంధుమిత్రుల కోసం నదీజలాన్ని తిరుగుప్రయాణంలో ఇంటికి తీసుకెళ్ళాలి.



**గోదావరి పష్కరాల సమయంలో చేయాల్సిన పిండప్రదానాలు :**

పుష్కరాల సమయంలో పుణ్యస్నానం ఆచరించి, పితృదేవతలకు పిండప్రదానం చేస్తే ఆ వంశంలో గతించినవారికి సద్గతి కలుగుతుందని... పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని పురాణవచనం. అందుకే పుష్కరాల సమయంలో పితృదేవతలకు పిండప్రదానం తప్పక ఆచరించాలి. గతించిన వారి బంధుత్వాన్ని అనుసరించి పిండప్రదానం చేయొచ్చు. గోదావరి పుణ్యస్నానాలు జరిగే తీరాల్లో బ్రాహ్మణ పురోహితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పిండప్రదానం చేస్తే పితృదేవతలందరికీ సద్గతి లభిస్తుంది. కింద పేర్కొన్న బంధుత్వాల్లో ఎవరు మరణించి ఉన్నా... వారందరికీ పిండప్రదానం చేయడం శాస్త్రప్రమాణం. పుష్కరాల్లో తొమ్మిదో రోజున చేసే పిండప్రదానం విశేషమైనదిగా చెబుతారు. గోదావరి పుష్కరాల్లో తొమ్మిదోరోజు (2015 జూలై 22) పుష్కరాల సమయంలో వచ్చే అధిక ఆషాఢ అమావాస్య (2015 జూలై 16) రోజున కూడా పిండప్రదానం పుణ్యప్రదంగా భావిస్తారు... లేదా గతించిన వారి తిథిని అనుసరించి కూడా పిండప్రదానం చేయొచ్చు.

**గతించిన వారికి పిండప్రదానాలు :**

1. తండ్రి
2. తల్లి / సవతి తల్లి
3. ముత్తాత (తాతకు తండ్రి)
4. జేజమ్మ (తాతకు తల్లి)
5. తాత (తండ్రికి తండ్రి)
6. తాత (తల్లికి తండ్రి)
7. అమ్మమ్మ
8. నాయనమ్మ
9. భార్య
10. కొడుకు / కూతురు
11. అన్న / తమ్ముడు
12. అక్క / చెల్లెలు

**గోదావరి పుష్కరాల సమయంలో చేయాల్సిన దానాలు :**

పుష్కరాల సమయంలో శక్త్యానుసారం ఏ చిన్నదానం చేసినా అది కోటి జన్మల పుణ్యాన్ని ప్రసాదిస్తుందని శాస్త్రవచనం. అందుకే... వారి వారి శక్తిని అనుసరించి గోదావరి తీరాన పుణ్యస్నానాలు ఆచరించిన తర్వాత... ఆయా రోజుల్లో పేర్కొన్న దానాలు చేయవచ్చు.

| | | |
|---|---|---|
| 2015 జూలై 14 | మంగళవారం | బంగారం, ధాన్యం, భూమి, అన్నదానం |
| 2015 జూలై 15 | బుధవారం | రత్నాలు, గోవు, ఉప్పు, వస్త్రాలు |
| 2015 జూలై 16 | గురువారం | బెల్లం, పండ్లు, ఆకుకూరలు, వెండి గుర్రం ప్రతిమ |
| 2015 జూలై 17 | శుక్రవారం | నెయ్యి, నువ్వులనూనె, పాలు, తేనె, చెక్కర |
| 2015 జూలై 18 | శనివారం | ధాన్యం, ఎద్దు, గేదెలు, నాగలి |
| 2015 జూలై 19 | ఆదివారం | గంధపుచెక్క, ఔషధాలు, కర్పూరం, కస్తూరి |
| 2015 జూలై 20 | సోమవారం | పీట, మంచం, వాహనం, గృహం |
| 2015 జూలై 21 | మంగళవారం | గంధం, కందమూలాలు, పూలు |
| 2015 జూలై 22 | బుధవారం | 16 రకాల దానాలు, పిండప్రదానాలు |
| 2015 జూలై 23 | గురువారం | పూలమాల, ముత్యాలహారం, వెండి |
| 2015 జూలై 24 | శుక్రవారం | పుస్తకాలు, యజ్ఞోపవీతాలు, తాంబూలం |
| 2015 జూలై 25 | శనివారం | నువ్వులు, షోడశదానాలు (16 రకాల దానాలు) |

షోడశదానాలు (16 రకాల దానాలు) : 1. ఇల్లు, 2. భూమి, 3. చామరం, 4. త్రాసు, 5. బంగారం, 6. వెండి, 7. పత్తి, 8. తేనె, 9. మంచం, 10. రత్నాలు, 11. పుస్తకం, 12. గోవు, 13. ఏనుగు, 14. గుర్రం, 15. మేక, 16. కన్యాదానం

(గోవు, ఏనుగు, అశ్వం వంటివి దానం చేయడం అంటే.. వాటిని ప్రతిమల రూపంలో దానం చేయడమన్నమాట)

PDF Compressor Pro



13. పెదనాన్న / చిన్నాన్న
14. పెద్దమ్మ / చిన్నమ్మ
15. మేనమామ / మేనత్త
16. మేనల్లుడు / మేనకోడలు
17. అల్లుడు / కోడలు
18. బావ / మరిది (అక్క లేదా చెల్లెలి భర్త)
19. మామ / అత్త
20. ప్రభువులు / యజమానులు / దాతలు
21. గురువులు

**వివాహాది శుభకార్యాలు చేయవచ్చా? చేయకూడదా?**

పుష్కరాల సమయంలో బృహస్పతి సింహరాశిలో ఉండటాన్ని సింహస్థగురు దోషకాలంగా వ్యవహరిస్తారు. అంటే ఆ సమయం వివాహాది శుభకార్యాలకు అనువైనది కాదు అని అర్థం. సింహరాశిలో బృహస్పతి సంచారాన్ని అనుసరించి శుభకార్యాలు ఎన్ని రోజులు చేయకూడదు అనే అంశాన్ని ధర్మసింధు, పంచాగశాస్త్రం నిర్ణయించాయి. గురుగ్రహం మఖ నక్షత్రం ఒకటో పాదం ప్రవేశించడం మొదలు (అంటే జూలై 14 నుంచి) శుభకార్యాలు చేయడాన్ని నిషిద్ధంగా వ్యవహరిస్తారు. ఇది ఏడాది కాలంపాటు అన్ని ప్రాంతాలవారికి వర్తిస్తుంది అనేది వాస్తవం కాదు. గురుగ్రహం పుబ్బ నక్షత్రం రెండో పాదంలోకి ప్రవేశించిన తర్వాత గోదావరి పరీవాహక ప్రాంతంలో లేనివారు శుభకార్యాలు నిర్వహించవచ్చు అని పంచాంగ శాస్త్రం చెబుతోంది. ఆ లెక్కన బృహస్పతి మఖనక్షత్రం ఒకటో పాదంలోకి ప్రవేశించిన 2015 జూలై 14 నుంచి పుబ్బ నక్షత్రం రెండో పాదంలోకి ప్రవేశించే సెప్టెంబరు 30 వరకు శుభకార్యాలు చేయకూడదు. గమనించాల్సిన మరో విశేషం ఏమిటంటే... మన్మథనామ సంవత్సరంలో అధిక ఆషాఢమాసంలో గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యాయి. నిజ ఆషాఢమాసంలో ముగిసాయి. ఆషాఢమాసాల్లో ఎలాగూ వివాహాది శుభకార్యాలు చేయరు. ఆ తర్వాత వచ్చే శ్రావణమాసంలో గురు, శుక్ర మౌఢ్యమిలు ఉన్నందున ఆ మాసం కూడా ముహూర్తాలకు పనికిరాదు. ఇక ఆ తర్వాత వచ్చే భాద్రపదం కూడా శూన్యమాసమే. మొత్తంగా చూస్తే 2015 అక్టోబరు 13 ప్రారంభమయ్యే ఆశ్వీయుజమాసం వరకు పుష్కరాలతో నిమిత్తం లేకుండా శుభకార్యాలు చేయడానికి అర్హమైన కాలం కాదు.

ఆశ్వీయుజ మాసం (అక్టోబరు 13) నుంచి వివాహాది శుభకార్యాలు చేయడానికి అర్హమైన ప్రాంతాలవారు:

ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలవారు తెలంగాణాలో హైదరాబాద్, మెదక్, రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల వారు వివాహాది శుభకార్యాలు చేయవచ్చు.

గురుడు సింహరాశిని వదిలి కన్యారాశిలో ప్రవేశించే వరకు వివాహాది శుభకార్యాలు చేయడానికి అనర్హమైన ప్రాంతాలవారు :

(2015 జూలై 14 నుంచి 2016 ఆగస్టు 11 వరకు)

ఆంధ్రప్రదేశ్‌లో తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలవారు.

తెలంగాణలో ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలవారు

ఇక్కడ ఓ వెసులుబాటు ఉంది.

**"గోదావరి నద్యాః ఉభయ పార్శ్వయోః వింశతి యోజనాత్ పరతః శుభకార్యాణి ఆచరంతి" అని శాస్త్ర వచనం**

అంటే... పైన పేర్కొన్న ప్రాంతాల వారు గోదావరి నదీ పరీవాహక ప్రాంతానికి 260 కి॥మీ. (20 యోజనాలు) దూరంలో ఉంటే.. వారు ఆలయాల్లో కానీ, కళ్యాణ మండపాల్లో కానీ గురువు పుబ్బ నక్షత్రం రెండో పాదంలోకి ప్రవేశించిన తరువాత వివాహాది శుభకార్యాలు చేసుకోవచ్చని శాస్త్రం చెబుతోంది. గోదావరికి 260 కిలోమీటర్ల పరిధిలో ఉంటే మాత్రం వివాహ శుభకార్యం నిర్వహించడానికి వీల్లేదు.

**గోదావరి పుష్కరాలతోపాటే నాసిక్ కుంభమేళా :**

మన్మథనామసంవత్సరంలో గోదావరి పుష్కరాలతోపాటే గోదావరి జన్మక్షేత్రం మహారాష్ట్రలోని నాసిక్‌లోనూ మహాకుంభమేళా ఉత్సవం జరుగనుంది. 12 ఏళ్ళకో మారు జరిగే ఈ విశేష ఉత్సవం జూలై 14న శాస్త్రోక్తంగా ప్రారంభమై సెప్టెంబరు 18 వరకు కొనసాగనుంది. లక్షలాది భక్తులు, సాధువులు పాల్గొనే ఈ ఉత్సవంలో భాగంగా జూలై 14, ఆగష్టు 18, ఆగష్టు 29, సెప్టెంబరు 13, సెప్టెంబరు 18 తేదీల్లో విశేష పుణ్య స్నానాలు జరుగుతాయి. ఈ కుంభమేళా ఉత్సవంలో పాల్గొనడం కూడా అత్యంత పుణ్యప్రదం.

PDF Compressor Pro

# చట్టానికి సవాలు విసిరిన జయలలిత

**ఇలపావులూరి మురళీమోహనరావు** – 9059939307

**తమిళ రాజకీయాలలో ఒక బలమైన శక్తి జయలలిత. సినిమా రంగంలో ఎన్నో దక్కాముక్కీలు తిని అగ్రశ్రేణి కథానాయికగా వెలుగొందిన జయలలిత రాజకీయాలలో అంతకుమించిన ఎదురుదెబ్బలు తిన్నది. అయినా మొక్కవోని ధైర్యంతో హేమా హేమీలను మట్టికరిపించి ప్రకాశించిన వైనం అనుపమానం.**

యంజిఆర్‌కి అత్యంత సన్నిహితురాలిగా పేరు తెచ్చుకుంది. ఆయన మరణానంతరం స్వపక్షంలోని వారు ఎన్ని రకాలుగా అవమానించినా కేవలం ప్రజాకర్షణతో పార్టీపై పట్టుసాధించింది. ఆమెను ధిక్కరించిన నెడుంజలియన్ వంటి యోధానుయోధులు చివరకు ఆమె పాదాల వద్ద మోకరిల్లారు. రాజకీయాలలో చండప్రచండంగా వెలిగిన జయలలిత అనూహ్యంగా కొన్ని అవినీతి కేసులలో ఇరుక్కుపోయింది. అప్పటి జనతా పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యస్వామి పెట్టిన కేసు 18 ఏళ్ళపాటు పలుకోర్టులలో విచారణ జరిగి చివరకు గత సెప్టెంబరులో ప్రత్యేక న్యాయస్థానం ఆమెను దోషిగా నిర్ధారించి ఏకంగా 100 కోట్ల రూపాయల జరిమానాతో పాటు, నాలుగేళ్ళ కారాగారవాస శిక్ష విధించింది. ముఖ్యమంత్రి హోదాతో కోర్టుకు వెళ్ళిన జయలలిత నేరస్థురాలిగా అటునుంచి అటే జైలుకు వెళ్ళవలసి వచ్చింది. అంతేకాదు కోర్టు తీర్పు ఫలితంగా పదవి పోగొట్టుకోవడమే కాక పదేళ్ళ పాటు ఎన్నికలలో పోటీచేసే అర్హతను పోగొట్టుకుంది. జయలలిత రాజకీయ జీవితం పరిసమాప్తమై పోయినట్లేనని అందరూ భావించారు. కానీ ఎవరూ ఊహించని విధంగా కర్నాటక హైకోర్టు తన తుది తీర్పులో జయలలిత శిక్షను రద్దుచేయడమే కాక అసలు



PDF Compressor Pro



ఆమె మీద అవినీతి కేసులనే కొట్టివేసింది. ఈ తీర్పు దేశాన్ని దిగ్రాంతికి గురిచేసింది. దేశంలోని మేధావులు, సామాన్యులు, చివరకు ప్రభుత్వ ప్లీడర్లు కూడా ఈ తీర్పుకు దురుద్దేశాలను ఆపాదించారు. 18 ఏళ్ళపాటు సాగిన ఈ కేసు వలన మన న్యాయం, చట్టంలోని అనేక లోపాలు వెలుగులోకి వచ్చాయి. ఈ సందర్భంగా అనేక సందేహాలు తలెత్తుతున్నాయి.

1. మన కోర్టుకు సాక్షాలమీద విచారణ చేస్తాయి. నడిరోడ్డు మీద హత్య చేసినవాడిని పట్టుకొని కోర్టులో నుంచోపెడితే వాడు హంతకుడు అని సాక్షాలతో నిరూపించడం పోలీసుల వంతు. ఐదురుగు సాక్షులను ప్రవేశపెట్టినప్పుడు ముగ్గురు సాక్షులు మేము చూడలేదు అని చెపితే హంతకుడ్ని వదిలేయాల్సిందే. వాడు హంతకుడు అని తెలిసినా కూడా న్యాయమూర్తి ఏమీ చేయలేడు.

2. మనదేశంలో కొంతమంది నాయకుల మీద అవినీతిపరులు అనే ముద్ర బాగా పడిపోయింది. జయలలిత, జగన్, లాలూప్రసాద్ యాదవ్, మధుకోడా, కరుణానిధి, మాయావతి, శరత్‌పవార్, దేవగౌడ, ములాయంసింగ్‌యాదవ్, మర్రి చెన్నారెడ్డి ఇంకా అనేకమంది నాయకులు అవినీతిపరులని చాలామంది నమ్ముతారు. అయితే న్యాయస్థానం అలా నమ్మదు. శిక్ష వేయాలంటే వారికి సాక్ష్యం అవసరం. సమర్పించిన సాక్ష్యం సరియైనదా, దొంగసాక్షమా అనేది న్యాయమూర్తి తేల్చుకోవాలి. అలాగే కేసు దర్యాప్తు చేసినవారు నిస్పాక్షికంగా చేశారని న్యాయమూర్తి నమ్మాలి. కానీ మన సి.బి.ఐ.కు అలాంటి విశ్వసనీయత లేదు. సాక్ష్యాలతో సుప్రీంకోర్టు రంజిత్‌సిన్హాను తప్పుపట్టి ఆయనమీద కూడా దర్యాప్తుకు ఆదేశించింది. కనుక సిబిఐ చెప్పింది వేదమని కోర్టు నిర్థారణకు రాదు. ఇటువంటి అధికారులను నమ్మి నేరస్థులు అని ముద్రవేసి శిక్షలు వేయడం తగునా.

3. మనం అవినీతిపరులమని మనసులో బలంగా నమ్మినవాళ్ళను కోర్టు వదిలేస్తే కోర్టును తప్పుపడతాం. మన దృష్టిలో నీతిమంతుడు అనుకున్నవాడు కోర్టులో దోషిగా తేలితే న్యాయవ్యవస్థను శంఖిస్తాం అది మన బలహీనత.

4. సుబ్రహ్మణ్య స్వామికి మన దృష్టిలో క్లీన్ ఇమేజ్ ఉంది. ఆయన కేసు ఓడిపోతే భారతీయుడు ఓడిపోయినంత బాధ కలుగుతుంది. స్వామిని అసలు మనం ఎందుకు నమ్మాలి? అవినీతిపరుడు అని దేశం మొత్తం నమ్ముతున్న కరుణానిధి మీద ఎందుకు కేసు వేయలేదు. మధుకోడాను నిజాయితీపరుడని స్వామి ప్రకటిస్తే స్వామి మీద మనకు విశ్వాసం ఉంటుందా?

5. మన వ్యక్తిగత నమ్మకాలు ఓడిపోయినంత మాత్రాన న్యాయాన్ని అనుమానించరాదు.

6. దాసరి నారాయణరావు తీసిన బొబ్బిలిపులి అనే సినిమాలో చివరిలో కోర్టుసన్నివేశం ఉంటుంది. హీరో ఒక ప్రశ్న వేస్తాడు. క్రింది కోర్టు ఒక తీర్పును ఇస్తుంది. పై కోర్టుకు వెళితే క్రింది కోర్టు తీర్పు కొట్టేస్తుంది. అంటే అర్థమేమిటి? క్రింది కోర్టు తప్పుడు తీర్పు ఇచ్చిందనేగా. అంటే క్రింది కోర్టు న్యాయమూర్తికి చట్టం తెలియదా? తెలిసి తప్పుడు తీర్పు ఇచ్చారా? కోర్టు కోర్టుకు తీర్పుమారిపోతుంటే చట్టం, న్యాయం ఉన్నట్లా? లేనట్లా? న్యాయమూర్తి చట్టం ప్రకారం తీర్పు ఇవ్వాలా? లేక తన విచక్షణ ప్రకారం తీర్పునివ్వాలా?

7. కోర్టులకు లెక్కలు రావడం లేదనుకోవడం దేనికి? మనకు రావనుకోవచ్చుగదా? జయలలిత విషయంలో ఆమె ఇంట్లోని ఫ్లోరింగ్ మార్బుల్ చదరపు అడుగు ధర 5 వేలుగా నిర్ణయించిన సిబిఐకి లెక్కలు వచ్చని భావించగలమా? ఇన్‌కంటాక్స్, ఇడి వాళ్ళు వేసే లెక్కలన్నీ వాస్తవమని మనం ఎలా విశ్వసించగలం. కర్నాటక ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్ళినా ఇంతకంటే విభిన్నమైన తీర్పు రాదు. స్వామి కూడా మళ్ళీ కోర్టుకు వెళతాడని నేను అనుకోవడం లేదు. కర్నాటకలో బిజెపి ప్రభుత్వం ఉంటే కేసు ఇక్కడే ముగిసిపోయేది. రాజకీయ కేసులు నిలవడం కష్టం. ఏది ఏమైనా జయలలిత ఫీనిక్స్ పక్షిలా మళ్ళీ పైకి లేచారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా 5వసారి ప్రమాణస్వీకారం చేశారు. వచ్చే యేడాది జరిగే ఎన్నికలలో ఆమె పార్టీ ఘనవిజయం సాధిస్తుందనడంలో ఎవరికీ అనుమానం లేదు.

# ఏరువాకను మరువకురో రన్నో చిన్నన్నా!!




మరచిపోవడం మానవ లక్షణమైనా ఈగ లాగ మన పేరును మనం మరచిపోవడమే విడ్డూరంగా ఉంటుంది. రెక్కలు ముక్కల యిందాకా ఎగిరిఎగిరి ఎందరెందరినో అడిగి ఈగ కాబట్టి తెలుసుకున్నది గాని, అంత మందిని అడిగావనుకో మనకాళ్ళు అరిగిపోవలసిందే గాని మనపేరును చెప్పే నాథుడుండడు. ఇంతకూ వ్రాయవచ్చేదేమంటే మనం మన సంస్కృతికి దూరమౌతున్నాం. పల్లెటూరి బ్రతుకుని ప్రతిబింబించే కమ్మని పదాలు మరుగునబడి పోతున్నాయ్. తొలికోడి, మలికోడి, కవ్వం, కళ్లాపి, చద్దిమూటలు, చల్లదుత్తలు, పాలకంకులు, ఊగుబియ్యం, అఱ్రు, కఱ్రు, గొఱ్రు మేడి, కాడి, పైరగాలి, వానగాలి, వరదగుడి, మట్టివాసన, కళ్ళాలు, పొలి మొదలైన పదాలు మొదలైన కమ్మడి పలుకుబడులు పలికేవాడు లేక మూగబోతున్నవి. యాంత్రిక జీవితాల పోరులో మానవ సంబంధాలు ఛిద్రమైపోతున్నవి. ఒక్కమాటలో చెప్పాలంటే ఊరు నిట్టాడి విరిగిన కొంపలాగా ఉన్నది. ఇటువంటి పరిస్థితుల్లో మన సంస్కృతిని మరొొక్కసారి జ్ఞాపకం



PDF Compressor Pro

చేసుకోవడం అసవరమనిపిస్తుంది. ఆ ప్రయత్నంలో భాగమే ''ఏరువాకను ఆహ్వానించుకోవడం! నాలుగు మాటల్లో సంభావించుకోవడం!! ఏరువాక! వానగాలిలా ఎంత చల్లని మాట. ఎండాకాలం కాస్తంత పాలుమాలిన పశుగణాలు, అందునా దున్నటానికి ముందుండే ఎద్దులు అలంకరింపబడి ఊరేగుతూ, వినాయకుని గుడి చుట్టూనో, బొడ్రాయి చుట్టూనో ప్రదక్షిణలు చేసి దుక్కుల మీదకు చేరే పండుగ, అలసట దీర్చుకున్న వ్యవసాయ పనిముట్లు రైతుల చేతుల్లోకి చేరే పండుగ. తొలకరితో గాని, ఏరులతో గాని సంబంధం లేకుండా ఏడాదిలో తొలిసారిగా నాగలి సాగే పర్వదినం ఏరువాక పండుగ. ఒకవిధంగా రైతుల సంవత్సరం (క్యాలెండర్) ఏరువాకతో ఆరంభం అవుతుంది. ఈనాటికి జ్యేష్ఠశుద్ధ పౌర్ణమి నాడు ఆచరింపబడే ఈ పండుగ ఈనాటిదా!!

వ్యవసాయానికి స్త్రీమూర్తే ప్రధానమూలశక్తి. తన గర్భఫలం రీతిగానే మొలకెత్తే పంటను భావించి వ్యవసాయాన్ని ఆరంభించింది స్త్రీయే. ఆదిమ మానవుని ఆవిష్కరణలైన నిప్పు, విల్లు, బాణం, చక్రం లాగానే నాగలి కూడా చరిత్ర గతిని మార్చి వేదకాలానికి ముందే భూమిని పదునైన రాళ్ళతో కుళ్ళగించడం, పోడు వ్యవసాయం చేయడం ఉన్నట్లు తెలుస్తున్నది. ఋగ్వేదం పదో మండలంలో సీరా (నాగలి)ను పూజించడం వినిపిస్తుంది. విష్ణుపురాణంలో దీన్నే సీతాయజ్ఞం అని పిలిచారు. శ్రావణ శుద్ధ పౌర్ణమినాడు వృషభాలను అలంకరించి, అర్పించే విధానాన్ని గాథాసప్తశతి వివరిస్తుంది. జ్యేష్ఠ మాసస్య పౌర్ణమాస్య... అనే జైమినీ న్యాయమాల శ్లోకాన్ని బట్టి వృషభయజ్ఞంగా ఏరువాకను గమనించగలం. శ్రీకృష్ణ దేవరాయల వారి ఆముక్తమాల్యదలో (4-1240) పద్యభాగాన్ని బట్టి రైతులు తమకున్న సమస్త పశుబలాన్ని పొలాలకు ఊరేగింపుగా తీసుకొనిపోయి దుబ్బులు, నట్లు పట్టియున్న చేలను బురదలో సహితం దున్నించినట్లు తెలుస్తుంది.

ఏరువాకను తెలంగాణా ప్రాంతంలో పొలాల పండుగ అని వ్యవహరిస్తారు. దీనికే



రైతుల పండుగ, కమతగాళ్ళ పండుగ అని కూడా వ్యవహారం. ఆ రోజు ఎద్దులకు మంగళహారతి పట్టి ఊరేగింపుగా మంగళవాయిద్యాలతో తీసుకొని వెళ్ళి చేనుకు ఈశాన్యం దిక్కున మట్టి వినాయకుని గట్టు మీద ఉంచి కొబ్బరకాయ కొడతారు. ఏరువాక సాగిన పూట చేబదుళ్ళు ఇవ్వరు. కనీసం నిప్పును కూడా ఇవ్వరు. మంచి రోజుగా భావించి మూడుగాని, 5 గాని సాళ్ళు దున్నుతారు. సాళ్ళల్లో వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, కుడుములు కూడా వేస్తారు. పిచ్చిమొక్కలను పీకివేసి ఒకమొక్క పాదులో నీళ్ళుపోసి వస్తారు

బుఱ్ఱకథ పితామహుడు కీ.శే. షేక్ నాజరుగారు ఒక చక్కని గీతంలో ఏరువాకను ప్రస్తావిస్తూ బువ్వకు మొహం వాచే కలవారి జీతగాళ్ళ కన్నీళ్ళు తుడవడమే కాదు కళ్ళు తెరిపించే సందేశం ఇచ్చారు.

యేరన్న రాక ముందే
యేర్వాక వచ్చేరన్నా
ఎవరింట నుందువన్న
బువ్వలేని జీతగాడ
భూమిని దుక్కి దున్ని
పైరూల నెల్ల సాకి
సోమారిపోతులాను
మేపాలి ఎల్లకాలం
తెలియర తెలివితోడ
కలవారి జీతగాడ... యేరన్నా
పొద్దున్నే సద్దికూడు
మధ్యాహ్నం నీళ్ళకూడు
కొద్దిగా జీతమాయె పొద్దాక తోముడాయె
పెద్దోరి భాగ్యమెట్టా పోగాయే జాతగాడా...
యేరన్నా

పై పాటలో పేద జీతగాళ్ళు ఏరువాక పండక్కి క్రొత్త ఏడాదికి ఆసాముల ఇళ్ళను ఎంచుకొనే విషయం ప్రస్తావించబడింది.

రోజులు మారినా, వీసమెత్తు వాసి తగ్గక సాహిత్య, సంగీత, నాట్యాభినయాలు ముప్పేట అల్లుకొని ఏటి ప్రవాహంలా సరసంగా సాగిపోయే రసరాజైన కీ.శే. కొసరాజు గారి ఏరువాక పాటను స్మరణకు తెచ్చుకొందాం.

కల్లాకపటం కానని వాడా
లోకం పోకడ తెలియనివాడా
ఏరువాక సాగారో రన్నో చిన్నన్నా
నీ కష్టమంతా తీరునురో రన్నా చిన్నన్నా
నవ ధాన్యాలను గంపకెత్తుకొని
చద్దిఅన్నము మూటగట్టుకొని
ముల్లు గర్రను చేతబట్టుకొని
ఇల్లాలును నీ వెంటబెట్టుకొని...
ఏరువాక
పడమట దిక్కున వరదగుడేసే
ఉరుములు మెరుపుల వానలుకురిసే
వాగులు వంకలు ఉరవడిసేసే
ఎండినబీళ్ళు ఇగుళ్ళు వేసే... ఏరువాక

ఇంతటి ప్రాధాన్యతా చరిత్ర ఉంది కాబట్టే ఏరువాకను మరువకరోరన్నా అని నేనంటాను.

PDF Compressor Pro

# గృహవాస్తు ముఖ్యవిషయాలు

సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రతి మనిషీ ఎంతో శ్రమిస్తాడు. ఆ స్వప్నం కార్యరూపం దాల్చినప్పుడు ఇల్లు కట్టుకునేందుకు ఎంతో ఉత్సాహం చూపిస్తారు. జీవితకాలం నివసించే ఇంటిని కూడా శాస్త్రప్రమాణంగా నిర్మించాలని శృతిస్మృతి పురాణవచనం. ఆ శాస్త్రప్రమాణాన్ని వాస్తు అంటారు. ఇల్లు అంటే నాలుగైదు గదుల సముదాయం అని భావించకుండా వాస్తు శాస్త్రాన్ని అనుసరించి నిర్మాణం చేపట్టడం సర్వదా శ్రేయస్కరం. మరీ మూఢనమ్మకాలకు పోకుండా వాస్తు గురించి కొంతలో కొంతైనా తెలుసుకుంటే మీరు కట్టే ఇల్లు మరింత సదుపాయమవుతుంది. అందుకు మీకు ఉపయోగపడే విధంగా గృహవాస్తుకు సంబంధించిన **60** సూత్రాలను అందిస్తున్నాం.

1. నూతనంగా గృహనిర్మాణం చేసే స్థలం చతురస్రంగా ఉంటే... అంటే పొడవు వెడల్పు సమానంగా ఉంటే సుఖసౌఖ్యాలు వంశవృద్ధి కలుగుతాయి.
2. వెడల్పు కన్నా పొడవు ఎక్కువగా ఉండటం మంచిది. సుఖసౌఖ్యాలు, లాభాలు కలుగుతాయి.
3. పొడవు, వెడల్పు అడ్డదిడ్డంగా ఉంటే ధననష్టం
4. ముక్కోణ ఆకారంలో స్థలం ఉంటే అధికారుల వలన భయం. ధననష్టం, శత్రుభయం కలుగుతాయి.
5. విసనకర్రలా ఉంటే ధననష్టం చోటుచేసుకుంటుంది.
6. చేట ఆకారంలో ఉన్నా ధననష్టమే.
7. నిర్మాణం చేసే ఇంటికి నాలుగువైపులా ఖాళీ ఉంటే మంచిది అంటే కాంపౌండ్ పరమైన ఖాళీ. అలా వీలుకాని పక్షంలో తూర్పు లేదా ఉత్తరం దిక్కులోనైనా ఖాళీ స్థలం తప్పకుండా ఉండాలి.
8. గృహనిర్మాణం చేసే స్థలంలో ముందుగా శంకుస్థాపన, వాస్తుపూజ చేసిన తర్వాతే ప్రారంభించాలి.
9. ఇంటి స్థలంలో చెట్లు ఉన్నట్లయితే శంకుస్థాపన కంటే ముందుగానే వాటిని కొట్టేయాలి.
10. శంకుస్థాపనను ఇంటి స్థలంలోని ఈశాన్య దిశలోనే చేయాలి.
11. భార్య గర్భవతిగా ఉన్నప్పుడు, కుటుంబంలో వివాహం జరిగిన సంవత్సరం లోపు శంకుస్థాపన, గృహనిర్మాణం చేపట్టకూడదు.



PDF Compressor Pro

12. కట్టబోయే ఇంటిపై వృక్షాలు, ఆలయాలు, ధ్వజస్తంభాల నీడ పడకూడదని వాస్తుశాస్త్రం చెబుతోంది.

13. శివాలయానికి ఎదురుగానూ వైష్ణవాలయానికి వెనుకవైపున అమ్మవారి ఆలయాలకు పక్కన ఇల్లు కట్టకూడదని వాస్తుశాస్త్రం.

14. గురు, శుక్ర మౌఢ్యాలు ఉన్నప్పుడు ఇంటి నిర్మాణం మొదలుపెట్టకూడదు. కానీ నిర్మాణంలో ఉన్న ఇంటి పనిని కొనసాగించవచ్చు.

15. వాస్తు కర్తరి ఉన్నప్పుడు కొత్తగా గృహనిర్మాణం చేపట్టడం, ఇంటికి వాకిళ్లు అమర్చడం వంటివి చేయకూడదు.

16. చైత్రం, జ్యేష్ఠం, ఆషాఢం, భాద్రపదం, ఆశ్వీయుజం, మార్గశిరం, పుష్యమాసాల్ల ఇంటి నిర్మాణం ప్రారంభించకూడదు.

17. వైశాఖం, శ్రావణం, కార్తీకం, మాఘం, పాల్గుణ మాసాల్లో గృహనిర్మాణం ప్రారంభిస్తే శుభప్రదం.

18. బోరింగ్ లేదా నుయ్యి వేయిస్తున్నట్లైతే ఇంటి ఈశాన్యదిశలోనే ఉండాలి.

19. కాంపౌండ్ వాల్ కడుతున్నట్లైతే ఇంటి నిర్మాణం కంటే ముందే దక్షిణ, పశ్చిమ దిశల్లో ప్రహరీ గోడలు కట్టి ఇంటి పని ప్రారంభించాలి.

20. ప్రహరీ కట్టేప్పుడు దక్షిణ దిశ గోడ కంటే ఉత్తర దిక్కుగోడ, పశ్చిమదిశ గోడ కన్నా తూర్పు దిక్కు గోడ తక్కువగా ఉండాలి.

21. ఇల్లు కట్టాక వాకిళ్లు, కిటికీలు అల్మారాలు సరిసంఖ్యలో ఉండాలి.. బేసిసంఖ్య రాకూడదు.

22. కాలిన కలప పాత కలపతో చేసిన వాకిళ్ళు, కిటికీలు, దూలాలు కొత్త ఇంటికి ఉపయోగించకూడదు.

23. సింహద్వారం పాతకర్రతో చేయకూడదు. అది యజమానికి నష్టం.

24. ఇంటి ముందు తూర్పు, ఉత్తర దిశల్లో వసారాలు ఉండాలి.

25. మేడమెట్లు తూర్పు నుంచి పశ్చిమానికి, ఉత్తరం నుంచి దక్షిణానికి పైకి ఎక్కే విధంగా కట్టాలి.

26. ఇంటి గదుల్లో అటకలు దక్షిణ పశ్చిమ గోడలకు పెట్టవచ్చు. తూర్పు, ఉత్తర దిశలకు పెట్టరాదు.

27. ఈశాన్యంలో మరుగుదొడ్లు నిర్మించరాదు.

28. మరుగుదొడ్లు ఆగ్నేయ వాయువ్య దిశల్లో ఉండటం మంచిది.

29. తూర్పు, ఉత్తర దిశల్ల నేల పల్లంగా ఉండాలి.

30. దక్షిణ, పడమర దిశల్లో నేల మెరకగా ఉండాలి.

31. ఇంట్లో వాడిన నీరు తూర్పు, ఉత్తర దిశలుగా బయటకు వెళ్ళే విధంగా తూములు ఏర్పాటుచేయాలి.

32. ఇంటికి పైకప్పు తలుపులు పెట్టకుండా గృహప్రవేశం చేయకూడదు.

33. సింహద్వార నిర్ణయం యజమాని జాతకం కంటే యజమాని వ్యావహారిక నామంపై నిర్ణయించబడుతుంది. అంటే మీ పేరు గనుక "రామచంద్రుడు" అయితే.. మీ పేరులోని మొదటి అక్షరం 'ర' కు సరిపడా సింహద్వారం ఉన్న ఇంటిని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. వ్యావహారిక నామాన్ని బట్టి.. చేసే సింహద్వార నిర్ణయాన్ని వర్గులు అంటారు.

34. మీ పేరు గనుక **'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ఌ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ, అం'** అక్షరాలతో ప్రారంభమై ఉంటే మీరు ఉత్తర / దక్షిణ దిశల ఇళ్ళు కట్టుకోవాలి.

35. మీ పేరు గనుక **'క, ఖ, గ, ఘ, ఙ'** అక్షరాలతో ప్రారంభమై ఉంటే మీరు తూర్పు, పశ్చిమ దిశల్లో ఇల్లు కట్టుకోవాలి.

36. మీ పేరు గనుక **'చ, ఛ, జ, ఝ'** అక్షరాలతో ప్రారంభమై ఉంటే తూర్పు, పశ్చిమ దిశల్లో ఉన్న గృహం మీకు అనువైనది.

37. మీ పేరు గనుక **'ట, ఠ, డ, ఢ, ణ'** అక్షరాలతో ప్రారంభమై ఉంటే దక్షిణ, ఉత్తర దిశల్లో ఇల్లు కట్టుకోవాలి. పశ్చిమం మీకు కలిసిరాదు.

38. మీ పేరు గనుక... **'త, థ, ద, ధ,న'** అక్షరాలతో ప్రారంభమై ఉంటే దక్షిణ, ఉత్తర దిశల్లో ఇల్లు కట్టుకోవాలి. తూర్పు పనికిరాదు.

39. మీ పేరు గనుక **'ప, ఫ, బ, భ, మ'** అక్షరాలతో ప్రారంభమై ఉంటే.. తూర్పు, పశ్చిమ దిశల్లో గృహనిర్మాణం చేయాలి. ఉత్తరం కలిసిరాదు.

40. మీ పేరు గనుక **'య, ర, ల, వ'** అక్షరాలతో ప్రారంభమై ఉంటే.. తూర్పు, పశ్చిమ దిశల్లో కట్టుకోవాలి. దక్షిణంలో కట్టకూడదు.

41. మీ పేరు గనుక **'శ, ష, స, హ'** అక్షరాలతో ప్రారంభమై ఉంటే.. ఉత్తర, దక్షిణ దిశల్లో ఇల్లు కట్టుకోవచ్చు. తూర్పున కట్టకూడదు.

42. శంకుస్థాపనకైనా... ఇంటి నిర్మాణం ప్రారంభానికైనా.. సింహద్వార ప్రతిష్టకైనా.. గృహప్రవేశానికైనా.. తప్పనిసరిగా శుభముహూర్తం చూసుకోవడం మంచిది. అందుకు యజమాని వ్యక్తిగత జాతకాన్ని పరిశీలించుకోవాలి.

43. గృహప్రవేశం చేసిన తర్వాత.. తప్పనిసరిగా శుభకార్యం చేయాలంటారు. అందుకే శ్రీసత్యనారాయణ వ్రతాన్ని చేయిస్తారు. సంప్రదాయాన్ని అనుసరించి గృహప్రవేశం పూర్తయిన తర్వాత తప్పనిసరిగా ఏదో వ్రతాన్ని, విశేషపూజ, యజ్ఞయాగాదులు చేసుకోవాలి.

44. గృహప్రవేశ సమయంలో.. గోమాతను (లేగదూడతో కూడిన ఆవు మరీ మంచిది) ఇంట్లోకి ప్రవేశపెట్టాలి. గోమాత ఇంట్లో అడుగుపెడితే ముక్కోటి దేవతలు మన ఇంటిని పావనం చేస్తారని ప్రతీతి.

PDF Compressor Pro

45. ఒకేఇంట్లో అన్నదమ్ములు కాపురం చేయాల్సి వస్తే.. అన్న దక్షిణ లేదా పశ్చిమ దిశలో.. తమ్ముడు తూర్పు, ఉత్తర దిశలో ఉండాలి.

46. సింహద్వారానికి రెండువైపులా కిటికీలు ఉండవచ్చు.

47. సింహద్వారానికి ఎదురుగా నుయ్యి ఉండకూడదు.

48. మూసేప్పుడు, తెరిచేప్పుడు శబ్దం చేసేవిగా తలుపులు ఉండకూడదు.

49. రోడ్డు కంటే ఇంటి స్థలం ఎత్తుగా ఉండాలి.

50. ఇంటి స్థలంలో తూర్పు ఈశాన్యం, ఉత్తర ఈశాన్యం పెరిగితే వంశవృద్ధి, సుఖక్షేమాలు కలుగుతాయి. తగ్గితే చిక్కులు, సంతాన నష్టం కలుగుతుంది.

51. తూర్పు ఆగ్నేయం, దక్షిణ ఆగ్నేయం పెరిగితే సంసారసౌఖ్యం తక్కువ, అగౌరవం. తగ్గితే గౌరవమర్యాదలు పెరుగుతాయి.

52. దక్షిణ నైరుతి, పశ్చిమ నైరుతి పెరిగితే అపనిందలు, అనారోగ్యం ఈతిబాధలు. తగ్గితే అనుకూలం.

53. పశ్చిమవాయువ్యం, ఉత్తరవాయువ్యం దిశలు పెరిగితే భయం, ఆందోళన, ధనవ్యయం. తగ్గితే అనుకూలం.

54. ఎలక్ట్రిక్ మీటర్లు, మెయిన్‌బోర్డు ఇంటికి ఆగ్నేయ దిశలో.. తూర్పువైపున గోడకు బిగించాలి.

55. బీరువాలు, ఇనుపపెట్టెలు నైరుతి దిశలో పెట్టాలి.

56. వ్యాపారం చేసే స్థలంలో క్యాష్‌బ్యాక్ ఈశాన్య దిశలో ఉండాలి.

57. సెప్టిక్ ట్యాంక్ ఉత్తరదిశలో తవ్వాలి. వాయువ్యదిశలో దగ్గరగా ఉండాలి.

58. పోర్టికోను తూర్పువైపు... తూర్పు ఈశాన్యం నుంచి తూర్పు ఆగ్నేయం వరకు నిర్మించుకోవచ్చు.

# గృహారంభం... శంకుస్థాపన

శంఖుస్థాపన, ఇంటి నిర్మాణం చేపట్టే సమయంలో.. తిథి, వార, నక్షత్రాలు, లగ్నాలు చూసుకోవడం అత్యంత ముఖ్యం. అటువంటి అనుకూల విశేషాలను తెలుసుకోండి.

**తిథులు** : విదియ, తదియ, పంచమి, సప్తమి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ

**వారం** : సోమ, బుధ, గురు, శుక్రవారాలు

**నక్షత్రం** : అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, రేవతి

**లగ్నాలు** : వృషభం, మిథునం, కన్య, ధనస్సు, కుంభం, మీనం

**విశేషాలు** : చతుర్థ, అష్టమశుద్ధి, కర్తరి, మీన, మిథున, ధనుర్మాసాలు ఉన్నప్పుడు గృహనిర్మాణం చేపట్టకూడదు.

# గృహారంభం - శుభమాసం

ఏ మాసంలో గృహనిర్మాణం చేపడితే యజమానికి ఎలాంటి ఫలితం సిద్ధిస్తుందో వాస్తుశాస్త్రం స్పష్టంగా తెలియజేసింది.

| | |
|---|---|
| చైత్రమాసం | - భయం |
| వైశాఖమాసం | - సిరిసంపదలు |
| జ్యేష్టమాసం | - అనారోగ్యాలు, మృత్యుభయం |
| ఆషాడమాసం | - ధన, ధాన్య నాశనం |
| శ్రావణమాసం | - సుఖ, క్షేత్ర లాభాలు |
| భాద్రపద మాసం | - అనారోగ్యం |
| ఆశ్వీయుజమాసం | - శత్రువృద్ధి, కలహాలు |
| కార్తీకమాసం | - ధన, ధాన్యలాభాలు |
| మార్గశిరమాసం | - కష్టనష్టాలు |
| పుష్యమాసం | - చోరభయం, అగ్నిప్రమాదాలు |
| మాఘమాసం | - కుటుంబవృద్ధి |
| ఫాల్గుణమాసం | - ధనధాన్య లాభ్యాలు |

59. ఇంటికి మార్పు చేర్పులు చేయాలన్నా.. ఇల్లు పడగొట్టి పునఃనిర్మించాలన్నా తప్పనిసరిగా ఇంటిపూజ చేయాలి. అంటే మీరు ఇంటి అనుమతి తీసుకుంటున్నారని అర్థం.

60. వీధిపోటు ఉన్న ఇంటి దిశలో వినాయకుడి ప్రతిమను లేదా వినాయకుడి చిత్రాన్ని ఏర్పాటుచేయాలి. వీధిపోటు ఫలితాలకు ప్రభావితం కాకుండా ఉండేందుకు అలా ఏర్పాటుచేసిన వినాయకుడికి వీలైతే నిత్యపూజ లేదా కనీసం అగరువత్తులు, పుష్పాలు సమర్పించినా ఎలాంటి అడ్డంకులు ఉండవు.

PDF Compressor Pro

సినిమా

# హాస్యనట చక్రవర్తికి నీరాజనం .....రమణారెడ్డి



తెలుగు చలనచిత్ర సీమలో హాస్యనటుడిగా తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొన్న టి.వి.రమణారెడ్డి మరణించి అప్పుడే 40 సంవత్సరాలు నిండాయంటే ఆశ్చర్యం కలుగుతోంది. మరణం రమణారెడ్డికే కాని ఆయన పాత్రలకు కాదు. నటుడిగా ఎప్పటికీ ఆయన చిరంజీవే. తెలుగునాట ప్రతి ఇంట నవ్వుల పంట పండించిన రమణారెడ్డి 1921వ సం॥లో నెల్లూరు జిల్లా జగదేవిపేటలో తిక్కవరపు సుబ్బారెడ్డి, కోటమ్మ దంపతులకు రెండవ సంతానంగా జన్మించారు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్లుగా ప్రాథమిక విద్యను అభ్యసించే రోజుల్లోనే నాటకాల్లో నటించారు. విఆర్‌కాలేజిలో ఎఫ్ఎ చదువుకొనే రోజుల్లో మనసుకవి ఆత్రేయ, ఫన్ డాక్టర్ చంద్రశేఖరంలతో కలిసి వూరూర నాటక ప్రదర్శనలిచ్చేవారు. ఆత్రేయ రాసిన ఎన్జీఓ నాటకంలో రమణారెడ్డి తండ్రి పాత్ర పోషించి, తాను ఏడవకుండా ప్రేక్షకులను ఏడిపించేవారు.

నటుడే కాకుండా రమణారెడ్డిలో రచయిత కూడా దాగివున్నాడని చెప్పవచ్చు. ఆ రోజుల్లో నెల్లూరులో కీర్తిశేషులు నారపరెడ్డి రామిరెడ్డి నడిపిన మెరుపు పత్రికలో 'మరణరె' అనే కలం పేరుతో రమణారెడ్డి ఒక ప్రత్యేక కాలమ్ రాసేవారు. గుంటూరు మునిసిపాలిటీలో కొన్ని రోజులు శానిటరీ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసిన రమణారెడ్డి, లవకుశ చిత్ర నిర్మాత శంకర్‌రెడ్డి ప్రోత్సాహంతో 'మానవతి' చిత్రం ద్వారా సినీ పరిశ్రమలో ప్రవేశించారు. వై.వి.రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఈయన పోషించిన జంగందేవర పాత్ర మంచి పేరు ప్రఖ్యాతులతో పాటు చక్కని గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ తర్వాత రేలంగి - రమణారెడ్డిల జంట ఆంధ్ర ప్రేక్షకులను నవ్వులతో కళ్లు చెమరింపచేశారు.

సినీ పరిశ్రమలో సాంఘికమైనా, పౌరాణికమైనా ఆయన నెల్లూరు యాసలో అనే 'నీ పాసుగూలా' అనే పదం మాత్రం మారేది కాదు. పైకి తమాషాగా కనిపిస్తూ విలనీని చూపించే పాత్రలకు రమణారెడ్డి పెట్టింది పేరు. హాస్యం కోసం గంతులు వేయడం, కోతి చేష్టలు చేయడం లాంటివి రమణారెడ్డి నటనలో కనిపించవు. ఆయన హాస్యంలో సున్నితత్వం, సహజత్వం తొణికిసలాడుతూ ఉండేవి. గుండమ్మకథలో గుండమ్మకు అన్నగా గంటయ్యగా సినిమా మొత్తం ఒకే పాతకోటుతో కనిపిస్తారు. కులగోత్రాలు చిత్రంలో పేకాటలో సొమ్ము పోగొట్టుకొని నెత్తిన గుడ్డవేసుకొని "అయ్యెయ్యో జేబులో డబ్బులు పోయెనే..." అంటూ పాడే పాట నేటికీ జనం నోళ్ళలో నానుతూనే ఉంది. మాయాబజార్ చిత్రంలో ప్రధానపాత్రల కన్నా రమణారెడ్డి గుర్తుకు వస్తారంటే ఆయన పండించిన హాస్యం అంతగా ప్రేక్షకుల మనసులను ఆకట్టుకుంది. తలచుకొంటే అటువంటి హాస్య నట చక్రవర్తి మళ్లీ పుట్టడం అనుమానమే.



అక్కాచెల్లెల్లు సినిమాలో పాత్ర కోసం ప్రఖ్యాత ఇంద్రజాలికుడు పిసి సర్కారు వద్ద మ్యాజిక్ నేర్చుకొన్నారాయన. తాను ఎక్కడ ఏ సభలో పాల్గొన్నా తాను నేర్చుకొన్న (మ్యాజిక్) విద్యను ప్రదర్శించి సభను సంతోషపరిచేవారు. రమణారెడ్డిని ప్రభుత్వం ఎటువంటి అవార్డులు ఇచ్చి సత్కరించకపోయినా ప్రేక్షకుల రివార్డులు మాత్రం పుష్కలంగా దక్కాయి.

రమణారెడ్డికి ఐదుగురు సంతానం. ఇద్దరు కుమారులు ఇంజనీర్లు. ప్రస్తుతం ఒకరు మద్రాసులో స్థిరపడగా, మరొకరు అమెరికాలో వున్నారు. కుమార్తెలలో ఒకామె అమెరికాలో, ఇంకొకరు మద్రాసులో, మరొకరు నెల్లూరులో వున్నారు. రమణారెడ్డి ముగ్గురు అల్లుళ్ల డాక్టర్లే. నెల్లూరు కీర్తిని దశదిశలా చాటిన హాస్య నటచక్రవర్తి రమణారెడ్డి 1974 లో మరణించారు. సునిశిత హాస్యానికి ఆదర్శప్రాయుడై, నెల్లూరు యాసకు ప్రాణం పోసిన ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యం.